



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 16 బుధవారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 216

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur





# చిక్కుల్లో కాంగ్రెస్!

- సోనియా, రాహుల్‌పై ఈడీ ఛార్జ్‌షీట్!
- ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఫిర్యాదు నమోదు
- నేషనల్ హెరాల్డ్ ద్వారా నిధుల దుర్వినియోగం:ఈడీ ఆరోపణ
- యువ్ ఇండియా, అసోసియేటెడ్ జర్నల్స్ సంస్థల మధ్య ఆర్థిక లావాదేవీల్లో అనేక అనుమానాస్పద అంశాలు 2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

కాంగ్రెస్ పార్టీకి మరోసారి చిక్కులు తప్పేలా లేదు. నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక మలుపు తిరిగింది. మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) కీలక ముందడుగు వేసింది .పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు పలువురు ప్రముఖ కాంగ్రెస్ నేతలపై అధికార యంత్రాంగం ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఇటీవలే రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకోవాలని నోటీసులు జారీ చేసిన కొన్ని రోజులకు ముందు చోటుచేసుకోవడం గమనార్హం. తాజాగా ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంతో ఈ కేసు వ్యవహారం మరింత రాజకీయంగా వేడెక్కించనుంది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ తన ఫిర్యాదును నమోదు చేసింది. నేషనల్ హెరాల్డ్ అనే పత్రిక ద్వారా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఈడీ ఆరోపిస్తోంది. యువ్ ఇండియా, అసోసియేటెడ్ జర్నల్స్ సంస్థల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీల్లో అనేక అనుమానాస్పద అంశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అక్రమంగా నిధులు మళ్లించినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసు కేంద్రంగా నిలిచిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ప్రచురిస్తోంది. ఈ సంస్థ యాజమాన్యం యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు చెందింది. కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్‌లు ఇందులో కీలక భాగస్వాములుగా ఉన్నట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈడీ సమాచారం ప్రకారం, గతంలో నవంబర్ 2023లోనే రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులతో పాటు, రూ.90.2 కోట్ల విలువైన షేర్లను కూడా జప్తు చేసింది. ఇది నేరపూరిత లాభాలను భద్రపరచేందుకు, అభియుక్తులు వాటిని విక్రయించి పారిపోయే అవకాశాలను నిరోధించేందుకు తీసుకున్న చర్యగా తెలిపింది. ఈ మొత్తం వ్యవహారంలో ముడిపడి ఉన్న నేర లాభాల మొత్తం రూ.988 కోట్లు అని ఈడీ అంచనా వేసింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై ఈనెల 25న కోర్టు విచారణ చేపట్టనుంది. రౌస్ అవెన్యూ కోర్టు తదుపరి చర్యలపై రాజకీయంగా తీవ్ర చర్చ జరుగుతోంది. గతంలో ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈడీ ఎదుట హాజరైన

## త్వరలో ఎస్సీ వర్గీకరణ కోసం

# ఆర్డినెన్స్ జారీ



- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు-
- కొత్తగా 617 కోట్ల ఖర్చుతో శాశ్వత అసెంబ్లీ, 786 కోట్ల ఖర్చుతో హైకోర్టు నిర్మాణాలు
- సీఆర్డీయే అథారిటీ తీసుకున్న మొత్తం 46 నిర్ణయాలకు ఆమోదం 2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో అమరావతిలో త్వరలో చేపట్టబోయే పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అలాగే ఇప్పటికే ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నిర్ణయం ప్రకారం ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలిపింది. దీంతో పాటు మరికొన్ని నిర్ణయాలకూ కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఏపీ కేబినెట్ తీసుకున్న నిర్ణయాల్లో త్వరలో ఎస్సీ వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ జారీ చేయబోతున్నారు. అలాగే కొత్తగా 617 కోట్ల ఖర్చుతో శాశ్వత అసెంబ్లీ, 786 కోట్ల ఖర్చుతో హైకోర్టు నిర్మాణాలు చేపట్టబోతున్నారు. ఈ రెండు నిర్మాణాలకు సమర్ధుడైన ఎల్ 1 కాంట్రాక్టర్‌కు అప్పగించాలని నిర్ణయిం చారు. వీటితో పాటు సీఆర్డీయే అథారిటీ తీసుకున్న మొత్తం 46 నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో వాతావరణ పరంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ఓ సంస్థ ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే వరద నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు ,

# ఎమ్మెల్యేలకు సీఎం క్లాస్

- ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరాలి
- ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి 2
- ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలకు
- శాశ్వత పరిష్కారాలను ప్రభుత్వం కనుగొందన్న సీఎం
- సన్న బియ్యం పథకం ఒక అద్భుతమైన పథకం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను ప్రభుత్వం కనుగొందని తెలిపారు. సన్న బియ్యం పథకం ఒక అద్భుతమైన పథకమని, గతంలో 2 రూపాయల కిలో బియ్యం పథకంలాగా ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి చొచ్చుకెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. రైతులకు భూ భారతి పోర్టల్ వరప్రసాదం ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన భూ భారతి పోర్టల్ ప్రయోజనాలు రైతులకు చేరాలని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ పోర్టల్ ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. దేశానికే ఆదర్శం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు రేవంత్ రెడ్డి. క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి, అర్హులైన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లా

# ఎన్నిసార్లు చెప్పినా మారరా..?

- వైసీపీ చేస్తున్న విమర్శలపై కౌంటర్ ఏదీ?
- గోవుల మృతిపై వైసీపీ నేత భూమన ఫేక్ ఆరోపణలు
- దీనిపై మంత్రులు ఎందుకు స్పందించలేదని నిలదీత
- రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం 2
- మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలోని అమరావతి సచివాలయంలో ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో పలు విషయాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించారు. అలాగే వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రంలో తాజా పరిణామాలపై వైసీపీ చేస్తున్న విమర్శలు, ప్రభుత్వానికి వస్తున్న చెడ్డపేరుపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులపై చంద్రబాబు ఫైర్ అయినట్లు తెలుస్తోంది. కేబినెట్‌లో ప్రధాన అజెండాపై చర్చ తర్వాత మంత్రులతో రాష్ట్రంలో పరిణామాలపై చర్చించిన చంద్రబాబు.. మతపరమైన విషయాల్లో వైసీపీ చేస్తున్న విమర్శలపై ప్రశ్నించారు. వీటికి మంత్రులు ఎందుకు గట్టిగా కౌంటర్ చేయడం లేదని చంద్రబాబు వారిని నిలదీసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తాజాగా తిరుపతిలో గోవుల మృతిపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఫేక్ ఆరోపణలు చేసినా మంత్రులు ఎందుకు కౌంటర్ చేయలేదని మంత్రుల్ని చంద్రబాబు ప్రశ్నించారు. అలాగే పాస్టర్ ప్రవీణ్ వ్యవహారంలోనూ మంత్రులు ఇలాగే నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. 'మరోవైపు రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలమవుతున్నారని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జిల్లాల్ని యూనిట్ గా తీసుకుని సంక్షేమ పథకాల అమలును జనంలోకి తీసుకెళ్లాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. అలాగే మంత్రుల పేషీల్లో సిబ్బంది చేస్తున్న వరుస తప్పిదాలపైనా సీఎం చంద్రబాబు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్టీని సీఎంవో జోక్యం చేసుకుని తప్పించిన వ్యవహారాన్ని చంద్రబాబు గుర్తుచేసినట్లు తెలుస్తోంది. దీంతో మంత్రులు ఇకపై తప్పిదాలు జరగకుండా చూసుకుంటామని సీఎంకు చెప్పినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పలువురు మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారు. పలు కేబినెట్ భేటీల్లోనే మంత్రులు, ఎమ్మెల్యేల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఇప్పటికీ పలువురు మంత్రులు,

## వడదెబ్బ మృతుల కుటుంబాలకు

# రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా



- ఎండల వల్ల వచ్చే వడగాల్పులను రాష్ట్ర నిర్దిష్ట విపత్తుగా ప్రకటించాలని సర్కార్ నిర్ణయం
- పునరావాస సహాయ నిబంధనల ప్రకారం మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా 2
- గతంలో ఆపద్బంధు కింద యాభైవేలు..ఇప్పుడు రూ.4లక్షలకు పెంపు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రాష్ట్రంలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజులలో మరింత ఎండల తీవ్రత ఉంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని ఐఎండిచేసిన సూచనలతో రేవంత్ సర్కార్ అప్రమత్తమైంది. వడగాల్పులను విపత్తుగా ప్రకటించిన ప్రభుత్వం ముందస్తు చర్యలకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే హీట్ వేవ్, సన్ స్ట్రోక్‌లను రాష్ట్ర నిర్దిష్ట విపత్తులుగా ప్రకటిస్తూ మంగళవారం ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. కీలకనిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం తీవ్ర ఎండల వల్ల వచ్చే వడగాల్పులను రాష్ట్ర నిర్దిష్ట విపత్తుగా ప్రకటించాలని భావించింది. ఇకనుంచి వడదెబ్బ బారిన పడే బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని వారికి ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఎక్స్‌గ్రేషియాను పెంపు చేసింది. ఆపద్బంధు పథకం క్రింద 4 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా పునరావాస సహాయ నిబంధనల ప్రకారం ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం వారికి అందించే ఆర్థిక సహాయాన్ని భారీగా పెంచింది. ఇప్పటివరకు ఆపద్బంధు పథకం కింద బాధిత కుటుంబాలకు 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించేవారు. అయితే తాజా ప్రకటన ప్రకారం వడదెబ్బతో మరణించిన ప్రతి వ్యక్తి కుటుంబానికి విపత్తు ప్రతిస్పందన నిధి నుండి ఆపద్బంధు పథకం కింద 4 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించింది. బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కోసం నిర్ణయం ఒక్కసారిగా 50 వేల నుంచి నాలుగు లక్షల రూపాయలకు ఈ పరిహారం పెంపుదల చేయడంతో బాధిత కుటుంబాలకు కొంతైనా భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తుంది. వడదెబ్బ కారణంగా ప్రాణాలను కోల్పోయిన

## ఏపీలో కొత్తగా 2260

# స్పెషల్ టీచర్ పోస్టులు

- స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల సృష్టి కోసం ప్రభుత్వం జీవో జారీ
- పోస్టుల్ని సృష్టించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ డైరెక్టర్‌కు ఆదేశాలు
- పోస్టుల్ని ఉమ్మడి జిల్లాల వారీగా కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో వివరాలు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 151 ఖాళీలు ఉండగా... అత్యల్పంగా విజయనగరంలో 45 పోస్టులు ఖాళీ 2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలోని పాఠశాలల్లో ప్రస్తుతం అవసరమైన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల సృష్టి కోసం ప్రభుత్వం ఇవాళ జీవో జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్ లేదా క్లాసుల కోసం ఈ టీచర్లను కేటాయిస్తారు. ఈ మేరకు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ విభాగాల్లో కలిపి మొత్తం 2260 స్పెషల్ టీచర్ పోస్టుల్ని సృష్టించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ డైరెక్టర్‌కు ఆదేశాలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 1136 ఎస్జీటీ పోస్టులు, 1124 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. వాస్తవానికి స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో 1984 పోస్టులు అవసరం ఉండగా.. ఇందులో ఇప్పటికే 860 పోస్టులు ఉన్నాయని, ఇప్పుడు మరో 1124 పోస్టులు

# పరువు హత్య!?

- పుట్టింటికి వెళ్లిన గంటలోనే ప్రాణాలు కోల్పోయి వివాహిత
- కన్నవాళ్లే చంపేశారని భర్త పోలీసులకు ఫిర్యాదు
- దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- దళితుడైన సాయితేజను పెళ్లాడిన యాస్మిన్ భాను 2
- వీరి వివాహానికి ఒప్పుకోని ఇరు కుటుంబాలు




**చిత్తూరు-నవభూమిబ్యూరో:** చిత్తూరు నగరంలో దారుణం జరిగింది. మతాంతర వివాహం చేసుకున్న ఓ యువతి పుట్టింట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆ భర్త తన భార్యను పుట్టింటి వారికి అప్పగించి.. తిరిగి వచ్చిన మరుసటి రోజే చనిపోయింది. ఇది పరువు హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు పట్టణానికి చెందిన

## మే 2న రెండోసారి

# అమరావతికి ప్రధాని

- రాజధానిపునర్నిర్మాణ పనులకు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన 2
- కేబినెట్ సమావేశంలో స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి-నవభూమిబ్యూరో**

అమరావతి 2.0 పనుల ప్రారంభానికి ముహూర్తం కుదిరింది. మే 2న రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. అమరావతి 2.0 పనుల ప్రారంభానికి ముహూర్తం కుదిరింది. మే 2న రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే టెండర్లు ఖరారైన పనులకు పీఎం మోదీ శంకుస్థాపన

# దూసుకెళ్లిన నిఫ్టీ, సెన్సెక్స్

- ఒక్క రోజులో రూ. 8.7 లక్షల కోట్ల లాభం 2

**ముంబై-నవభూమిబ్యూరో**

భారతీయ స్టాక్ మార్కెట్ భారీ లాభాలతో ముగిసింది. ఊహించని విధంగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఒక్క నిర్ణయం దేశీయ మార్కెట్లకు ఊపిరిలూదింది. వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను తాత్కాలికంగా వాయిదా వేస్తూ, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఆ జాబితా నుండి తొలగిస్తూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఈ ప్రభావంతో, అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లు కూడా లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ ఒక్కసారిగా దూసుకుపోయింది. ఏకంగా 1500 పాయింట్లకు పైగా లాభపడి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక నిఫ్టీ కూడా 500 పాయింట్లు ఎగిసి ట్రేడర్లకు పండగ వాతావరణం కల్పించింది. బస్త్రాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో నమోదైన కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులోనే అక్షరాలా రూ. 8.7 లక్షల కోట్లు పెరిగింది. దీంతో మొత్తం మార్కెట్ విలువ రూ. 410.24 లక్షల కోట్లకు చేరుకుంది.

అంతర్జాతీయ మార్కెట్ల నుండి సానుకూల సంకేతాలు రావడంతో సెన్సెక్స్ 76,852.06 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. క్రితం ముగింపు 75,157.26 పాయింట్లతో పోలిస్తే భారీ పెరిగింది. రోజంతా మార్కెట్ లాభాల బాటలోనే పయనించింది. మధ్యాహ్నం సమయానికి 76,907.63 పాయింట్ల వద్ద గరిష్ట స్థాయిని తాకింది. చివరకు 1577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా అదే ఊపు కొనసాగించింది. 500 పాయింట్లు లాభపడి 23,328.55 వద్ద స్థిరపడింది. డాలరుతో

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
బుధవారం
16 । ఏప్రిల్ । 2025

# తెలంగాణలో మరో మూడురోజులు వానలే.. హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో రాబోయే మూడురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ని జారీ చేసింది. దక్షిణ మధ్యప్రదేశ్ మధ్య నుంచి ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశాల మీదుగా దక్షిణ గ్యాంజెటిక్ పశ్చిమ బెంగాల్ వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని. సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. అలాగే, దక్షిణ మధ్యప్రదేశ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తం విదర్భ, మరాఠ్వాడ, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, దక్షిణ ఇంటీరియర్ కర్నాటక వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్, యానంలో ఈశాన్య, ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిందని చెప్పింది. ఈ క్రమంలో రాష్ట్రంలో మూడునాలుగు రోజులు వానలు కొనసాగే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది.

## యువకుడి కంట్లో దిగిన స్ర్కూడ్రైవర్.. సక్సెస్‌ఫుల్‌గా తొలగించిన గాంధీ వైద్యులు..!



**హైదరాబాద్-నవభూమి:** గాంధీ ఆస్పత్రి లో ఓ అరుదైన ఆపరేషన్ జరిగింది. ఆస్పత్రికి చెందిన న్యూరో సర్జన్‌లు కంటి వైద్య నిపుణులు కలిసి ఓ యువకుడి కంట్లో దిగిన స్ర్కూడ్రైవర్ ను విజయవం తంగా తొలగించారు. ప్రస్తుతం పేషెంట్‌కోలుకుం టున్నాడని వైద్యులు తెలిపారు. అయితే కంట్లో స్ర్కూడ్రైవర్ దిగడంతో యువకుడు ముందుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి చివరగా గాంధీ ఆస్పత్రికి వచ్చాడని చెప్పారు.గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ సీహెచ్ రాజ్‌కుమారి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 8న యువకుడి కంట్లోకి స్ర్కూడ్రైవర్ దూసుకెళ్లింది. దాంతో అతడు ముందుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాడు. పరిశీలించిన వైద్యులు అతడి కన్ను కింది బోన్‌కు పగులు వచ్చినట్లు గుర్తించారు. దాంతో నిమ్స్‌కు పంపించారు. నిమ్స్ వైద్యులు పరిశీలించి అతడిని గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. దాంతో ఏప్రిల్ 10న అతడు గాంధీకి వచ్చాడు.గాంధీ ఆస్పత్రిలోని కంటి వైద్యులు అతడిని పరిశీలించి స్ర్కూడ్రైవర్ కనుగుడ్డుకు తగులలేదని గుర్తించారు. కుడి కంటి కింద ముందువైపు ఉన్న బోన్‌ను తాకి, కను గుడ్డు కింది భాగంలోకి దూసుకెళ్లినట్లు గమనించారు. అనంతరం ఆస్పత్రిలోని న్యూరో సర్జన్స్‌తో కలిసి యువకుడి కంటి నుంచి స్ర్కూడ్రైవర్‌ను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం పేషెంట్ కోలుకుంటున్నాడని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని రాజ్‌కుమారి తెలిపారు.

## టీజీ లాసెట్ దరఖాస్తుల గడువు పెంపు



**హైదరాబాద్-నవభూమి:** టీజీ లాసెట్ దరఖాస్తుల గడువును పొడిగించారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 30వ తేదీ వరకు లాసెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ బీ విజయలక్ష్మీ పేర్కొన్నారు. వాస్తవానికి లాసెట్, పీజీ లాసెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు నేటితో ముగియనుంది. కానీ ఈ నెల 30 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. సోమవారం వరకు మూడేండ్ల లాసెట్‌కు 21,483, ఐదేండ్ల లాసెట్‌కు 6,326, పీజీ లాసెట్‌కు 2,556 దరఖాస్తులు వచ్చాయి. జూన్ 6వ తేదీన లాసెట్ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.

## టోల్ సిబ్బందిపై దాడి



**హైదరాబాద్-నవభూమి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సమీపంలోని టోల్ సిబ్బందిపై దాడి జరిగింది. రాజేంద్రనగర్ ఎగ్జిట్-17 వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. టోల్ సిబ్బంది డబ్బులు అడిగినందుకు.. జూనియర్ అసిస్టెంట్ హుస్సేన్ సిద్ధికి, అతని కుటుంబ సభ్యులు వారిపై దాడికి పాల్పడ్డారు. తన కారుకు టోల్ మినహాయింపు ఇవ్వాలని హుస్సేన్ సిద్ధికి టోల్ సిబ్బందిని కోరాడు.అయితే ఆ కారుకు టోల్ మినహాయింపు లేకపోవడంతో డబ్బులు చెల్లించాలని టోల్ సిబ్బంది తెలిపారు. దీంతో హుస్సేన్ సిద్ధి ఒక్కసారిగా కోపంతో ఉగిపోయాడు. వాహనం ఆపినందుకు టోల్ సిబ్బందిపై ఆగ్రహంతో దాడి చేశాడు. గొడవను అడ్డుకోబోయిన ఇతర టోల్ సిబ్బందిపై సైతం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిపై హుస్సేన్ సిద్ధికితో పాటూ అతని కుటుంబ సభ్యులపైనా పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుస్సేన్ సిద్ధికి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సరస్వతి పుష్కరాలు.. ఎప్పటి నుంచంటే..

**హైదరాబాద్-నవభూమి:** ఈ ఏడాది సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. ఇది మే 15 నుంచి 26వ తేదీ వరకు ఈ పుష్కరాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్‌ను తెలంగాణ దేవాయదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పుష్కరాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. అలాగే ఈ పుష్కరాల యాప్‌ను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం యాదగిరి గుట్ట మినహా మిగతా దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రూ. వంద కోట్లు దాటిన ఆలయాలను పాలక మండలి కిందకు తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. అలాగేటెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ఈ సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పుష్కరాల సందర్భంగా రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఇక 17 అడుగుల సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పుష్కరాలు జరిగే 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చిన పండితులతో ప్రత్యేక హోమాలు, హారతి నిర్వహిస్తామని తెలిపారు.

ఇక ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణలో కాళేశ్వరం త్రివేణి సంగమని గుర్తు చేశారు. గోదావరి, ప్రాణహితతో కలిసి సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని వివరించారు. 2013లో సరస్వతి పుష్కరాలు జరిగాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సారి కూడా ఈ పుష్కరాలను చాలా గొప్పగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గురువు మిధున రాశి నుంచి వృషభ రాశిలోకి ప్రవేశించినప్పుడు ఈ సరస్వతి పుష్కరాలు వస్తాయన్నారు.ఈ పుష్కరాలకు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా భక్తులు తరలి వస్తారన్నారు. ప్రతీ రోజు లక్ష మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుందని చెపారు. ఈ పుష్కరాల కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ. 35 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ పుష్కరాల కోసం వచ్చేసే భక్తుల కోసం వంద పడకల టెంట్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కాశీ నుంచి వచ్చే పురోహితులతోపాటు స్థానిక పురోహితులు కలిసి ప్రత్యేక హారతి, హోమాలు నిర్వహిస్తారని వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 3 కోట్లతో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు కేటాయించారన్నారు.

కంచ గచ్చి బౌలి భూములపై ప్రధాని వ్యాఖ్యలు స్పందించిన మంత్రి..

అంతకుముందు అంటే.. మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరించిన వైఖరిపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తనదైన శైలిలో స్పందించారు. కంచ గచ్చిబౌలిలోనివి హెచ్‌సీయూ భూములు కాదని.. అవి ప్రభుత్వ భూములని ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభవార్త..
## అకౌంట్లలో డబ్బు జమ.. ఇక చకచకా పనులు..!



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించే ప్రక్రియ ప్రారంభమైంది. పథకం యొక్క మొదటి దశలో భాగంగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క లబ్ధిదారునికి మొదటి విడతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు విడుదల..రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. సొంతింటి కలను సాకారం చేయాలనుకుంటున్న పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా తీపి కబురు చెప్పింది. ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద తొలి దశ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం (ఏప్రిల్ 15) రోజు ఘనంగా ప్రారంభించారు.

శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మొదటి విడత చెక్కులను అందజేశారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారుల్లో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాల వాసులు ఉన్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన తెలుగు లక్ష్మి అనే లబ్ధిదారురాలు ఈ పథకం కింద మొట్టమొదటి బిల్లు కింద లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు. మరికొంతమంది అర్హులైన పేదలకు కూడా ఈ కార్యక్రమంలో లక్ష రూపాయల చొప్పున తొలి విడత ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఒక్కొక్క లబ్ధిదారునికి మొదటి విడతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కొక్క లబ్ధిదారునికి ప్రభుత్వం మొత్తం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పలు విడతల్లో అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే తొలి విడతగా లక్ష రూపాయలు అందజేసింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటారని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.ఈ కీలకమైన కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పలువురు ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల కల త్వరలోనే నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అయితే.. తొలి దశలో అత్యంత నిరుపేదలు, నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రారంభమైన చెక్కుల పంపిణీ కార్యక్రమం పేద వర్గాల ప్రజల్లో ఆనందాన్ని నింపింది. రానున్న రోజుల్లో మరిన్ని విడతల్లో అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా సహాయం అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# హైదరాబాద్‌లో వడగండ్లు.. ఓవైపు ఎండ మరోవైపు
## జోరు వాన.. నగరంలో విచిత్ర వాతావరణం



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో విచిత్ర వాతావరణం ఏర్పడింది. మంగళవారం (ఏప్రిల్ 15న) రోజు మధ్యాహ్నం నగరంలో అనూహ్యమైన వాతావరణ మార్పు చోటుచేసుకుంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండతో అల్లాడిన నగరవాసులకు ఒక్కసారిగా ఉపశమనం లభించింది. అప్పటివరకు భానుడు నిప్పులు కురిపించగా.. ఉన్నట్టుంది దట్టమైన మేఘాలు ఆవరించి.. కొద్ది నిమిషాల్లోనే భారీ వర్షం కురిసింది.జోరువాన కురుస్తున్న సమయంలోనే వడగండ్లు కూడా మొదలయ్యాయి. మరింత ఆశ్చర్యంగా.. ఒకవైపు వడగండ్లతో కూడిన వర్షం కురుస్తుంటే.. మరోవైపు ఎండ కూడా తోడవటంతో నగరంలో ఒక విచిత్రమైన వాతావరణం నెలకొంది. ఈ అసాధారణ దృశ్యం నగరవాసులను ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. గచ్చిబౌలి, పటాన్‌చెరు, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, కొండాపూర్, హైటెక్ సిటీ, మియాపూర్, లింగంపల్లితో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈ ఆకస్మిక వాతావరణ మార్పుతో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు కాస్త ఇబ్బంది పడ్డారు. అయితే, భానుడి తాపం నుంచి కాస్త ఉపశమనం లభించడంతో నగరవాసులకు కొంతమేర సంతోషం వ్యక్తం చేస్తున్నారు.జోరు వర్షంతో నగరాన్ని తడిపేసిన వరుణుడు.. కాసేపటికే సెలవు తీసుకున్నాడు. అప్పటివరకు కురిసిన వర్షంతో నగరంలో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. వర్షపు జల్లుతో చల్లగా మారిన వాతావరణానికి ప్రకాశవంతమైన ఎండ కూడా తోడవటం.. నగరవాసుల మనసును ఉల్లాసపరిచింది. వర్షం తాలూకు చల్లని గాలులు, పైనుంచి ఎండ కలగలిపిన వాతావరణాన్ని నగరాసులు ఆస్వాధించారు.వర్షం కురిసిన సమయంలో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు కొంత అంతరాయం కలగ్గా.. కాసేపటికే వర్షం తగ్గిపోవటంతో నెమ్మదిగా ట్రాఫిక్ కూడా క్లియర్ అయ్యింది. మళ్లీ ఎప్పటిలా వాహనాలు రాకపోకలు సాగించాయి. అయితే.. మధ్యాహ్నం సమయంలో వర్షం పడటం వల్ల ట్రాఫిక్ మీద పెద్దగా ప్రభావం చూపించలేదు కానీ.. సాయంత్రం సమయంలో ఆఫీసులు వదిలేప్పుడు పడితే మాత్రం వాహనదారులు కాస్త ఇబ్బందులు పడేవాళ్లు.మరోవైపు.. ఈరోజు (ఏప్రిల్ 14న) నాగర్‌కర్నూలు, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల్లో వర్షం పడనుందని వాతావారణ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. అయితే, ఈ అకాల వర్షం కారణంగా హైదరాబాద్ నగరవాసులు కాస్త ఉపశమనం పొందుతున్నా.. రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. పలు జిల్లాలో వడగండ్ల వాన పడటం వల్ల భారీగా పంట నష్టం సంభవిస్తోంది.ఇదిలా ఉంటే.. మరికొన్ని రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మే నెలలో ఏకంగా 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని తెలిపింది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ అనూహ్య మార్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఎమ్మెల్యేలకు సీఎం క్లాస్

**(1వపేజీ తరువాయి)** ల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎవ్వరూ నిరాశ్రయులుగా ఉండకూడదని చెప్పిన రేవంత్... సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. కుల గణన తో 100 ఏళ్ల సమస్యకు పరిష్కారం కుల గణన ద్వారా 100 సంవత్సరాల నాటి సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందన్నారు సీఎం. విద్య, ఉద్యోగాలలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టాలు చేసిందని గుర్తుచేశారు. రాజకీయ అవకాశాలను కూడా కల్పించిందని చెప్పిన రేవంత్ రెడ్డి... ఇది తమ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ సంక్లిష్ట సమస్యకు శాశ్వత పరిష్కారం ఎస్సీ వర్గీకరణ వంటి సంక్లిష్ట సమస్యకు శాశ్వత పరిష్కారం అందించామని చెప్పిన రేవంత్ రెడ్డి... ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేసే వరకు ఉద్యోగ ప్రకటన విడుదల చేయకపోవడానికి కారణం అదే అన్నారు. ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యేలు రేపటి నుండి (ఏప్రిల్ 16) జూన్ 2 వరకు వారి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రతి గ్రామంలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. మే 1 నుండి జూన్ 2 వరకు ప్రజలను కలవడానికి తాను కూడా సమయం కేటాయిస్తానని సీఎం స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు రేవంత్. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు హెచ్‌సియు భూములపై ప్రతిపక్షాలు కృత్రిమ మేధస్సును ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయని సీఎం రేవంత్ మండిపడ్డారు. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి ప్రధానమంత్రి మోడీ కూడా బుల్డోజర్ వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ప్రజల ప్రభుత్వంపై విషపూరిత ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ట పెరిగితేనే మనకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెబుతూ... ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల న్నారు. ప్రజల్లోకి వెళ్లడమే గెలుపుకు మార్గం మనం ప్రజలకు ఎంత మంచి చేస్తున్నామనేది మాత్రమే ముఖ్యం కాదు, ప్రజల్లోకి చేరడం కూడా చాలా ముఖ్యం అన్నారు రేవంత్ రెడ్డి. మళ్లీ గెలవాలంటే ఈ రోజు నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పిలుపుని చ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. ప్రజల మద్దతుతోనే విజయం సాధ్యమైందన్నారు.అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధికి ఏమి కావాలో నివేదిక సిద్ధం చేయండి. ఆ పనులను పూర్తి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. అభివృద్ధి పనుల్లో రాజీపడే ప్రసక్తే లేదు. నియోజకవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. " మోదీ భయపడుతున్నారు నిన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి తమ ప్రభుత్వాన్ని విమర్శించారని...ఇప్పుడు ప్రధాన మంత్రి మోడీ కూడా రంగంలోకి దిగారని రేవంత్ అన్నారు. ప్రజల ప్రభుత్వం తెలంగాణ లో వరుస పెద్ద పథకాలు ప్రారంభించడంతో మోడీకి ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ మోడీకి అడ్డంకిగా మారిందని చెప్పుకొచ్చిన సీఎం... కుల గణన మోడీకి మరణ శాసనం అవుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి నమూనాపై దేశవ్యాప్తంగా పెద్ద చర్చలు జరుగుతున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగ చెప్పారు సీఎం రేవంత్.

# పరువు హత్య!?

**(1వపేజీ తరువాయి)** యాస్మిన్ భాను అనే యువతి.. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టుకు చెందిన సాయితేజను ప్రేమించింది. ఈ విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాలు వారి వివాహానికి ఒప్పుకోలేదు. దీంతో గత ఫిబ్రవరిలో ఇద్దరూ ఇంట్లో నుంచి వెళ్ళిపోయి నెల్లూరులో ప్రేమ వివాహం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల యువతి తండ్రికి సీరియస్‌గా ఉందని కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయడంతో యాస్మిన్ కన్నవారింటికి వచ్చింది. అయితే మారుసటి రోజు యాస్మిన్ అనుమానాస్పదరీతిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా.. ప్రేమ వివాహం చేసుకొని పరువు తీసావని తండ్రి తిట్టడంతో, మనస్తాపం చెంది రాత్రి తన గదిలో ఉరి వేసుకుందని ఆమె తల్లి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చింది.దీంతో పోలీసులు ఆ గదిలో పరిశీలించారు. ఉరి వేసుకున్న ఆనవాళ్ళు ఏమీ లేకపోవడంతో అనుమానించి యాస్మిన్ తల్లిని, సోదరిని అదుపులోకి తీసుకున్నారు. తండ్రితో పాటు పలువురు బంధువులు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసును పరువు హత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న భర్త.. తన భార్యను కన్నవారే చంపేసి, మార్చురీలో శవాన్ని చూపించారంటూ తీవ్రంగా విలపించాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన యాస్మిన్‌బాను (26) ఎంబీఏ పూర్తి చేసిందని, బీటెక్ చదివిన సాయితేజ్‌తో కాలేజీ రోజుల్లోనే ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసిందన్నారు.

## చిక్కుల్లో కాంగ్రెస్!

**(1వపేజీ తరువాయి)** సంగతి తెలిసిందే. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తోంది. ఇది కేంద్రం బహిరంగంగా ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని అడుగులు వేస్తోందని విమర్శిస్తోంది. తాజా ఛార్జ్‌షీట్ దాఖలుతో ఈ వ్యవహారం మరింత వేడెక్కే అవకాశముంది.

## వడదెబ్బ మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా

**(1వపేజీ తరువాయి)** వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. %ూశ్రీంశీ =ఝఎ% వేలానికి గోల్కొండ నీలి వజ్రంబీ దీని చరిత్ర, విలువ తెలిస్తే మైండ్ బ్లాంక్ అవ్వాల్సిందే! ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ప్రభుత్వం ఇక ఇదే సమయంలో ఈ సంవత్సరం వడగాల్పులు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తీవ్రంగా ఎండలు ఉన్నాయని, తీవ్రంగా వడగాలులు వీచే సమయంలో, ఎండలు ఉన్న సమయంలో బయటకు రావద్దని పేర్కొంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో వాతావరణ శాఖ సూచనలను, వైద్య ఆరోగ్య శాఖ సూచించే జాగ్రత్తలను పాటించాలని పేర్కొంది.

## దూసుకెళ్లిన నిఫ్టీ, సెన్సెక్స్

**(1వపేజీ తరువాయి)** రూపాయి మారకం విలువ కూడా కాస్త బలపడి 85.77 వద్ద నిలిచింది.

**దూసుకెళ్లిన స్టాక్స్**

సెన్సెక్స్ 30 సూచీలో దాదాపు అన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిశాయి. హిందుస్థాన్ యూనిలీవర్ , ఐటీసీ మినహా మిగిలిన స్టాక్స్ అన్నీ ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టీ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు అద్భుతమైన లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, బంగారం ఔన్సు ధర 3,242 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**ఈ మార్కెట్ జోష్‌కు కారణాలు ఏంటి?**

ఈ భారీ లాభాలకు ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న అనూహ్య నిర్ణయమే. స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు , ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు తొలగిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మార్కెట్లలో కొనుగోళ్ల జోరును పెంచింది. ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో మార్కెట్ ఒక్కసారిగా ఊపందుకుందిఇక హెచ్‌డీఎఫ్‌సీ , ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు కూడా ఈరోజు అద్భుతంగా రాణించాయి. దాదాపు 3 శాతం మేర పెరిగాయి. సెన్సెక్స్ 1577 పాయింట్లు పెరగడంలో ఈ రెండు బ్యాంకుల వాటానే దాదాపు 638 పాయింట్లు ఉండటం గమనార్హం. బ్యాంకింగ్ రంగం రాణించడంతో మార్కెట్‌కు మరింత బలం చేకూరింది.

ఆటోమొబైల్ రంగం కూడా ఈ ఉత్సాహంలో భాగమైంది. ఆటో సెక్టార్‌కు కూడా టారిఫ్‌ల నుండి మినహాయింపు లభిస్తుందనే అంచనాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఏకంగా 3 శాతం లాభపడింది. సంవర్ధనా మదర్‌సన్స్, భారత్ ఫోర్జ్, టాటా మోటార్స్ వంటి కంపెనీల షేర్లు దుమ్మురేపాయి.

## ఏపీలో కొత్తగా 2260 స్పెషల్ టీచర్ పోస్టులు

**(1వపేజీ తరువాయి)** ఇస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. ఈ పోస్టుల్ని ఉమ్మడి జిల్లాల వారీగా కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో వివరాలు తెలిపింది. ఎస్జీటీల్లో అత్యధికంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 151 ఖాళీలు ఉండగా...అత్యల్పంగా విజయనగరంలో 45 పోస్టులున్నాయి. స్కూల్ అసిస్టెంట్లలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 151 పోస్టులు ఉండగా.. అత్యల్పంగా కడపలో 49 పోస్టులున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టనుంది. ఇందులో ఈ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను కూడా కలిపి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభించింది.

## ఎన్నిసార్లు చెప్పినా మారరా..?

**(1వపేజీ తరువాయి)** ఎమ్మెల్యేలు తమ అంచనాల్ని అందుకోలేకపోతున్నారనే అసంతృప్తి సీఎం చంద్రబాబులో కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పనితీరుపై రోజుకో సర్వేలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో మంత్రులు అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు వారికి సూచిస్తున్నారు.

## త్వరలో ఎస్సీ వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ జారీ

**(1వపేజీ తరువాయి)** చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించింది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం తెలిపింది. అలాగే నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూ కేటాయింపులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. విశాఖలోని ఐటీహిల్ -3 పైన టీసీఎస్కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్ కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయించారు. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా తో పవర్ కన్సార్టియమ్ కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాట్ల ఏర్పాటును కూడా ఆమోదించింది. తాజాగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు చేసిన 30 వేల కోట్ల విలువైన 16 ప్రతిపాదనల్ని కేబినెట్ ఆమోదించింది. మరోవైపు రాష్ట్రంలో తాజా పరిణామాలపై కేబినెట్ లో మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. వీటిలో టీటీడీ గోశాలలో గోవుల మృత్యువాత, వక్ఫ్ చట్టం ఆమోదంపై నిరసనలు, పాస్టర్ ప్రవీణ్ మృతిపై చర్చించారు. వైసీపీ ప్రజలను రెచ్చగొట్టేప్రచారాలు చేసిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా మతపరమైన అంశాల్లో ప్రతిపక్షం ఆరోపణలను మంత్రులు దీటుగా ఎదుర్కోలేకపోతున్నారని చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు.



## శిశువుల అక్రమ రవాణా జరిగితే లైసెన్స్‌ను రద్దు చేయండి : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ-నవభూమి:** శిశువుల అక్రమ రవాణా కేసుల విషయంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఏ ఆస్పత్రిలోనైనా శిశువుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే లైసెన్స్ రద్దు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేగాక శిశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రభుత్వానికి కఠిన మార్గదర్శకాలు ఇచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల ఒక ఆస్పత్రిలో నవజాత శిశువు చోరీకి గురయ్యాడు. దాంతో చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే ఆ శిశువును విక్రయించిన దుండగుడిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ తర్వాత అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించిన దంపతులకు నిరాశే మిగిలింది. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. దాంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ.. బాధిత దంపతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు ఈ కేసును అత్యున్నత న్యాయస్థానం విచారించింది. చిన్నారుల అక్రమ రవాణా కేసులపై యూపీ ప్రభుత్వ తీరుపైన, నిందితు డికి బెయిల్ మంజూరు చేసిన అలహాబాద్ హైకోర్టుపైన సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ రవాణాకు సంబంధించిన పెండింగ్ కేసుల విచారణ దేశవ్యాప్తంగా ఎలా కొనసాగు తోందో తెలియజేయాలని హైకోర్టులను ఆదేశించింది. అంతేగాక నిందితుడి బెయిల్‌ను రద్దు చేసింది. శిశువుల అక్రమ రవాణా కేసులకు సంబంధించిన విచారణను 6 నెలలలోపు పూర్తిచేయాలని, రోజూవారీ విచారణను కూడా నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఏ ఆస్పత్రిలోనైనా శిశువుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే లైసెన్స్ రద్దు చేయాలని ఆర్డర్ వేసింది.


## రైతులకు గుడ్‌న్యూస్ చెప్పిన వాతావరణశాఖ..

### ఈ సారి సాధారణం కంటే ఎక్కువగానే కురుస్తాయన్న ఐఎండీ..!




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహాపాత్ర వెల్లడించారు.
న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది. నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీవల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటున్నారు.

## మైక్రాన్ టెక్నాలజీతో ఐఐటీ ఢిల్లీ భాగస్వామ్యం.. ఎందుకంటే..!



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ఢిల్లీ మైక్రాన్ టెక్నాలజీ కంపెనీతో కీలక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐఐటీ ఢిల్లీ ఒక ప్రకటన చేసింది. ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అధునాతన పరిశోధనను ప్రోత్సహించడం కోసం ఈ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐఐటీ ఢిల్లీ తెలిపింది. ఐఐటీ ఢిల్లీ కార్పొరేట్ రిలేషన్స్ కార్యాలయం ద్వారా ఈ భాగస్వామ్యం ఏర్పడింది. విద్యా పరిశోధనకు, వాస్తవ ప్రపంచ పారిశ్రామిక అవసరాలకు మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ రంగంలో ఈ భాగస్వామ్యం బాగా పనిచేయనుంది. సెమీకండక్టర్స్ తయారీ రంగంలో ప్రధాన సవాళ్లను పరిష్కరించడానికి ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ జ్ఞానాన్ని ఉపయోగించి కొత్త పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై ఉమ్మడి ప్రయత్నం ప్రధానంగా దృష్టి సారించనుంది. రాగి ఆధారిత ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో పగుళ్లను నివారించడానికి పరిశోధకులు ఎలక్ట్రానిక్ మెటీరియ్స్‌పై పనిచేయడమేగాక, ఆధారిత నాడీ నమూనాలను ఉపయోగిస్తారు. ఈ ప్రయత్నాలు సెమీకండక్టర్ పరికరాల విశ్వసనీయత, పనితీరును మెరుగుపరుస్తాయని ఒక అంచనా. %IIT% ఢిల్లీలో కార్పొరేట్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ ప్రీతి రంజన్ పాండా ఈ భాగస్వామ్యంపట్ల సంతోషం వ్యక్తంచేశారు. ప్రభావవంతమైన పరిశోధన, ఆవిష్కరణలకు తోడ్పడే 'పరిశ్రమ-విద్యా' సహకారాలను పెంపొందించడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మైక్రాన్ టెక్నాలజీతో తమ అనుబంధం విద్యాపరమైన జ్ఞానం, పారిశ్రామిక నైపుణ్యాల సంపూర్ణ సంగమమని పాండా అన్నారు. ఎలక్ట్రానిక్ మెటీరియల్స్, AI -ఆధారిత మోడలింగ్‌లో పురోగతిని తాజా భాగస్వామ్యం ప్రోత్సహిస్తుందని, సెమీకండక్టర్ పరిశ్రమలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరిస్తుందని చెప్పారు. ఐఐటీ ఢిల్లీతో మైక్రాన్ టెక్నాలజీ భాగస్వామ్యం అత్యాధునిక AI నమూనాలు, క్రిస్టల్ ప్లాస్టిసిటీ ఫ్రేమ్‌వర్క్‌లను అభివృద్ధి చేయడంలో తోడ్పడుతుందని, సెమీకండక్టర్ టెక్నాలజీ భవిష్యత్తుపట్ల మా నిబద్ధతను బలోపేతం చేస్తుందని మైక్రాన్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ గుర్తేజ్ ఎస్ సంధు అన్నారు.

## సీఎం నితీష్ కుమార్ హైజాక్ అయ్యారు : తేజస్వి యాదవ్



బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ హైజాక్ అయ్యారని ఆర్జేడీ కీలక నేత తేజస్వి యాదవ్ అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ అధి నాయకత్వంతో జరిగిన సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ప్రతిపక్ష కూటమి పటిష్టంగా ఉన్నదని, బీహార్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నదని చెప్పారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమి పార్టీలు ఈ నెల 17న మరోసారి సమావేశమవుతాయని, పట్నాలో ఈ సమావేశం జరుగుతుందని తేజస్వి యాదవ్ తెలిపారు. నితీష్ కుమార్ 20 ఏళ్ల పాలనలో బీహార్ రాష్ట్రం పేద రాష్ట్రంగా మిగిలిపోయిందని విమర్శించారు. తలసరి ఆదాయం, రైతుల రాబడి తగ్గిపోయాయని, వలసలు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. ఇవాల్టి సమావేశంలో సానుకూల చర్చలు జరిగాయని తేజస్వి చెప్పారు. ప్రజా సమస్యలను బేస్ చేసుకునే తాము ఎన్నికల్లో తలపడుతామని అన్నారు. ప్రభుత్వ లోపాలను ప్రజలకు అర్థమయ్యేలా ఎత్తిచూపడం ప్రతిపక్షాల బాధ్యత అని తెలిపారు. ప్రతిపక్ష కూటమి తరఫున సీఎం అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అందరం ఏకగ్రీవంగా సీఎం అభ్యర్థిని ఎన్నుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఈ ఎన్నికల్లో ఎన్డీఏ ఎట్టి పరిస్థితుల్లో గెలువబోదని, తేజస్వి జోస్యం చెప్పారు. వచ్చే బీహార్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా ఎన్డీఏ కూటమిని ఓడిస్తామని కాంగ్రెస్ పార్టీ బీహార్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ అన్నారు.

## పండుగ చేసుకునేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం.. బలిద్దామనుకున్న మేక బతికింది



**మధ్య ప్రదేశ్-నవభూమి:** భూమ్మీద నూకలు ఉండాలే గానీ చావు నోట్లో తలపెట్టి వచ్చినా తప్పించుకోవచ్చని మన పెద్దలు చెబుతుంటారు. ఈ ఘటన చూస్తుంటే అదే నిజం అనిపిస్తుంది. ముఖ్యంగా వారంతా పండుగ చేసుకోవాలని బలిచ్చేందుకు మేకను కొనుగోలు చేసి మరీ ఆలయానికి వెళ్లారు. కానీ మార్గ మధ్యంలోనే వారు వెళ్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. ఎవరూ ఊహించని విధంగా వంతెన పైనుంచి కింద ఉన్న నదిలో పడిపోయింది. ఫలితంగా అందులో ఉన్న ఆరుగురిలో.. నలుగురు చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. అయితే బలిచ్చేందుకు తీసుకెళ్లిన మేక మాత్రం ప్రాణాలతో బయటపడింది. ఆపూర్తి వివరాలు మీకోసం. మధ్య ప్రదేశ్‌లోని భేదాఘాట్ చౌకిటాల్ ప్రాంతానికి చెందిన ఆరుగురు ఓ గుడికి వెళ్లి మేకను బలిచ్చి పండుగ చేసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా కిషన్ పటేల్, సాగర్ పటేల్, రాజేంద్ర పటేల్, మహేంద్ర పటేల్, మనోజ్ పటేల్, జితేంద్ర పటేల్.. 30 నుంచి 35 ఏళ్ల వయసు వారు. అందులోనూ వీరంతా స్నేహితులు కాగా.. నర్సింగాపూర్ జిల్లాలోని దుల్హాదేవ్ మహారాజ్ ఆలయానికి వెళ్లాలనుకున్నారు. ముందుగానే బలిచ్చేందుకు ఓ మేకను కొనుగోలు చేసి స్కార్పియో వాహనం మాట్లాడుకుని మరీ.. ఏప్రిల్ 10వ తేదీన ప్రయాణం అయ్యారు. ఆలయానికి చేరుకున్న తర్వాత స్వామి వారిని దర్శించుకుని.. మేక చెవి కోసి బలిచ్చేందుకు బయలు దేరారు.
మేకను బలివ్వాలంటే జబల్‌పూర్ వెళ్లాల్సి ఉండగా.. వాహనంలో ప్రయాణం ప్రారంభించారు. చార్గవాన్ ప్రాంతానికి చేరుకోగానే వారి వాహనం ప్రమాదానికి గురైంది. ముఖ్యంగా వాహనం వంతెన పైనుంచి అదుపు తప్పి కింద ఉన్న సోమవతి నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న కిషన్ పటేల్, సాగర్ పటేల్, రాజేంద్ర పటేల్, మహేంద్ర పటేల్‌లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మనోజ్ పటేల్, జితేంద్ర పటేల్‌లకు మాత్రం తీవ్ర గాయాలు అయ్యాయి. అలాగే వీరు బలిచ్చేందుకు తీసుకెళ్లిన మేక కూడా ప్రాణాలతో బయట పడింది.
ప్రమాద విషయం గుర్తించిన స్థానికులు పోలీసులుకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు క్షతాగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరోవైపు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి పంపించారు. అయితే ప్రమాదానికి డ్రైవర్ మద్యం సేవించి ఉండడమేనని పోలీసులు చెబుతున్నారు. అందులో ఉన్న మృతులు, క్షతగాత్రులు సైతం వాహనంలోనే మద్యం తాగారని గుర్తించారు. అయితే ఇంత జరిగినా మేక బతకడం చూసి ఆశ్యర్యపోయారు. నిజంగానే దానికి భూమ్మీద నూకలు ఉన్నాయని.. అందుకే బతికిపోయిందంటూ చెప్పుకొస్తున్నారు.

## నడుస్తూ వెళ్లారు.. కుంటుతూ వచ్చారు.. ఆకతాయిల యాక్షన్‌కు పోలీసుల రియాక్షన్ అదిరిందిగా!



**విన్యూఢిల్లీ-నవభూమి:** హిందూ యువకుడి బండిపై ఓ ముస్లిం మహిళ ప్రయాణించింది. అయితే విషయం గుర్తించిన కొందరు ముస్లిం యువకులు వారిని ఆపి దాడికి పాల్పడ్డారు. బలవంతంగా యువతి హిజాబ్ తొలగించి జుట్టు పట్టుకుని కొట్టారు. ఆపై హిందూ యువకుడిపై కూడా దాడి చేశారు. దీంతో సదరు యువతి పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులను అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ స్టేషన్‌లోకి నడుస్తూ వెళ్లిన ఆకతాయిలు.. తిరిగొచ్చేటప్పుడు మాత్రం కుంటుతూ మెంటుతూ వచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం. ఉత్తర ప్రదేశ్ భవన్ ప్రాంతానికి చెందిన హిందూ యువకుడు సచిన్.. ఖలాపర్ ప్రాంతానికి చెందిన 20 ఏళ్ల ముస్లిం యువతి ఫర్హీన్ ఒకే ఫైనాన్స్ బ్యాంకులో పని చేస్తున్నారు. ఈక్రమంలోనే ఏప్రిల్ 12వ తేదీన రుణ వాయిదాలు వసూలు చేసిన తిరిగి బైకుపై వెళ్తున్నారు. అయితే ఇరుకైన సంధుల్లోంచి వీరు ఒకే ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. విషయం గుర్తించిన కొందరు ముస్లిం యువకులు వారిని అడ్డుకున్నారు. హిందూ వ్యక్తితో తిరగడానికి సిగ్గు లేదా అంటూ గొడవ చేశారు. ఇష్టం వచ్చినట్లుగా తిడుతూనే.. ఫర్హీన్ ధరించిన హిజాబ్‌ను బలవంతంగా తొలగించారు. ఆపై జుట్టు పట్టుకుని చెంపపై కొట్టారు. అడ్డుకునేందుకు వెళ్లిన సచిన్‌పై కూడా దాడి చేశారు. అదే గ్రూపునకు చెందిన ఓ యవుకుడు దీన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో కూడా పెట్టగా క్షణాల్లోనే నెట్టింట వైరల్ అయింది. ముఖ్యంగా ఈ వీడియో కాస్తా పోలీసుల కంట పడగా.. హుటాహుటిన రంగంలోకి దిగారు. సచిన్, ఫర్హీన్‌లు ఇద్దరినీ కాపాడి.. దాడికి పాల్పడిన గ్రూపులోని ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లేముందు బాగానే నడుచుకుంటూ వెళ్లిన ఈ ఆరుగురు.. బయటకు వచ్చేటప్పుడు మాత్రం కుంటుకుంటూ వచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సైతం ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ.. ఆకతాయిల యాక్షన్‌కు పోలీసుల రియాక్షన్ చాలా బాగుందంటూ కామెంట్లు చేస్తున్నారు. కానీ చాలా మంది మాత్రం కావాలనే సదరు నిందితులు కుంటుతూ వచ్చి నటించినట్లు చెబుతున్నారు. వీడియోను నిశితంగా పరిశీలిస్తే.. వారంతా నవ్వుతూ ముఖాలు కిందకు వేసుకుని రావడం కనిపిస్తుందని చెప్పారు. అయితే దీనిపై యూపీ కాంగ్రెస్ పార్టీ స్పందించి.. ముస్లిం మహిళ, హిందూ యువకుడిపై దాడికి పాల్పడ్డ ఈ నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు.. వారికి నటిచండం నేర్పించారంటూ విమర్శించారు. బయటకు వెళ్లిన వెంటనే కుంటుతూ వెళ్లాలని చెప్పగా.. వారలా చేశారంటూ ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా యూపీ పోలీసులే పెద్ద జోక్ అంటూ చెప్పుకొస్తున్నారు. మరి ఈ వీడియో చూస్తే మీకేమనిపిస్తోందో కామెంట్ల రూపంలో వెల్లడించేయండి.

## రేపిస్టును ఎన్‌కౌంటర్ చేసిన మహిళా పోలీస్ అధికారిపై ప్రశంసలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** కర్ణాటకలోని హుబ్బళ్లిలో ఐదేళ్ల చిన్నారి అపహరించి హత్యాచారం చేసిన కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ఆదివారం రోజు పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో నిందితుడు తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా.. మహిళా పోలీసు అధికారి అన్నపూర్ణ ధైర్య సాహసాలు ప్రదర్శించి మరీ అతడిపై కాల్పులు జరిపారు. ఇలా ఆమె రేపిస్టును హంతమొందించగా.. రాష్ట్రవ్యాప్త ప్రజలంతా ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా ఆ రాష్ట్ర మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ కూడా దీనిపై స్పందించి.. అన్నపూర్ణకు ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర అవార్డు అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. కర్ణాటకలోని హుబ్బళ్లిలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ ఐదేళ్ల బాలికను నిందితుడు చాక్లెట్ ఆశ చూపించి మరీ అక్కడి నుంచి తుకెళ్లాడు. అయితే బాలిక చాలా సేపటి నుంచి కనిపించకపోయేసరికి తల్లిదండ్రులు వెతుకులాట ప్రారంభించారు. ఈక్రమంలోనే ఓ భవనంలోని బాత్రూంలో ఆమె చనిపోయి కనిపించగా.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపై ఆస్పత్రికి తీసుకెళ్లగా బాలిక చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నారు. అయితే అతడు లైంగిక దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ.. పోలీసులు వాటిని ఇంకా ధ్రువీకరించలేదు. వైద్య పరీక్షలు దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. ఈక్రమంలోనే నిందితుడు బిహార్‌లోని పాట్నాకు చెందిన నితేష్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. ఆపై అతడు అద్దెకు ఉంటున్న ఇంటికి తీసుకెళ్లి గుర్తింపు ధ్రువీకరించేందుకు తీసుకెళ్తుండగా.. నిందితుడు పోలీసులపై దాడికి పాల్పడ్డాడు. హెచ్చరికగా కాల్పులు జరిపినప్పటికీ పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఓ పోలీస్ వాహనాన్ని సైతం ధ్వంసం చేశాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ అన్నపూర్ణ నిందితుడిని కాల్చారు. రెండు రౌండ్ల కాల్పులు జరిపి మరీ అతడిని ఎన్‌కౌంటర్ చేశారు... ఆపై అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు చెప్పారు. ఈ ఘటనలో మరో పోలీస్ ఆఫీసర్ గాయపడ్డారు. దీంతో నిందితుడిని ఎన్‌కౌంటర్ చేసిన మహిళా పోలీస్ ఆఫీసర్ అన్నపూర్ణపై పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు. బాధితురాలికి సరైన న్యాయం చేశారంటూ చెప్పుకొస్తున్నారు. అయితే తాజాగా ఈ ఘటనపై రాష్ట్ర మహిళా శిశు సంక్షేమా శాఖ మంత్రి హెబ్బాళ్కర్ స్పందించారు. పోలీస్ ఆఫీసర్ రితేష్ కుమార్‌ను కాపాడేందుకే అన్నపూర్ణ కాల్పులు జరిపారని మంత్రి నొక్కి చెప్పారు. ధైర్య సాహసాలు ప్రదర్శించి.. హత్యాచార నిందితుడిని ఎన్‌కౌంటర్ చేసిన మహిళా పోలీస్ ఆఫీసర్ అన్నపూర్ణకు ప్రతిష్టాత్మకరైన రాష్ట్ర అవార్డు అందజేయాలని కోరారు. ముఖ్యంగా రాణి చన్నమ్మ అవార్డును అసాధార మహిళలకు ఇస్తారని.. కానీ ప్రభుత్వ అధికారులకు ఇవ్వకపోవడం వల్ల ఆమెకు ఈ అవార్డు ప్రదానం చేయాలని తాను కోరడం లేదని చెప్పారు. కానీ ఏదో ఒక ప్రతిష్టాత్మకమైన అవార్డు అందించాలని.. రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్, హోంమంత్రి జి పరమేశ్వరతో స్వయంగా మాట్లాడతానని చెప్పారు.

**ఆఫీసర్ అన్నపూర్ణ బ్యాగ్రౌండ్ ఏంటి..?**

బెళగావి జిల్లా ముదలగి తాలూకాలోని గుజనట్టి గ్రామానికి చెందిన రంగప్ప, కెంచవ్ ముక్కన్నవర్ దంపతుల తొమ్మిదవ సంతానమే అన్నపూర్ణ. గుజనట్టి ప్రాథమిక విద్య, ధర్మట్టిలో ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించారు. గోకాక్‌లో ప్రీయూనివర్సిటీలో చదువుకుని ధార్వాడ్ నుంచి వ్యవసాయంలో బీఎస్సీ డిగ్రీని, బెంగళూరు నుంచి వ్యవసాయంలో ఎంఎస్సీని పూర్తి చేశారు. అయితే మొదటి ప్రయత్నంలోనే %PSI% పరీక్షలో అన్నపూర్ణ ఉత్తీర్ణురాలయ్యారు. ఇలా తొలి పోస్టింగ్ హుబ్బళ్లి సిటీ పోలీస్ స్టేషన్‌లో కాగా.. ఆ త్రవా %జజుచీ% పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఇలా చాలా నెలలుగా హుబ్బళ్లిలోని ఆశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌లోనే పని చేస్తున్నారు.

## ప్రపంచంలోనే అరుదైన 'గోల్కొండ బ్లూ డైమండ్' వేలానికి రెడీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాచరిక వారసత్వ సంపద గోల్కొండ బ్లూ డైమండ్ త్వరలో వేలం వేయనున్నారు. ఇండోర్, బరోడా మహారాజుల కాలం నాటి ఈ అరుదైన వజ్రాన్ని మే 14న జెనీవాలో క్రిస్టీస్ మాగ్నిఫిసెంట్ జ్యువెల్స్ సేల్‌లో వేలం వేస్తుంది. 23.24 క్యారెట్ల ఈ వజ్రం ధర దాదాపు రూ.300 కోట్ల నుంచి రూ. 430 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ వజ్రానికి 259 సంవత్సరాల చరిత్ర ఉందని.. ఈ వజ్రం ప్రపంచంలోనే చాలా అరుదైనదని క్రిస్టీస్ ఇంటర్నేషనల్ జ్యువెలరీ హెడ్ రాహుల్ కడాకియా చెబుతున్నారు. రాజ వారసత్వం, అసాధారణ రంగు, పరిమాణంతో ప్రత్యేకతను సంపాదించింది. ఇది మొదట ఇండోర్ రాజవంశం యొక్క గొప్పదనానికి చిహ్నంగా ఉండేదని చెబుతున్నారు. రూ.6.7 కోట్ల విలువ చేసే డైమండ్ కమ్మలు మింగేశాడు.
పూర్వం ఇండోర్‌ను పాలించిన మహారాజా యశ్వంత్ రావు హోల్కర్-%శ్రీశ్రీ% దగ్గర ఒక వజ్రం ఉండేది. ఈ 'ది గోల్కొండ బ్లూ'ను 1923లో మహారాజా తండ్రి బ్రాస్‌లెట్‌లో పెట్టించారు. ఆ తర్వాత ఆభరణాలను మళ్లీ డిజైన్ చేసిన సమయంలో ఈ వజ్రాన్ని ఇండోర్ పియర్ వజ్రాలతో చేసిన నెక్లెస్‌లో అమర్చారు. 1947లో న్యూయార్క్ ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్స్టన్ దీనిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఇది బరోడా మహారాజుకు చేరగా.. చివరగా ఒక ప్రైవేటు సంస్థ దీనిని సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ చిత్రకారుడు బెర్నార్డ్ బౌటెట్ డి మోన్వెల్ ఒకప్పటి ఇండోర్ మహారాణి చిత్రాన్ని గీశాడు. ఆ చిత్రంలో రాణి ధరించిన ఆభరణాలలో ఈ వజ్రం కూడా ఉంది. అత్యంత అరుదైన ఈ వజ్రం వేలానికి వస్తుండటం ఆసక్తికరంగా మారింది.. ఈ డైమండ్‌ను దక్కించుకునేందుకు పలు సంస్థలు, ప్రముఖులు పోటీపడే అవకాశం ఉందంటున్నారు. అభిమానికి బూట్లు వేసిన ప్రధాని మోదీ
మోదీతో తెలుగు మహిళ.. ఆసక్తికర సంభాషణ
అయితే వేలంలో అత్యధిక ధరకు అమ్ముడైన నీలి వజ్రం కూడా ఉందని చెబుతున్నారు. ఒపెన్‌హైమర్ బ్లూ అనే 14.62 క్యారెట్ల డైమండ్ 2016 మేలో క్రిస్టీస్ జెనీవా వేలంలో 57.5 మిలియన్ డాలర్లకు పైగా ధర పలికిందట. ఈ వజ్రం మూలాలు ప్రస్తుత తెలంగాణ ప్రాంతంలోని ప్రఖ్యాత గోల్కొండ గనులతో ముడిపడి ఉన్నాయంటున్నారు.

## వితరణ శీలి సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా మాజీ బ్యాటర్ వినోద్ కాంబ్లీ.. ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ మధ్యనే అతను ముంబైలోని ఆకృతి ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వినోద్ కాంబ్లీ ఇండియా తరపున 104 వన్డేలు, 17 టెస్టులు ఆడాడు. ఇటీవల తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అతన్ని ఆదుకునేందుకు కొందరు క్రికెటర్లు ముందుకు వచ్చారు. ఆస్పత్రిలో చేరిన సమయంలో క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అతని బిల్లులు కట్టాడు. అతని ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన సునీల్ గవాస్కర్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.
మూత్రకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వినోద్ కాంబ్లీకి ఆర్థిక సాయం చేసేందుకు గవాస్కర్‌కు చెందిన సంస్థ నిర్ణయించింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో కాంబ్లీని హెల్ప్ చేసేందుకు గవాస్కర్ ప్రామిస్ చేశాడు. దాని ప్రకారం గవాస్కర్‌కు చెందిన చాంప్స్ ఫౌండేషన్ .. కాంబ్లీకి ప్రతి నెల 30 వేలు ఇవ్వనున్నది. దీనికి తోడు ప్రతి ఏడాది 30వేలు వైద్య చికిత్స కోసం వెచ్చించనున్నారు. ఇటీవల వాంఖడే స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రంలో కాంబ్లీని గవాస్కర్ కలిసిన విషయం తెలిసిందే. కాంబ్లీ భార్య ఆండ్రియా హెవిట్ ఓ దశలో అతనికి విడాకులు ఇవ్వాలనుకున్నది. 2023లో విడాకులు ఫైల్ చేసింది కూడా. కానీ ఆ నిర్ణయాన్ని ఆమె వెనక్కి తీసుకున్నది. కాంబ్లీ ఆరోగ్యం సరిగా లేని కారణంగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు జర్నలిస్టు సూర్యాంశీ పాండేతో జరిగిన ఇంటర్వ్యూలో ఆమె పేర్కొన్నారు.

## విడిపోవాల్సిన 'అవసరం' ఏర్పడింది.. బిల్‌గేట్స్‌తో విడాకులపై మెలిందా గేట్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో విడాకుల పై మెలిందా గేట్స్ తాజాగా స్పందించారు. బిల్ గేట్స్‌తో విడిపోవడాన్ని 'చాలా అవసరం' అని అభివర్ణించారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'అత్యంత సన్నిహిత సంబంధంలో మీ విలువలను నిలబెట్టుకోలేకపోతే విడాకులు అవసరమే' అని వ్యాఖ్యానించారు. 'వివాహ బంధాన్ని ముగించడం చాలా చాలా కష్టం. విడిపోవాల్సిన అవసరం అప్పుడు ఏర్పడింది. జీవితంలో అది అత్యంత బాధాకరమైన విషయం. ఆ సమయంలో ఎంతో భయాందోళనకు గురయ్యాను. ఇప్పుడు నేను చాలా సంతోషంగా ఉన్నాను' అని మెలిందా గేట్స్ తెలిపారు. కాగా, గతంలో కూడా విడాలకు అంశంపై మెలిందా స్పందించిన విషయం తెలిసిందే. విడాకులకు ముందే ఆయనతో చాలా కాలం నుంచి దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. విడాకులను తన జీవితంలో చోటుచేసుకున్న 'బాధాకరమైన విషయం'గా అభివర్ణించారు. అయితే, ఆ తర్వాత మాత్రం తన జీవితం అద్భుతంగా సాగుతోందని చెప్పారు. చిన్న చిన్న పనులను సైతం తానే స్వయంగా చేసుకుంటున్నానని తెలిపారు. 1994లో బిల్‌గేట్స్, మెలిందా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు. వివిధ కారణాల వల్ల దాదాపు మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ 2021లో వీరు విడాకులు తీసుకున్నారు. లైంగిక వేధింపుల కేసులో నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో బిల్‌గేట్స్ సంబంధాలు నెరపడం మెలిందాకు నచ్చలేదని, దీనిపై ఇద్దరి మధ్యా విబేధాలు వచ్చాయని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. అంతేకాదు, టాక్స్ ఎగ్గొట్టడం కోసమే విడాకులు తీసుకున్నారంటూ వీళ్లు విడిపోయినపుడు రకరకాల రూమర్స్ వచ్చాయి. ఇక విడాకుల అనంతరం 62 ఏళ్ల పౌలా హర్డ్ తో బిల్‌గేట్స్ డేటింగ్‌లో ఉన్నారంటూ తెగ ప్రచారం జరుగుతోంది. 2023లో ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ, గతేడాది జరిగిన ఒలింపిక్స్, ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలు సహా పలు ఈవెంట్స్‌లో ఇద్దరూ జంటగా దర్శనమిచ్చారు. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ అంతా మాట్లాడుకుంటున్నారు. ఇక మెలిందా సైతం ప్రేమలో పడ్డట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. మాజీ టీవీ రిపోర్టర్ జాన్ డ్యూ ప్రీ(తో డేటింగ్ చేస్తున్నట్టు ఒక ఆన్‌లైన్ టాబ్లాయిడ్ రిపోర్టు చేసింది. గత కొన్ని నెలలుగా వీరిద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు సంబంధిత వర్గాలు చెప్పినట్టు ఆ రిపోర్టు పేర్కొంది.


## ఒక్కో సీటుకు రూ.50 వేలు పెట్టినా ప్రయాణం మాత్రం దుర్భరం..

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సేవలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్న ఈ మధ్య విమానంలో విరిగిపోయిన సీటును తనకు కేటాయించారంటూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఎయిర్ ఇండియాపై మండిపడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా ఎయిర్ ఇండియా సేవలపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం అసహనం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి రావట్లేదని ఆమె ఆరోపించారు. తాను గంటలకుపైగా వేచి ఉండాల్సి వచ్చిందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇలా ఏదో ఒక వివాదంతో సంస్థ నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తోంది. ఇప్పుడు ఓ కమెడియన్ కూడా ఎయిర్ ఇండియా సేవలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రముఖ కమెడియన్ వీర్ దాస్ ఇటీవలే తన భార్యతో కలిసి ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీకి ప్రయాణించారు.
అయితే, ఆ సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## సల్మాన్‌ను బెదిరించిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు.. మానసిక రోగిగా గుర్తింపు



న్యూఢిల్లీ-నవభూమి: బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్ కు సోమవారం హత్య బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. సల్మాన్ ఖాన్‌ను అతని నివాసంలోనే చంపేస్తామంటూ బెదిరించారు. అంతేకాదు అతని వాహనాన్ని బాంబులు పెట్టి పేల్చేస్తామని మెసేజ్ చేశారు. ఈ బెదిరింపులపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. తాజాగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని గుర్తించారు.నిందితుడు గుజరాత్‌లోని వడోదర జిల్లాకు చెందిన 26 ఏళ్ల వ్యక్తిగా గుర్తించినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. అతడు ఓ మానసిక రోగి అని పేర్కొన్నారు. అతని కుటుంబ సభ్యులను సంప్రదించగా అతను 2014 నుంచి చికిత్స తీసుకుంటున్నట్లు తెలిందన్నారు. దీంతో అతని ఆసుపత్రి పత్రాలను కూడా పరిశీలించినట్లు పోలీసులు వెల్లడించారు.సల్మాన్ ఖాన్ కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ( నుంచి వరుస హత్య బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే కాలంలో సల్మాన్‌కు పలుమార్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలో సోమవారం కూడా సల్మాన్‌కు హత్య బెదిరింపులు వచ్చాయి. సల్మాన్ ఖాన్‌ను అతని నివాసంలోనే చంపేస్తామంటూ బెదిరించారు. అంతేకాదు అతని వాహనాన్ని బాంబులు పెట్టి పేల్చేస్తామని మెసేజ్ చేశారు. వర్లి రవాణా శాఖ ( అధికారిక వాట్సాప్ నంబర్‌కు ఈ బెదిరింపు మెసేజ్ వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో నిందితుడిని గుర్తించారు.



## చైతన్యఝరి ఓయూ పై ఆంక్షలొద్దు

ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అన్ని రకాల ఆందోళనలను నిషేధించిన అధికారులు, ఆ చర్యకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలను ఏమాత్రం పరిగణన లోకి తీసుకోకుండా, మరొక్క అడుగు ముందుకు వేసి, ఇకముందు కాంపస్ పరిధిలో నిర్వహించ తలపెట్టిన సదస్సులకు అతిథులుగా ఆహ్వానం అందుకునే వారి విషయంలోను, ఆ కార్యక్రమ సమయపాలన విషయం లోను, వాటి పత్రికా ప్రకటనలపై పోస్టర్లపై ముద్రించే పేర్ల విషయంలోను కొన్ని అసంబద్ధమైన ఆంక్షలు విధించడం దురదృష్టం. ఉస్మానియా యూనివర్శిటీ భారత విద్యా, రాజకీయ చరిత్రలో చెరగని ముద్రవేసిన విద్యా వ్యవస్థ. ఇక్కడి విద్యార్థి ఉద్యమాలు, మేధో చర్చలు ఎందరో నాయకుల ఆవిర్భావానికి దారితీశాయి. ఇక్కడ నుండి ఉద్భవించిన విద్యార్థి నాయకులు నాయకత్వంలో లెక్కలేనన్ని విద్యార్థి ఉద్యమాలు రూపుదిద్దుకున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తొలి, మలి దశల్లో ఓయూ కీలక పాత్ర పోషించింది. ఆర్ట్స్ కళాశాలలోని 57 నంబర్ గదికి ఓయూ చరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయం ఉంటుంది. ఎందరో రచయితలు, కవులు, సామాజిక%-%సాంస్కృతిక మేధావులు విద్యార్థులతో అనుభవాలను పంచుకుని మమేకమయ్యారు. వివిధ సిద్ధాంతాలలో నిష్ణాతులైన మేధావుల ఉపన్యాసాలకు, తదనంతర మేధో చర్చలకు కేంద్రంగా పేరుగాంచింది ఈ గది.

ప్రముఖ విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు, తత్త్వవేత్తలు, ఆలోచనాపరులు, భాషావేత్తలు తదితరులు తమ సిద్ధాంతాలను%-%ధోరణులను ఎలాంటి ఆంక్షలూ లేకుండా విద్యార్థులతో పంచుకున్నారు. పీవీనరసింహరావు, కుష్వంత్ సింగ్, జార్జ్ ఫెర్నాండెజ్, రామ్ మనోహర్ లోహియా వంటి మహనీయులు వారిలో కొందరు. 57 నంబర్ గది కేవలం తరగతి గది మాత్రమే కాదుబీ అది సామాజిక రాజకీయ అంశాలకు, సాహిత్యానికి, తాత్విక చర్చలకు వేదికగా మారిన ఫోరం. ఇక్కడ జరిగిన చర్చలు, చైతన్య ప్రసంగాలు విద్యార్థుల్లో కొత్త దిశలను మలిచాయి. 1960ల మధ్యకాలంలో న్యూ సైన్స్ కళాశాలలో బీఎస్సీ, 1970ల ప్రారంభంలో ఓయూ క్యాంపస్‌లో లైబ్రరీ సైన్స్ చదివేటప్పుడు నేను తరచుగా ఓయూ బి%-%హాస్టల్‌కు వెళ్ళేవాడిని. ఈ హాస్టల్ గురించి నెహ్రూ ఒకప్పుడు ఎంతో ఆసక్తికరంగా ప్రస్తావించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, భవిష్యత్ భారత నాయకులు ఇక్కడ నుంచే తయారవుతారని చెప్పారు. బి%-%హాస్టల్‌ను బ్రిటన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌తో పోల్చారు. ఓయూ ఎ%-%హాస్టల్ కూడా సామాజిక%-%రాజకీయ చర్చలకు కీలక వేదికగా నిలిచింది. తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలతో పాటు, జాతీయ స్థాయిలో జరిగిన అనేక ఉద్యమాల్లో ఇక్కడి విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థి నాయకత్వం, ఉద్యమాలు, ప్రగతిశీల ఆలోచనల కేంద్రంగా మారిన ఈ హాస్టల్ ప్రాంతీయ, జాతీయ రాజకీయాలపై దీర్ఘకాల ప్రభావం చూపింది. ఈ రెండు హాస్టళ్లలో వెల్లువెత్తిన వామపక్ష, అతివాద, మితవాద, మధ్యేవాద రాజకీయ సిద్ధాంతాలు విద్యార్థి సంఘాల ఎన్నికలను ప్రభావితం చేశాయి. విశ్వవిద్యాలయ విద్యార్థి రాజకీయాలు సిద్ధాంతాల ప్రాతిపదికగా, మేధోపరంగా తీవ్రంగా సాగేవి. వామపక్ష కమ్యూనిస్టు (ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ) విద్యార్థి సంఘాలు సమాజవాద సిద్ధాంతాలతో అనుసంధానమై సామాజిక న్యాయం, విద్యార్థి హక్కులు, సామ్రాజ్యవాద వ్యతిరేకత వంటి అంశాలను ముందుకు తెచ్చేవి. మరోవైపు ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) అనుబంధ మితవాద విద్యార్థి సంఘం జాతీయవాదం, సాంస్కృతిక పరంపర తదితర విలువలకు మద్దతుగా ఉండేది. విద్యార్థి సంఘాల ఎన్నికలు తరచుగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ %-% ఏబీవీపీ మధ్య తీవ్ర పోటీతో సాగేవి. ఇవి కేవలం క్యాంపస్ పరిధిలో మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పోరాటాల ప్రతిబింబంగా ఉండేవి. ఓయూలో ప్రతిభావంతమైన విద్యార్థి నాయకుడిగా వెలుగొందిన ఎస్. జైపాల్ రెడ్డి సూక్ష్మ రాజకీయ అవగాహన, ఆకర్షణీయమైన ప్రసంగశైలి ద్వారా విద్యార్థి రాజకీయాల్లో గొప్ప శక్తిగా మారాడు.ఆ తర్వాత భారత రాజకీయాల్లో అగ్రస్థాయికి ఎదిగి కేంద్ర మంత్రిగా, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదుల పరిరక్షకుడిగా గుర్తింపు పొందాడు. కె. కేశవరావు ఇక్కడి నుంచే మరో ప్రభావశీల విద్యార్థి నాయకుడిగా వెలుగొందాడు. ఆయన రాజకీయ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశలోనే స్పష్టమయ్యాయి. సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన, భారత జాతీయ కాంగ్రెస్‌లో కీలక వ్యూహకర్తగా ఎదిగి, అనంతరం బీఆర్ఎస్‌లో ముఖ్య నేతగా మారాడు. రాజ్యసభ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. ఓయూ విద్యార్థి ఉద్యమస్ఫూర్తి, మేధోసామర్థ్యం రాజకీయాల్లో ఎలా ప్రభావం చూపిస్తుందో వీరి ఎదుగుదల స్పష్టంగా చూపిస్తోంది. ఇక జార్జ్ రెడ్డి ఉస్మానియా యూనివర్శిటీ విప్లవాత్మక చరిత్రలో ఒక సువర్ణాక్షరం. సామాజిక న్యాయంపై ప్రగాఢమైన నమ్మకంతో ఆయన విద్యార్థులను సాధికారత వైపుగా, అసమానతలు, కుల వివక్షలకు వ్యతిరేకంగా ఐక్యం చేశారు. అయితే, ఆయన విప్లవ భావజాలం, విద్యార్థుల్లో పెరిగిన ఆదరణ మితవాద విద్యార్థి సంఘాలకు నచ్చలేదు. ఈ నేపథ్యంలో, 1972 ఏప్రిల్ 14న ఓయూ క్యాంపస్‌లో ఆయన దారుణ హత్యకు గురయ్యాడు. మరో మేధావి నేతగా నిలిచిన వూటుకూరి వరప్రసాద్ ఒకప్పటి ఆర్ట్స్ కాలేజ్ అధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. యువజన నాయకత్వం ఎదుగుదలలో విశేషంగా దోహదపడ్డారు. 86 ఏళ్ల వయసులో ఆధ్యాత్మికవేత్తగా శేషజీవితాన్ని నిరాడంబరంగా గడుపుతున్నారు. ఓయూ రూపొందించిన గౌరవనీయ వ్యక్తుల్లో ప్రొఫెసర్ జి. హరగోపాల్, ప్రొఫెసర్ రాఘవేంద్రరావు, వాసిరెడ్డి శివలింగ ప్రసాద్, డాక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి తదితరులు తమ రంగాల్లో విశేష కృషి చేశారు. ముఖ్యంగా హరగోపాల్ నిస్వార్థ నాయకత్వంతో, నిబద్ధతతో పౌరహక్కుల ఉద్యమంలో ఎంతో ఎత్తుకు ఎదిగారు. ప్రొఫెసర్ రాఘవేంద్రరావు సామాజిక శాస్త్రాలలో విశేష ప్రతిభ కలిగిన మేధావిగా (విద్యార్థిగా-అధ్యాపకుడిగా) విశ్వవిద్యాలయంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించారు.ప్రొఫెసర్ వి.ఎస్ ప్రసాద్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తిచేసి సమాజ శాస్త్రవేత్తగా తన విద్యా జీవితం ప్రారంభించారు. నాలుగు దశాబ్దాలకు పైగా విద్యా రంగంలో వివిధ హోదాల్లో సేవలందించారు. ప్రొఫెసర్‌గా, విద్యా పరిపాలనాధికారిగా, చివరికి వైస్ ఛాన్సలర్ హోదాలో ఆయన విద్యా వ్యవస్థకు విశేషంగా తోడ్పడ్డారు. తెలంగాణ చరిత్రలో ఓ కీలక సమయంలో డాక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి ఆశాజ్యోతిగా నిలిచారు. ఓయూలో విద్యార్థి నాయకుడిగా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తొలి దశకు నాంది పలికిన ఘనత ఆయన సొంతం. ఓయూ ఎ%-%హాస్టల్ నుంచి ఆందోళన జ్వాలలు రేగినప్పుడు, ఆయన ఉద్యమాన్ని ముందుండి నడిపారు. అదే సమయంలో, ఓయూ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మల్లికార్జున్ కూడా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

# రాయల్ డిసీజ్ ‘ పై అవగాహనే ప్రధానం



ప్రపంచ రక్తస్రావ రుగ్మతల సంఘం (వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫీలియా- డబ్ల్యుఎఫ్హెచ్) స్థాపకులు ఫ్రాంక్ ష్నాబెల్ పుట్టినరోజును పురస్కరించుకుని విశ్వవ్యాప్తంగా ప్రపంచ హిమోఫిలియా దినోత్సవాన్ని 1989 నుండి ప్రతీ ఏడాది ఏప్రిల్ 17న హిమోఫిలియాతో పాటుగా ఇతర జన్యురక్తస్రావ రుగ్మత వ్యక్తుల జీవితాలను మెరుగు పరిచేందుకు అంకితమైన లాభాపేక్షలేని అంతర్జాతీయసంస్థ అయిన ప్రపంచ రక్తస్రావ రుగ్మతల సంఘం ఆధ్వర్యంలో జరుపుతారు. ఈ సంస్థని 1963లో ఫ్రాంక్ ష్నాబెల్ స్థాపించారు. ఈయన తీవ్రమైన హిమోఫిలియాతో జన్మించారు. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం కెనడాలోని మాంట్రియల్‌లో ఉంది. ఇది 147 దేశాలలో సభ్య సంస్థలను కలిగి ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి అధికారిక గుర్తింపు పొందింది. ఈ రోజున రక్తస్రావం రుగ్మతలతో బాధ పడుతున్న వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం అవగాహన కలిగిస్తారు. ఈ సంవత్సరం థీమ్ “ అందరికీ అందుబాటులో ఉంది: మహిళలు, బాలికలకు కూడా రక్తస్రావం జరుగుతుంది.“ రక్తస్రావ రుగ్మతలు ఉంటూ నిర్ధారణ చేయబడిన మహిళలు, బాలికలు ఇప్పటికీ ఉన్నారని, ఒక వేళ వ్యాధి మూలాలు ఉన్నవారికి తక్కువ సేవలు అందుతున్నాయని, వీటిని మార్చవలసిన బాధ్యత సమాజానికి ఉందని ఈ ఇతివృత్త సారాంశం. ఇతివృత్తం కేవలం అవగాహన గురించి మాత్రమే కాదు. లింగంతో సంబంధం లేకుండా అందరూ వారికి అవసరమైన రోగ నిర్ధారణ, చికిత్స, సంరక్షణను పొందేలా చూసుకోవాలని, ఈ సంవత్సరం ఇతివృత్తం ఆరోగ్య సంరక్షణలో సమానత్వ ప్రాముఖ్యతను, రక్తస్రావం రుగ్మతలు ఉన్న మహిళలు, బాలికల అవసరాలకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు కలుపుకొని ప్రతిస్పందించేలా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం 2025 అనేది రక్తస్రావం రుగ్మతలు వివక్ష చూపవని, మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు కూడా వివక్ష చూపకూడదని గుర్తుచేస్తుంది.




**ఈ రోజు యొక్క లక్ష్యాలు:**

హిమోఫిలియా, ఇతర రక్తస్రావం రుగ్మతల గురించి అవగాహన పెంచడం. ఈ పరిస్థితుల వల్ల బాధపడే వ్యక్తులకు మద్దతును అందించడం. రోగ నిర్ధారణ, చికిత్సకు మెరుగైన ప్రాప్యత కలిగించడం ప్రధాన లక్ష్యాలు. ఆలస్యం, తప్పుడు నిర్ధారణలను నివారించడానికి రక్తస్రావం లోపాలు పురుషుల మాదిరిగానే మహిళలను కూడా ప్రభావితం చేస్తాయని గుర్తించడం కూడా ఒక లక్ష్యంగా ఉంది.

**రాయల్ డిసీజ్:**

హిమోఫిలియా వ్యాధి మొదటిగా పురాతన ఈజిప్టులో కనిపించింది. అయితే 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌కు చెందిన విక్టోరియా రాణి ద్వారా ఈ వ్యాధి ఆమె వారసులకు వ్యాపించింది. అలాగే 19, 20 వ శతాబ్దాలలో ఇంగ్లండ్, జర్మనీ, రష్యా , స్పెయిన్ రాజకుటుంబాలను ప్రభావితం చేసినందున ఈ వ్యాధిని కొన్నిసార్లు రాయల్ డిసీజ్ లేదా రాజరిక వ్యాధి అని పిలుస్తారు.

**జన్యుపరమైన రుగ్మత:**

హిమోఫిలియా అరుదైన జన్యుపరమైన వంశపారంపర్య రక్తస్రావ రుగ్మత. దీనిలో రక్తం సాధారణంగా గడ్డకట్టదు. రక్త ప్రసరణ వ్యవస్థలో రక్తం గడ్డకట్టడానికి కొన్ని రసాయనాలు ఉంటాయి. వాటిని గడ్డకట్టే కారకాలని అంటారు. ఇవి రక్తం గడ్డకట్టడానికి సహాయపడతాయి. ఒక వ్యక్తి రక్తంలో ఈ కారకాలు సాధారణ మొత్తంలో లేనప్పుడు లేదా రక్తం గడ్డకట్టడానికి అవసరమైన గడ్డకట్టే కారకం ప్రోటీన్‌లను తయారుచేయడానికి సూచనలను అందించే జన్యువులలో పరివర్తన (మ్యుటేషన్) లేదా మార్పు వల్ల హిమోఫిలియా సంభవిస్తుంది .

ఈ వ్యాధి ఉన్న వారికి చిన్న గాయాల నుండి కూడా దీర్ఘకాలిక రక్తస్రావం జరుగుతుంది. ఈ వ్యక్తులు గాయపడినప్పుడు, శస్త్రచికిత్స చేయించుకున్నప్పుడు ఎక్కువసేపు రక్తస్రావం అవుతుంది. కొన్ని సందర్భాల్లో కీళ్లలో, మెదడులో కూడా అంతర్గత రక్తస్రావం సంభవించవచ్చు. ఫ్యాక్టర్ VIII ప్రోటీన్ లోపం హిమోఫిలియా - ఎ, ఫ్యాక్టర్ IX ప్రోటీన్ లోపం హిమోఫిలియా - బి, ఫ్యాక్టర్ %×శ% ప్రోటీన్ లోపం హిమోఫిలియా - సి వ్యాధులను కలుగజేస్తాయి. దీనికి కారణమయ్యే జన్యువు ‘ ఎక్స్ ‘ క్రోమోజోములో ఉంటుంది. అందువలన పురుషులు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఈ జన్యువును కలిగిన తల్లి ఒక వేల మగ బిడ్డను ప్రస్తావిస్తే ఆ అబ్బాయి కూడా ఈ వ్యాధి బారిన పడే అవకాశం యాభై శాతం, అదే ఆడ పిల్లకుజన్మనిస్తే ఆ పాప క్యారియర్‌గా ఉండే ప్రమాదం యాభై శాతం ఉంది. అందువల్ల హిమోఫిలియా పురుషులలో ఎక్కువగా కనిపిస్తుంది. అయినప్పటికీ ఇది స్త్రీలను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల అమ్మాయిలలో ఋతుస్రావం, ప్రసవానికి ఇబ్బందులు ఏర్పడతాయి.

**ప్రపంచ వ్యాప్తంగా ఎంతమంది?**

ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధిగలవారు సుమారు నాలుగు లక్షల మంది ఉన్నారు.

వాస్తవంగా ప్రపంచవ్యాప్తంగా హిమోఫిలియాతో నివసిస్తున్న వారిలో 75% కంటే ఎక్కువ మందిని ఇంకా గుర్తించలేదు. అన్ని దేశాల జాతుల మధ్య సమానంగా పంపిణీ చేయబడింది. ఇది పదివేల సజీవ జననాలలో ఒకరికి ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది. మొత్తం హిమోఫిలియా జనాభాలో 80% నుండి 85% వరకు హిమోఫిలియా - ఎ రకం వారు ఉన్నారు. భారత దేశంలో సుమారు 1,36,000 మంది బాధితులు ఉన్నారు. ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే ఈ వ్యాధి నిర్ధారణ కానివారు చాలామంది ఉండవచ్చు. ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది.

**లక్షణాలు:**వ్యాధి ఉన్న వారి మోకాలు, మోచేతులు, చీలమండలు, కణజాలం, కండరాలలో కూడా భారీ అంతర్గత రక్తస్రావం ఏర్పడుతుంది. ప్రభావిత ప్రాంతాల్లో వాపు, నొప్పి వంటి పరిణామాలకు దారితీస్తుంది. ప్రభావితమైన శరీర భాగాలకు శాశ్వత నష్టం కలుగుతుంది. ముఖ్యంగా మెదడులో రక్తస్రావం జరిగినప్పుడు అది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. తేలికపాటి లేదా మితమైన హిమోఫిలియా బాల్యం లేదా కౌమారదశలో కనిపిస్తుంది. వీరిలో ఆకస్మిక రక్తస్రావం అసాధారణం. తీవ్రమైన హిమోఫిలియా సాధారణంగా జీవితంలోని మొదటి కొన్ని నెలల్లో కనబడుతుంది. వీళ్ళల్లో తరచుగా అంతర్గత రక్తస్రావం జరుగుతుంది. ఇది బహుళ అవయవాలపై ప్రభావం చూపుతుంది. ఆకస్మిక కీళ్ల రక్తస్రావం సాధారణంగా 65 సంవత్సరాల వయస్సులో 60% వరకు పెరిగే అవకాశం ఉంది. కీళ్ళల్లో రక్తస్రావం తరచుగా పునరావృతమయితే ‘ కీళ్ళ హిమోఫిలియాకు దారి తీస్తుంది.

**హిమోఫిలియా నివారణ:**

హిమోఫిలియా అనేది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి కావున దీనిని నివారించలేము. వీరు శస్త్రచికిత్సలు, దంత చికిత్సలకు ముందు వైద్యులకు తెలియజేయాలి. వ్యాధితో ఉన్న మహిళలు గర్భధారణ సమయంలో పిండ పరీక్షలు చేయించుకోవాలి. ఈ వ్యాధిలో కుటుంబంలోని మహిళా సభ్యులు మాత్రమే వాహకాలు. ఒక కుటుంబంలో హిమోఫిలియా చరిత్ర ఉన్నట్లయితే వైద్యుడిని సంప్రదించి రక్త పరీక్ష చేయించుకుని గడ్డకట్టే కారకాలను పరీక్షించాలి. జన్యువులలోని వాహకాలను పరీక్షించడానికి జన్యుపరీక్ష నిర్వహించడం ద్వారా ముందుజాగ్రత్తలు తీసుకోవచ్చు. వ్యాధి ఉన్నవారు శారీరక దృఢత్వానికి, కండరాలను బలోపేతం కోసం, ఆరోగ్యకరమైన శరీరబరువు నిర్వహణకు, ఎముక సాంద్రత సరైన కండరాల అభివృద్ధిని నిర్ధారించడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యమైనది. హిమోఫిలియాతో జీవించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఎందుకంటే ఇది సరళమైన రోజువారీ పనులను కూడా కష్టతరం చేస్తుంది. అయితే వైద్య పురోగతితో జన్యు చికిత్స వంటి ఆధునిక చికిత్సలు భవిష్యత్తులో ఈ రుగ్మతను నయం చేయగలవు. సమతుల్య ఆహారం, సరైన పోషకాహారం హిమోఫిలియా ఉన్నవారు సాధారణ జీవితాన్ని గడపడానికి సహాయపడతాయి. సరైన చికిత్స, జాగ్రత్తలతో హిమోఫిలియా ఉన్నవారు సాధారణ జీవితం గడపగలరు.

-జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం



రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను కొందరు గవర్నర్లు కావాలి అని ఏళ్ళ తరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్ లో పెడుతూ కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చు మీరుతూనేఉంది. ముఖ్యంగా ‘తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్.ఎన్.రవినిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏవిధమైన నిర్ణయాలు తీసుకోకుండా తొక్కిపెడుతున్నాడు’ అని తమిళనాడుప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తన విశేషాధికారాలను ఉపయోగించి ఆ పది బిల్లులు ఆమోదంపొందినట్లుగా ఈ ఏప్రిల్ 8 నాడు స్పష్టమైన తీర్పుని వెల్లడించిన సుప్రీం కోర్టు ఇటీవల ‘రాష్ట్రపతికి సైతంనిర్దిష్ట గడువును విధించడం సంచలనం సృష్టించింది’ అని చెప్పవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్‌రవిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జె.బి. పార్దివాలా మరియుజస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రాత్మక తీర్పుని వెలువరించడం విశిష్టప్రాధాన్యతను సంతరించుకుంది.‘రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం గవర్నర్ బిల్లులను నివేదించిన రోజు నుండి మూడు నెలల్లోగా వాటిపైరాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలి అని, ఒకవేళ మూడు నెలలకు మించి ఆలస్యం అయితే ఆ జాప్యానికిగల సహేతుక కారణాలను రాష్ట్రపతి నమోదు చేసి సంబంధిత రాష్ట్రాలకు ఆ విషయాన్ని నివేదించాలి’ అనిసుప్రీం కోర్టు తీర్పుని వెలువరించడం శుభపరిణామం. రాష్ట్రపతికి ఇలా మూడు నెలల గడువు విధించడంన్యాయ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.ప్రభుత్వం ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్. ఎన్.రవి ఏ నిర్ణయం తీసుకోకుండా మూడేళ్లుగా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధం.




శాసనసభ తీర్మానించి పంపించిన బిల్లులను గవర్నర్ గరిష్టంగా నెల రోజులకు మించి పెండింగ్‌లో ఉంచరాదు. మంత్రివర్గ సిఫారసు మేరకు రాష్ట్రపతి పరిశీలనకుపంపాలని భావిస్తే నెల రోజుల్లోనే పంపాలి. ఒకవేళ మంత్రివర్గ సలహాలు, సూచనలకు విరుద్ధంగా సమ్మతిని నిలుపుదల చేయాలి అని గవర్నర్ భావిస్తే ఆ విషయాన్ని తెలుపుతూ గరిష్టంగా మూడునెలల లోపు బిల్లులను తిప్పి పంపాలి. గవర్నర్ మూడు నెలల కాలపరిమితిని మించిపోతేరాష్ట్ర ప్రభుత్వం మాండమస్ రిట్‌తో సమర్థ కోర్టునుఆశ్రయించవచ్చు. గవర్నర్ తన జాప్యానికి తగిన వివరణ ఇవ్వలేకపోతేరాష్ట్రం కోర్టుల ద్వారా బిల్లుపై త్వరిత నిర్ణయం కోరవచ్చు. పదిబిల్లుల విషయంలో గవర్నర్ ఏ రకంగానూ సదుద్దేశ్యంతో వ్యవహరించలేదు. ఆ రకంగా ఆ పది బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం ఏకపక్షం. ఈ తరుణంలో 2023 నవంబర్ 18 నాటి నుండి ఆ పది బిల్లులనుగవర్నర్ ఆమోదించినట్లుగా పరిగణించాలి’ అని ధర్మాసనం స్పష్టమైన తీర్పుని వెలువరించడం మూలంగాన్యాయం గెలిచి నిలిచింది అని చెప్పవచ్చు. తీర్పు కాపీని సుప్రీం కోర్టు వెబ్సైట్ లోను పొందుపరచగానే తమిళనాడు ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతిఆమోదం లేకుండానే పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేయడం చకచకా జరిగిపోయాయి. ఇలా గెజిట్‌నోటిఫికేషన్ ఇచ్చిన చట్టాల్లో చాలా చట్టాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్లనియామకాలకు సంబంధించినవి ఉన్నాయి. గతంలో గవర్నర్ - ఛాన్సలర్‌కు ఉన్న అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేశాయి. ఈ గెజిట్ మూలంగా ఇకపైరాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ముఖ్యమంత్రి ఛాన్సలర్ గాను వ్యవహరించనున్నారు. ఇలా గవర్నర్,రాష్ట్రపతి సంతకం లేకుండా సుప్రీంకోర్టు తీర్పుతో అమలులోకి వచ్చిన మొదటి చట్టాలుగా ఈ చట్టాలుదేశంలో సరికొత్త చరిత్రని సృష్టించడం విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకున్నాయి. ‘డి.ఎం.కె అంటే చరిత్రసృష్టించడం అని, ఇది దేశంలోని అన్ని రాష్ట్రాల విజయం’ అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌వ్యాఖ్యానించడాన్ని ‘డి.ఎం.కె ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయం’గా అభివర్ణించవచ్చు.

‘ఏ బిల్లు విషయంలోనూ గవర్నర్లకు వీటో అధికారాలు లేవు. అదే ప్రమాణాన్ని రాష్ట్రపతికివర్తింపజేయడానికి మాకు ఏవిధమైన కారణాలు కనిపించడం లేవు. రాజ్యాంగం అంతటా కన్పించే ఈప్రామాణిక సూత్రానికి రాష్ట్రపతి ఏమాత్రం మినహాయింపు కానేకాదు. అటువంటి అదుపులేని అధికారాలుఈ రెండు రాజ్యాంగ పదవుల్లో ఏ ఒక్క దానికి ఉండరాదు’ అని ధర్మాసనం తన తీర్పులో స్పష్టంగాపేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ రకంగా ‘ధర్మాసనం వ్యాఖ్యలు సమతా భావనకు ప్రతీకగానిలిచాయి’ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.‘ఒకవేళ ఏదైనా ఒక బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉంది అని రాష్ట్రపతి భావిస్తే ముందు జాగ్రత్త చర్యల్లోభాగంగా సుప్రీం కోర్టు సలహా తీసుకోవచ్చు. అలాగే గవర్నర్లు పంపే బిల్లులపై నిర్దేశిత గడువులోగారాష్ట్రపతి ఏవిధమైన చర్య తీసుకోకపోతే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టులను ఆశ్రయించి రాష్ట్రపతికి వ్యతిరేకరిట్ ఆఫ్ మాండమస్ జారీ చేయాల్సిందిగా కోరుతూ రిట్ పిటిషన్లు దాఖలు చేయవచ్చు. బిల్లులనుఎక్కువకాలం ఆమోదించకుండా పెండింగ్ లో పెడితే న్యాయ సమీక్షలో భాగంగా కోర్టులు ఆ బిల్లులనిలుపుదలకు గల కారణాలను పరిశీలించవచ్చు’ అని ధర్మాసనం చాలా స్పష్టంగా పేర్కొనడంగమనించవచ్చు. ‘రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్న బిల్లులు, రాష్ట్రపతి ఆమోదం అవసరం ఉన్న బిల్లుల విషయంలో వాటిని శాసనసభలో ప్రవేశపెట్టడానికి ముందే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలి. తద్వారా కేంద్ర - రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం తగ్గి రాబోవుఅడ్డంకులను కూడా ముందుగానే నిరోధించవచ్చు’ అని ధర్మాసనం దూరదృష్టితో వ్యవహరించడం నిజంగాప్రశంసనీయం.గవర్నర్లు బిల్లులను రాష్ట్రపతికి పంపించే విషయంలో రాష్ట్రాలకు ఉన్న శాసన అధికారాలకు ఏమాత్రంవిఘాతం కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. గవర్నర్లు రాజ్యాంగపరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప అధికారంలో ఉన్న ఏ పార్టీకి ఏవిధంగాను విధేయులుగావ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలోగవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంభించడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి ఆయా గవర్నర్లుకావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్నకానేకావు. పైగా ప్రభుత్వాలు కోర్టులకు రావలసిన అవసరం ఎంతమాత్రం ఉండదు అని నిస్సందేహంగాచెప్పవచ్చు. అందువలన ఇకనైనను ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగావ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనాఉంది. అంతిమంగా బిల్లుల ఆమోదానికి నిర్దిష్ట గడువుని విధించిన ఈ సుప్రీం కోర్టు తీర్పు ‘అన్యాయరాజకీయాలకు సమాధి కడుతూ న్యాయానికి సజీవ మలుపుగా నిలుస్తుంది’ అని చెప్పవచ్చు.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690


భక్తి

## హనుమంతుడు ఎవరు?



హిందూ సంస్కృతిలో ఇష్టదేవతారాధన ఒక ముఖ్యమైన తాత్విక భావన. ఒకరిని పూజిస్తూనే ఇతర దేవతలను ద్వేషించకుండా.. వారిని కూడా గౌరవిస్తారు. బహుశా ప్రపంచంలో మరే మతంలోను ఈ తరహా సంప్రదాయం కనిపించదు. హనుమంతుడు కూడా ఈ తరహా దేవుడే! హనుమంతుడిని మనం రాముడి పరివారంలో భాగంగా చూడవచ్చు. లేదా శివుడు, విష్ణువు మొదలైన వారిని చేరుకోవటానికి ఒక మార్గంలా కూడా భావించవచ్చు. మన పూర్వ గ్రంథాలలో హనుమంతుడిని భక్తితత్వానికి ప్రతిరూపంగా చిత్రీకరిస్తారు. హనుమంతుడు ఆడగలడు. పాడగలడు. తప్పు చేసిన వారిని శిక్షించగలడు. దుర్గా దేవిలోని శక్తి, సరస్వతి దేవిలోని విజ్ఞానం, లక్ష్మీదేవిలోని సంపదలను తన భక్తులకు ఇవ్వగలిగినవాడు హనుమంతుడే! అందువల్లనే మన దేశంలో అనేక ప్రాంతాల్లో హనుమంతుడికి గుడులు కనిపిస్తాయి.అనేక రూపాలలో...భగవంతుడు కేవలం పురుషుడే కాదని... అర్థనారీశ్వరుడని కొందరు నమ్ముతారు. ఇది మన స్థానిక సంస్కృతులలో ఒక కీలమైన అంశం. అందుకే హనుమంతుడు చత్తీసగఢ్‌లోని రత్నపూర్ జిల్లాలోని ఒక గుడిలో చీరకట్టుకొని, ముక్కుపుడక పెట్టుకొని కనిపిస్తాడు. మనకు అందుబాటులో ఉన్న గ్రంథాలను పరిశీలిస్తే - దేవుళ్లకు ఉన్న సమస్యలను కూడా తీర్చే వ్యక్తిగా హనుమంతుడు మనకు దర్శనమిస్తాడు. రామాయణంలో లక్ష్మణుడు స్పృహ తప్పిపడిపోయినప్పుడు సంజీవినిని తెచ్చి కాపాడతాడు. సీతను కనుగొనటంలో సముద్రాన్ని దాటి లంకకు చేరుకుంటాడు. ఇలా దేవుళ్లకే సాయం చేయగలిగిన వ్యక్తి మానవులకు ఎందుకు సాయం చేయలేడు? బహుశా అందుకే భారతదేశంలో కొండల్లో.. గుట్టల్లో హనుమంతుడి ఆలయాలు మనకు కనిపిస్తూ ఉంటాయి. తమకున్న సమస్యలను పరిష్కరించమని హనుమంతుడిని అందరూ కోరుకుంటూ ఉంటారు.అనేక గ్రామాల శివార్లలో హనుమంతుడి విగ్రహం కనిపిస్తూ ఉంటుంది. ఈ విగ్రహమే తమను దుష్టశక్తుల నుంచి రక్షిస్తుందని ప్రజలు నమ్ముతూ ఉంటారు.మన దేశంలో ఆదివాసీ ప్రాంతాల్లో ప్రచారంలో ఉన్న రామాయణంలో హనుమంతుడు లంకకు వెళ్లినప్పుడు ... అక్కడ ఒక పెద్ద భవనం కనిపిస్తుంది. అది రావణుడు రాజభవనం. దానిలోని రావణుడు కూర్చునే ఒక సింహాసనం ఉంటుంది. ఆ సింహనం కింద రావణుడు- శనిని, యముణ్ణి బంధించి ఉంచుతాడు. హనుమంతుడు వారిద్దరిని విడుదల చేస్తాడు. తమకు స్వేచ్ఛను కలగజేశాడు కాబట్టి వీరిద్దరూ హనుమంతుడికి రుణపడి ఉంటారు. అందుకే తీవ్రమైన ఈతి బాధలు వచ్చినప్పుడు హనుమాన్ చాలీసా చదువుకొమ్మని చెబుతారు. హనుమంతుడిని ప్రసన్నం చేసుకుంటే వీరిద్దరి అనుగ్రహం కూడా పొందవచ్చని భావిస్తారు.- లఖనవూలో మే-జూన్ నెలల మధ్య- బడా మంగల్ - అనే ఉత్సవాన్ని జరుపుతారు. లక్నోను నవాబులు పరిపాలించే కాలంలో ఒక ప్రాంతంలో ఒక పెద్ద హనుమంతుడి విగ్రహం బయటపడింది. దీనిని శుభశూచకంగా భావించిన నవాబులు ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ రోజుకు ఈ ఉత్సవం జరుగుతుంది. వేల మంది ప్రజలు హనుమంతుడి విగ్రహాన్ని దర్శించుకోవటానికి వస్తారు. వారికి స్థానిక ముస్లిములు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు.





ఎండకు చర్మం నల్లబడడం సహజం. నల్లబడిన చర్మం మీద మునుపటిలాగే మేకప్ వేసుకుంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. కాబట్టి ఇలాంటి సన్ ట్యాన్‌ను దాచడం కోసం మేక్‌పలో కొన్ని మెలకువలు అదనంగా పాటించాలి.

కలర్ కరెక్టర్: ఎండకు ముఖమంతా సమంగా నల్లబడదు. చెక్కిళ్లు, నుదురు, ముక్కు, చుబుకం...ఇలా ఉబ్బెత్తుగా ఉండే ప్రదేశాలన్నీ కళ తగ్గి, నల్లబడతాయి. కాబట్టి ఈ ప్రదేశాల్లో కలర్ కరెక్టర్ ఉపయోగించాలి. దీన్ని అద్దుకుని, చర్మంలో కలిసిపోయేలా మర్దన చేసి, ఆ తర్వాతే మేకప్ పూర్తి చేసుకోవాలి.

## నలుపును దాచేసేలాం

కన్‌సీలర్: ట్యాన్ తీవ్రతను తగ్గించడం కోసం కన్‌సీలర్‌ను కూడా వాడుకోవచ్చు. ఇందుకోసం లిక్విడ్ కన్‌సీలర్‌ను ఎంచుకుని, మచ్చల మీద అప్లై చేసుకోవాలి. అయితే ఈ కన్‌సీలర్ చర్మపు రంగు కంటే ఒకట్రెండు రెట్లు లేత రంగులో ఉండేలా చూసుకోవాలి. గులాబీ రంగు నీలం రంగుల కన్‌సీలర్లకు బదులుగా చర్మపు రంగుతో నప్పే కన్‌సీలర్‌ను వాడాలి.

ఫౌండేషన్: అప్పటికే ఎండకు నల్లబడిన చర్మాన్ని మరింత జాగ్రత్తగా కాపాడుకోవాలి. కాబట్టి మాయిశ్చరైజర్, ఎస్‌పిఎఫ్ ఉండే ఫౌండేషన్‌ను ఎంచుకోవాలి.

ట్రాన్స్‌క్యులెంట్ పౌడర్: మేకప్ చెక్కుచెదరకుండా ఉండడం కోసం ఈ పౌడర్‌ను వాడుకోవాలి. పెద్ద బ్రష్‌తో ఈ పౌడర్‌ను ముఖం మీద పలుచగా అద్దుకోవాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
బుధవారం
16 ı ఏప్రిల్ ı 2025

# సమస్యల్లో ఉన్నారని కొంతమందికి సలహాలిస్తున్నారా, ఏరికోరి ప్రాబ్లమ్స్ తెచ్చుకున్నట్లే..!



మనం కష్టాల్లో ఎవరైనా వచ్చి ఓదార్చితే ఆనందంగా అనిపిస్తుంది. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు మనకి ఏదైనా సలహాలు ఇవ్వాలనిపిస్తుంది. అది వారు పాటించినా, పాటించకపోయినా మనం ఇచ్చే సలహాని వారు రిసీవ్ చేసుకుంటే చాలనిపిస్తుంది. కానీ, కొందరికీ అలాంటి సలహాలు ఇవ్వకపోవడమే మంచిది.

తెలియని వారికి ఏదైనా విషయం చెప్పినప్పుడు, వాటిని వారు పాజిటీవ్‌గా తీసుకుంటే బాగుంటుంది. అయితే, కొంతమంది అలా చేయరు. మనం అందరికీ సలహాలు ఇవ్వడం, కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలనుకోవడం అన్నిసార్లు మంచిది కాదు. ఇదే అలవాటు కారణంగా కొన్నిసార్లు కష్టాలకి లోనవుతారు. దీని వల్ల చాలా ఇబ్బందులు వస్తాయి. మీరు ఎవరికైనా హెల్ప్ చేయాలనుకున్నప్పుడు, ఏదైనా సజెషన్స్ ఇవ్వాలనుకున్నప్పుడు వారిలో కనిపించే కొన్ని లక్షణాలను అర్థం చేసుకుని ఇవ్వాలి లేదంటే మీరే కష్టాలను కోరి మరీ తెచ్చుకున్నవారవుతారు.

మంచితనం మంచిదే.. కానీ, ఆ మంచితనాన్ని ఎప్పుడు ఎక్కడ వాడుతున్నామనేది ముఖ్యం. కొన్నిసార్లు మన మంచితనం మనకే సమస్యల్ని తీసుకొస్తుంది.

కొంత మంది పైకి మంచిగానే ఉన్నా సెల్ఫిష్‌గా ఆలోచిస్తారు. ఏదైనా మంచి జరిగితే వారికి మాత్రమే జరగాలని కోరుకుంటారు. మనకి అవసరమైన టైమ్‌లో తిరిగి సాయం చేయరు. ఇలాంటి వారికోసం మీరు మీ జ్ఞానాన్ని వృథా చేయొద్దు.

అహంకారం ఉన్నవారికి

గర్వం, అహంకారం ఉన్నవారు ఎప్పుడు కూడా పక్కవారి అభిప్రాయాలను ఆమోదించరు. వారు అనుకున్నది, వారికి తోచిందే సరైందని నమ్ముతారు. ఇలాంటి వారికి మీరు సజెషన్ ఇస్తే ఎలాంటి ఉపయోగం ఉండదు సరికదా.. కొన్నిసార్లు అవమానిస్తారు కూడా.. కాబట్టి, సైలెంట్‌గా ఉండడం మంచిది.

**కపుల్స్ మధ్యలో**

?దంపతుల మధ్య గొడవలు కామన్. అప్పుడే వారు గొడవపెట్టుకుంటారు. వెంటనే కలిసిపోతారు. ఇది తెలియని చాలా మంది అనవసరంగా మధ్యలోకి వెళ్లి చివరకు వారే తప్పు చేసినవారవుతారు. కాబట్టి, మీరు ఇలాంటిగొడవలకి వీలైనంత దూరంగా ఉండడం మంచిది. పైగా అడిగితే కానీ, సలహా ఇవ్వకపోవడం మంచిది.

చెడు అలవాట్లు

అందరికి మంచి అలవాట్లే ఉండవు. కొంతమందికి పొగతాగడం, మద్యం తీసుకోవడం లాంటివి ఉంటాయి. ఇవి మంచివి కావని మీరు వారికి సలాహాలిచ్చేలోపే వారే మిమ్మల్ని ఎగతాళి చేసే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి వారికి ఎప్పుడు కూడా మీరు అడగందే సలహాలివ్వొద్దు.

**అర్థం చేసుకోలేనివారికి**

అందరూ ఒకేలా ఉండరు. పాజిటీవ్‌గా ఆలోచించరు. మీ ఉద్దేశ్యం మంచిదే కావొచ్చు. కానీ, ఎదుటివారు దాన్ని తప్పుగా అనుకుంటారు. కొన్నిసార్లు అది పీక్స్‌లోకి వెళ్లి మరి అవమానంగా ఫీల్ అయి మీతో సరిగా ప్రవర్తించరు. అలాంటివారికి సలహాలిస్తూ మీ టైమ్ అండ్ ఎనర్జీని వేస్ట్ చేసుకోవద్దు.

# ఏం చేసినా జుట్టు రాలడం తగ్గట్లేదని బాధపడుతున్నారా

బయటికి వెళ్లినప్పుడు ఎవరైనా పొడవైన జుట్టుతో కనిపిస్తే అబ్బా ఎంత బాగుంది జడ. మన జుడ కూడా అలా ఉంటే బాగుండేది అని చాలా మందే అనుకుంటారు. కానీ, ఏం చేసినా జుట్టు కాస్తా పెరుగుతూ సన్నగా కనిపించేసరికి పిలకలా ఉన్న జుట్టుని చూసి చిన్న జుట్టైనా సరే చక్కగా ఒత్తుగా కనిపిస్తే బాగుంటుందని కట్ చేసుకుంటున్నారు. దీంతో పొడవైన, ఒత్తైన జడ ఉన్నవారు కనిపించడమే కష్టమైపోతోంది. అలాంటి వారు కొన్ని చిట్కాలతో ఒత్తైన, పొడవైన జుట్టుని పొందొచ్చు. దానికోసం ఏం చేయాలో తెలుసుకోండి.

స్కాల్ప్ మసాజ్

పొడవైన, ఒత్తైన జుట్టు చాలా మంది డ్రీమ్ అని చెప్పొచ్చు. దీనికోసం చాలా మంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తారు. అయితే, మనం రోజూ చేసే కొన్ని మార్పులతో జుట్టుని ఒత్తుగా, పొడుగ్గా పెంచుకోవచ్చు. అలాంటి వాటిలో స్కాల్ప్ ఒకటి. స్కాల్ప్ మసాజ్‌తో బ్లడ్ సర్క్యులేషన్ ఒకటి. దీని వల్ల జుట్టు పెరుగుతుంది.

ఆముదం

జుట్టుకి నూనె రాయడం చాలా ముఖ్యం. వారంలో రెండు సార్లైనా జుట్టుకి నూనె రాయండి. ఆ ఆయిల్ కూడా జుట్టుని పెంచేదిలా ఉండాలి. అలాంటి వాటిలో ఒకటి ఆముదం. ఆముదంలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జుట్టుని ఒత్తుగా పొడుగ్గా పెరిగేలా చేస్తాయి. అందుకే, పూర్వ కాలం నుంచి మన పెద్దవారు ఆముదాన్ని వాడేవారు. ఇది చూడ్డానికి చిక్కగా ఉంటుంది. కానీ, జుట్టుకి చాలా మంచిది. ఇక కొబ్బరినూనె కూడా జుట్టు, స్కాల్ప్‌కి మాయిశ్చరైజేషన్‌ని అందించి జుట్టు బ్రేక్ కాకుండా చేస్తుంది

అలోవెరా

అలోవెరా జెల్ కూడా అందాన్ని పెంచడంలో కీ రోల్ పోషిస్తుంది. దీనికోసం అలోవెరా నుంచి జెల్ తీసి నేరుగా జుట్టు, స్కాల్ప్‌కి అప్లై చేసి మసాజ్ చేయండి. దీని వల్ల కూడా జుట్టు పెరుగుతుంది. స్కాల్ప్ హెల్దీగా మారుతుంది.

మెంతులు

మెంతులు కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని వాడడం వల్ల స్కాల్ప్‌కి పోషణ అందుతుది. జుట్టు కుదుళ్లు బలంగా మారతాయి. దీనికోసం మెంతులని నానబెట్టి మిక్సీ పట్టి ఆ పేస్ట్‌ని హెయిర్‌ప్యాక్‌లా వేయండి. మిగతా హెయిర్‌ప్యాక్‌లో కూడా వీటిని కలిపి జుట్టుకి అప్లై చేయండి.

హెల్దీ ఫుడ్



మనం తీసుకునే ఫుడ్ కూడా జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కీ రోల్ పోషిస్తుంది. అందుకోసమే మంచి పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా బయోటిన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. వీటి వల్ల జుట్టులు బలంగా పెరుగుతుంది. వీటితో పాటు ప్రోటీన్ పుష్కలంగా తీసుకోండి. ఇవి ఆరోగ్యానికి ఎంత మంచివో జుట్టు ఆరోగ్యానికి కూడా అంతే మంచివి. జుట్టు బలంగా పెరగడానికి హెల్ప్ చేస్తాయి.

**స్టైలింగ్ వద్దు**

కొంతమంది జుట్టుపై రకరకాల ప్రయోగాలు చేస్తారు. హీట్ ప్రొడక్ట్స్, స్ప్రేలు, కలర్స్ వాడుతుంటారు. దీని వల్ల జుట్టు డ్యామేజ్ అవుతుంది. సరిగా పెరగదు. మధ్యలోనే తెగిపోతుంది. కాబట్టి, వీటిని ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. జుట్టుని ఆరబెట్టుకునేందుకు హెయిర్ డ్రయ్యర్స్ వాడుతారు. దీని వల్ల కూడా జుట్టు డ్యామేజ్ అయ్యే అవకాశం ఉంది. అందుకే, అలా కాకుండా జుట్టుని సహజంగా ఆరేలా చూసుకోండి.

కట్ చేయడం

జుట్టుని రెగ్యులర్‌గా ట్రిమ్ చేయడం మంచిది. దీని వల్ల చివర్లలో చిట్లిపోవడం తగ్గి జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరుగుతుంది. కాబట్టి, జుట్టుని కనీసం మూడు నుంచి 6 నెలలకి ఓ సారైనా ట్రిమ్ చేయడం మంచిది. దీని వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. గమనిక :ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు.

# వెండి పట్టీలతో ప్రయోజనాలెన్నో

పాదాలకు వెండి పట్టీలు పెట్టుకోవడం అనేది ఒక సంప్రదాయంగా వస్తోంది. ఆడపిల్లలు, యువతులు, మధ్యవయసు మహిళలు తమ పాదాల అలంకరణలో వీటికి ప్రత్యేక స్థానం ఇస్తూ ఉంటారు. కేవలం అందానికి మాత్రమే కాదు ఆరోగ్యానికి కూడా ఈ వెండి పట్టీలు దోహదం చేస్తాయి. ఆ వివరాలు తెలుసుకుందాం....

పాదాలకు వెండి పట్టీలు పెట్టుకోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. పాదాల నొప్పి, వాపులు తగ్గుతాయి. ఎముకలు బలపడతాయి. మోకాళ్ల నొప్పి, నడుం నొప్పి నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది.

వెండిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. అందుకే వెండి పట్టీలు పెట్టుకుంటే పాదాలకు ఫంగల్ ఇన్ఫెక్షన్లు రావు.

వెండి శీతల లోహం. నిత్యం వెండి పట్టీలు పెట్టుకుని ఉండడం వల్ల మహిళల్లో శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. శరీరానికి చలువదనం చేకూరుతుంది. వేసవిలో పాదాలు వేడెక్కడం, అరికాళ్లలో చెమటలు పట్టడం లాంటి సమస్యలు తగ్గుతాయి.

వెండి... శరీరంలోని విద్యుత్ చలన శక్తిని సమన్వయం చేస్తుంది. అందుకే మహిళలు తమ పాదాలకు వెండి గొలుసులు, పట్టీలు పెట్టుకోవడం వల్ల నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. దీనివల్ల శరీరంలోని హార్మోన్లు సమతౌల్యంలో పనిచేస్తాయి. రుతు సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.

రంగురంగుల రాళ్లు, మువ్వలతో విభిన్న ఆకృతుల్లో రూపొందించిన పట్టీలు పెట్టుకోవడం వల్ల మహిళలకు మానసిక ఆనందం కలుగుతుంది. అధిక బరువున్న పట్టీలు కాకుండా తేలికగా ఉన్నవాటిని ధరిస్తే నడవడానికి సౌకర్యవంతంగా ఉంటుంది. నాణ్యమైన వెండితో రూపొందించిన పట్టీలు ఎంచుకోవడం మంచిది.





# సాహసమే శ్వాసగా



ఆరు వరుసల రహదారులైనా... వంకర్లు తిరిగిన ఇరుకు రోడ్లయినా... ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో అయినా... మార్గం ఎంతటి కఠినమైనదైనా వెనకడుగు వేయరు. ఆత్మవిశ్వాసమే అండగా... సాహసమే శ్వాసగా... మోటర్ సైకిళ్లపై దేశమంతా చుట్టేస్తున్నారు ఈ మహిళలు. అందరూ కలిసి ఒక బృందంగా మారి... 'సీఆర్ఎఫ్ ఉమెన్ ఆన్ వీల్స్' పేరుతో... కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు బైక్‌లపై దూసుకుపోతున్నారు. 'ఇది మాకు ఒక అభిరుచి మాత్రమే కాదు... మహిళలు ఎందులోనూ తక్కువ కాదనీ... సంకల్పిస్తే కట్టుబాట్లు దాటి, భయాలను అధిగమించి, కలలను ఛేదించగలమనే బలమైన సందేశం ఇవ్వాలనుకున్నాం' అంటారు బృందంలో ఔత్సాహిక సభ్యురాలైన శేషారాణి.

"దూర ప్రాంతాలకు బైక్‌లపై వెళ్లడమంటే ఒకప్పుడు మగవారికే పరిమితమైన అంశం. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. మహిళలు కూడా మేము సైతం అంటున్నారు. దేశవ్యాప్తంగా ఎంతోమంది అమ్మాయిలు తమ లోపల గూడుకట్టుకొని ఉన్న తమ ఆకాంక్షను నెరవేర్చుకొంటున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ లాంటి హెవీ వెహికిల్స్‌ను ఎంతటి కఠినమైన రోడ్లమీదైనా నడపగలుగుతున్నారు. అలాంటివారందరి స్ఫూర్తితోనే కేరళలో 'సీఆర్ఎఫ్ ఉమెన్ ఆన్ వీల్స్' ఆవిర్భవించింది. 'సీఆర్ఎఫ్' అంటే 'కాలీకట్ రైడింగ్ ఫ్యామిలీ'. 2016లో ఇది ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా మహిళలు కశ్మీర్, లద్దాఖ్ తదితర ప్రాంతాలకు బైక్‌పై వెళ్లాలన్న తమ కలలను నెరవేర్చుకున్నారు. ఇందులో పద్దెనిమిదేళ్ల యువతుల నుంచి ఐదు పదులు దాటినవారు కూడా ఉన్నారు. వారిలో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. కానీ ఒకటే కల... మోటర్ సైకిల్ నడుపుతూ దేశాన్ని చుట్టేయాలని. నాకు తెలిసి ఇంతమంది మహిళా రైడర్స్ ఉన్న క్లబ్ బహుశా మాది ఒక్కటేనేమో!

**వెనక సీటు నుంచి...**

నాకు కూడా చిన్నప్పటి నుంచి తీరని కల... బైక్ నడపాలని. ఎప్పుడూ మా అన్నయ్య బైక్ మీద వెనకాల సీటులో కూర్చొనే ప్రయాణించేదాన్ని. టూర్లకు కూడా వెళుతుండేదాన్ని. 'నేనెప్పుడు డ్రైవింగ్ సీటులో కూర్చొంటానో! హ్యాండిల్ ఎప్పుడు పట్టుకొంటానో!' అని అనుకొనేదాన్ని. నేనూ నడుపుతానంటే... "ఇది నీవల్ల కాదు" అంటూ విసుక్కొనేవాడు అన్నయ్య. అలా చాలా ఏళ్లు గడిచిపోయాయి. ఉద్యోగ నిమిత్తం అన్నయ్య విదేశాలకు వెళ్లిపోయాడు. దాంతో నన్ను బైక్ మీద తిప్పేవారే లేకుండాపోయారు. అప్పుడు తెలిసింది నాకు... 'సీఆర్ఎఫ్' గురించి. వెళ్లి శిక్షణ తీసుకున్నాను. మొదట్లో మా అమ్మానాన్న వద్దంటే వద్దన్నారు. నేను వినలేదు. నచ్చజెబితే చివరకు ఒప్పుకున్నారు. ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. వెనక సీటు నుంచి డ్రైవింగ్ సీటుకు వచ్చాను.

**ఆత్మవిశ్వాసమే అండగా...**

శిక్షణ తరువాత నాపై నాకు పూర్తి నమ్మకం కలిగింది. నాలుగు నెలల్లోనే మొదటి ప్రయాణం... కాసర్‌గోడ్ నుంచి కన్యాకుమారికి. అది మూడు రోజుల పర్యటన. నా 'ఆర్ఈ క్లాసిక్ 350' మీద వెళ్లాను. ఎలాంటి రోడ్లపై ఎలా నడపాలి? ప్రమాదాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మహిళలకు ఎదురయ్యే సవాళ్లు ఏంటి?... ఇలా అనేక విషయాలు తెలుసుకోవడానికి ఆ ప్రయాణం ఒక పాఠంలా ఉపయోగపడింది. నా జీవితంలోనే అతిపెద్ద సాహస యాత్ర... బెంగళూరు నుంచి లద్దాఖ్ ట్రిప్. మొత్తం 17 రోజుల టూర్ అది. రెండు నెలల కిందట వెళ్లాం. అందరం మహిళలమే. భయంకరమైన మలుపులు, పర్వతాల అంచున సన్నని, ఏటవాలు మార్గాలు, అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు... అడుగడుగునా సవాళ్లు ఎదురవుతాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. బృందాలుగా వెళితే రైడింగ్ అనుభూతే కాదు... అందరం కలిసి ఎన్నో అనుభవాలు పంచుకోవచ్చు. నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను. డెలాయిట్‌లో పని చేస్తున్నాను. ఉద్యోగం చేస్తూనే పర్యటనల కోసం కొన్ని రోజులు కేటాయిస్తున్నాను.

**యాభై ఏళ్ల వయసులో...**

మాతోపాటు లద్దాఖ్ వచ్చిన బృందంలో సీమా వారియర్ ఒకరు. ఆమెకు ఇప్పుడు 54 ఏళ్లు. రాయల్ ఎన్‌ఫీల్డ్ లాంటి బైక్‌లు నడపాలన్నది ఆమె చిరకాల కోరిక. "నాకు స్కూటర్, కారు ఉన్నాయి. కానీ మోటర్‌సైకిల్ నేను నడపలేను అనేది నా నమ్మకం. చాలాకాలం అదే అపనమ్మకంతో బతికేశాను. మనసులో ఆ వెలితి అలాగే ఉండిపోయింది. ఆగివున్న బుల్లెట్‌లు కనిపిస్తే వాటిపై కూర్చొని ఫొటోలు దిగి సరిపెట్టుకొనేదాన్ని. అయితే కొవిడ్ లాక్‌డౌన్ నా జీవితాన్ని కొత్త మలుపు తిప్పింది. నా అభిలాష తెలుసుకొని మావారు నా యాభయ్యవ పుట్టినరోజు బహుమతిగా 'రాయల్ ఎన్‌ఫీల్డ్ మెటోర్ 350' కొని ఇచ్చారు. దానికి నేను పెట్టుకున్న ముద్దు పేరు 'పంప్కిన్'. "యాభై ఏళ్ల వయసులో అంత బరువైన బైక్‌ను నువ్వెలా నడపగలవు? పక్కన పెట్టేసేయ్" అని చాలామంది అన్నారు. నేను పట్టించుకోలేదు. చిన్న చిన్న దూరాలకు దానిపై వెళుతూ నేర్చుకున్నాను" అంటూ మా బృందంతో కలిసిన సందర్భంగా సీమా ఎంతో ఉద్వేగంగా చెప్పారు. ఆవిడే కాదు... ఇలా దేశమంతా బైక్‌పై తిరగాలని కలలుగన్న వెయ్యి మందికి పైగా మహిళలు ఇప్పుడు మా కుటుంబ సభ్యులు. వారితో కలిసి సాహస యాత్రలకు వెళ్లినప్పుడు అద్భుతమైన అనుభూతికి లోనవుతాను. ఒక మహిళగా ఇది నేను సాధించిన విజయంగా భావిస్తాను."

"ఎప్పుడూ మా అన్నయ్య బైక్ మీద వెనకాల సీటులో కూర్చొనే ప్రయాణించేదాన్ని. టూర్లకు కూడా వెళుతుండేదాన్ని. 'నేనెప్పుడు డ్రైవింగ్ సీటులో కూర్చొంటానో! హ్యాండిల్ ఎప్పుడు పట్టుకొంటానో!' అని అనుకొనేదాన్ని. నేనూ నడుపుతానంటే... "ఇది నీవల్ల కాదు" అంటూ విసుక్కొనేవాడు అన్నయ్య."

# పైనాపిల్ సబ్జా షర్బత్



వేసవి కాలంలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు సబ్జా గింజలు ఉపయోగపడతాయి. పైనాపిల్ మరియు సబ్జా గింజలతో తయారుచేసిన షర్బత్ తాగడం ఆరోగ్యానికి మంచిది.

శరీర ఉష్ణోగ్రతలను చల్లపర్చటంలో సబ్జా గింజలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వేసవిలో సబ్జా గింజల ఆధారిత షర్బత్‌లను తాగితే ఎన్నో రకాల ఉపయోగాలు ఉంటాయి. పైనాపిల్, సబ్జా గింజలతో కలిపి షర్బత్ ఎలా చేయవచ్చో తెలుసుకుందాం.

తయారీ విధానం

పైనాపిల్ పైన తొక్క తీసి చిన్న చిన్న ముక్కలుగా చేయాలి. ఈ ముక్కలను కుక్కర్‌లో వేసి రెండు కూతలు వచ్చే దాకా ఉడికించాలి. ఇలా ఉడికించటం వల్ల పైనాపిల్ మరింత రుచికరంగా తయారవుతుంది.

రెండు స్పూనుల సబ్జా గింజలను ఒక గిన్నెలో నీళ్లు పోసి నానబెట్టాలి.

ఉడికిన ముక్కలను మిక్సీలో వేసి ముద్దగా చేయాలి. ఈ ముద్ద నుంచి రసం పిండాలి.

ఈ రసంలో కొద్దిగా తేనె, మిరియాల పొడి, నిమ్మరసం వేసి కలపాలి. ఆ తర్వాత నానబెట్టిన సబ్జా గింజలను రసంలో వేసుకోవాలి.



## హజ్ పోర్టల్ పునఃప్రారంభం.. 10 వేల మంది భారత యాత్రికులకు అవకాశం

**న్యూఢిల్లీ-నవభూమి:** హజ్ పోర్టల్‌ను పునఃప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా దాదాపు 10 వేల మంది భారతీయులకు అవకాశం కల్పించనున్నారు. కంబైన్డ్ హజ్ గ్రూప్ ఆపరేటర్స్ కోసం హజ్ పోర్టల్‌ను తెరిచినట్టు కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంగళవారం వెల్లడించింది. %CHGO% ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే తన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది. పలుమార్లు హెచ్చరించినా ఇటీవల భారత్‌లోని సీహెచ్‌జీవో వారు వీసా క్యాంప్‌లు, బస, ప్రయాణ ఏర్పాట్లకు అవసరమైన కాంట్రాక్టులను పూర్తిచేయడంలో విఫలమయ్యారు.ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సౌదీ హజ్ మంత్రిత్వ శాఖతో చర్చలు జరిపింది. దాంతో ఆ శాఖ 10 వేల మందికి అవకాశం కల్పించేలా హజ్ పోర్టల్‌ను తిరిగి తెరిచేందుకు అంగీకరించింది. అంతకుముందు మినాలో ప్రైవేటు ఆపరేటర్లకు కేటాయించిన జోన్లను రద్దు చేస్తూ సౌదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. దాంతో దాదాపు 52 వేల మంది భారతీయ యాత్రికుల పరిస్థితి గందరగోళంలో పడింది.ఇక ఏటా భారత్‌కు కేటాయించిన కోటాలో 70 శాతం మందిని హజ్ కమిటీ ద్వారా, మిగిలిన 30 శాతం మందిని హజ్‌గ్రూప్ ఆర్గనైజర్స్ ద్వారా పంపిస్తారు. 2025కుగాను భారత్‌కు 1.75 లక్షల కోటాను సౌదీ కేటాయించింది. ఈ క్రమంలో గత వారం కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి చంద్రశేఖర్ కుమార్.. జెద్దాను సందర్శించి హజ్‌యాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏడాది జూన్ 4, 9 తేదీల్లో హజ్‌ను నిర్వహించవచ్చని చెబుతున్నారు. చంద్ర దర్శనం ఆధారంగా జిల్-హజ్ నెల మొదలవుతుంది. ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఇది చివరి నెల.




## రోజురోజుకు పెరుగుతున వేడి..! ఏసీ, కూలర్లకు భారీగా డిమాండ్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** వేసవిలో కన్స్యూమర్ డ్యూరబుల్ కంపెనీల అమ్మకాలు పెరుగుతున్నాయి. గతేడాది భారీగా ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో అమ్మకాలు పెరిగాయి. ఈ సంవత్సరం సైతం వేడి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. దాంతో ఈ ఏడాది ఏసీలు 30 నుంచి35 శాతం, కూలర్లు 10శాతం, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలు పది నుంచి 15శాతం వృద్ధి నమోదవుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కూడా అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.గత సంవత్సరం లాగే.. ఈ ఏడాది వేసవికాలంలో వేడిగా ఉంటుందని గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ బిజినెస్ హెడ్, ఈవీపీ కమల్ నంది తెలిపారు. ఈ క్రమంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లకు డిమాండ్ ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా.. అన్ని తరగతుల్లోనూ పెరుగుతున్నది. ఏసీ పరిశ్రమ 30 నుంచి 35శాతం, రిఫ్రిజిరేటర్లలో 10 నుంచి 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాబోయే వేసవి కాలంలో ఏసీ అమ్మకాలలో 50 నుంచి 70 శాతం వాల్యూమ్ వృద్ధిని, రిఫ్రిజిరేటర్లలో 25 నుంచి 30 శాతం వాల్యూమ్ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హైయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీశ్ పేర్కొన్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో శతలీకరణ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్నారు. వినియోగదారులు సమర్థవంతమైన, స్మార్ట్, అనుకూలమైన, అధిక నాణ్యత గల ఉత్పత్తులను డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.గత సంవత్సరంతో పోలిస్తే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 6 శాతం తగ్గిందని కమల్ నంది తెలిపారు. దిగుమతి చేసుకుంటున్న ముడి సరుకు, దేశీయ మార్కెట్ నుంచి సేకరించిన వస్తువుల ధర పెరుగుదల కారణంగా ఇన్‌పుట్ ఖర్చు పెరిగిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అన్ని కంపెనీల ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఈ సారి పరిశ్రమ ఏసీ భాగాలు, కంప్రెసర్ రవాణాలో జాప్యం జరిగే అవకాశం ఉందని.. దాని కారణంగా ఏసీ ఉత్పత్తులపై ప్రభావం పడే అవకాశం ఉందని మార్కెట్ పండితులు పేర్కొంటున్నారు.కేంద్ర ప్రభుత్వం సామానులపై పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వడం, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని సతీశ్ పేర్కొన్నారు. ముఖ్యంగా మన్నికైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఆర్‌బీఐ రెండోసారి వడ్డీ రేట్లను తగ్గించడం, ద్రవ్యోల్బణం ఒత్తిడిని తగ్గించడం డిమాండ్ పెంచేందుకు సహాయపడుతుందని కేర్ ఏజ్ రేటింగ్ చీఫ్ ఎకనామిస్ట్ రజనీ సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ డిమాండ్‌లో మందగమనం ఉందని.. వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా ఉండడం, రాబోయే సీజన్‌లో రుతుపవనాల సీజన్‌లో వర్షాపాతం సాధారణంగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

## డీజిల్‌కు తగ్గిన డిమాండ్.. మందగించిన దేశ ఆర్థికం?

### నాలుగేండ్ల కనిష్ఠానికి వినియోగపు వృద్ధి



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశీయంగా డీజిల్‌కు డిమాండ్ పెద్ద గా పెరిగిన దాఖలాలు లేవు. దేశ ఆర్థిక కార్యకలాపాల అంచనా సూచికల్లో ఒకటిగా ఉన్న డీజిల్ వినియోగం వృద్ధి.. ఏకంగా నాలుగేండ్ల కనిష్ఠానికి క్షీణించడం గమనార్హం. 2020-21 తర్వాత గడిచిన ఏడాది కాలమే డీజిల్ వినియోగం కేవలం 2 శాతం పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైనట్టు కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ) తాజాగా తెలియజేసింది. ఇది 2023-24తో పోల్చితే 4.3 శాతం, 2022-23తో చూస్తే 12.1 శాతం తక్కువ కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.దేశీయంగా చమురు వినియోగంలో డీజిల్ వాటా దాదాపు 40 శాతం. భారీ ట్రక్కులు, లారీలు.. పెద్ద పెద్ద యంత్రాలు నడిచేది ఇప్పటికీ డీజిల్‌తోనే. దీంతో డీజిల్ వినియోగంలో స్వల్ప పెరుగుదల.. దేశంలో దిగజారుతున్న తయారీ, పడిపోతున్న రవాణా కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తున్నదని మెజారిటీ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజానికి విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) వినియోగం భారత్‌లో ఏటేటా పెరుగుతూపోతున్నది. కానీ ఈవీలు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్ల విభాగానికే పరిమితమవుతున్నాయి. దీనికి తగ్గట్టు ఇప్పటికీ దేశంలో వస్తూత్పత్తులు, ఇతరత్రా రవాణాకు చిన్నవైనా.. పెద్దవైనా నాలుగింటా మూడొంతులు ఇంకా డీజిల్ ఆధారిత వాహనాలనే వాడుతున్నామని పరిశ్రమ వర్గాలు సైతం చెప్తున్నాయి. సాధారణంగా పెరుగుతున్న జనాభా, దానికి అనుగుణంగా విస్తరిస్తున్న మార్కెట్ అవసరాల దృష్ట్యా డీజిల్ వాడకం కూడా పెరగాలి. అయితే ఇందుకు భిన్నంగా వాస్తవ గణాంకాలుండటం.. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనానికి సంకేతాలేనన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

**తగ్గిన నాఫ్తా డిమాండ్**

పరిశ్రమల్లో వాడే నాఫ్తా వినియోగం కూడా గత ఆర్థిక సంవత్సరం అంతకుముందుతో పోల్చితే 4.8 దిగజారి 13.15 మిలియన్ టన్నులుగానే ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. ఫ్యూయెల్ ఆయిల్ వాడకం సైతం దాదాపు 1 శాతం క్షీణించి 6.45 మిలియన్ టన్నులుగానే ఉన్నది. అలాగే రోడ్ల నిర్మాణంలో వాడే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులుగా ఉన్నది. అయితే గత ఆర్థిక సంవత్సరం దేశీయంగా పెట్రోల్ వాడకం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులను తాకింది. ఎల్‌పీజీ డిమాండ్ కూడా 5.6 శాతం ఎగిసి 31.32 మిలియన్ టన్నులకు చేరింది. విమానాల్లో జెట్ ఇంధన వాడకం 9 శాతం ఎగబాకి 9 మిలియన్ టన్నులుగా నమోదైంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగితే, లూబ్రికెంట్స్, గ్రీజులు 12.3 శాతం ఆదరణను చూశాయి. మొత్తంగా డీజిల్ దెబ్బకు గత ఆర్థిక సంవత్సరం చమురు వినియోగ వృద్ధి కరోనా విజృంభించిన 2019-20, 2020-21ని మినహాయిస్తే దశాబ్దం కనిష్ఠానికే పతనమైనట్టు చెప్పుకోవచ్చు..

# ఫోన్‌పే యుపిఐ సర్కిల్ ద్వారా ప్రారంభించబడింది




**ది పేమెంట్ సర్కిల్‌లను సృష్టించడానికి, విశ్వసనీయ సంప్రదింపుల కోసం లావాదేవీలను ప్రామాణీకరించడానికి వినియోగదారులను అనుమతిస్తుంది**

**న్యూఢిల్లీ-నవభూమి:** PhonePe, ఈరోజు వారి యాప్‌లో యుపిఐ సర్కిల్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, దాని వినియోగదారులు సర్కిల్‌ని సృష్టించడానికి, వారి కుటుంబం, స్నేహితులు లేదా విశ్వసనీయ సంప్రదింపుల తరఫున పేమెంట్లు చేయడానికి అనుమతిస్తుంది. యుపిఐ సర్కిల్ లింక్ చేయబడిన బ్యాంక్ అకౌంట్ అవసరం లేకుండా వారి స్వంత యుపిఐ ఐడిని రూపొందించడానికి డిపెండెంట్‌లను అనుమతిస్తుంది, డిజిటల్ ఆర్థిక సేవలకు పరిమిత యాక్సెస్ ఉన్నవారికి సురక్షితమైన ఆన్‌లైన్ పేమెంట్ పరిష్కారాలను అందిస్తుంది. ఫోన్‌పేలో యుపిఐ సర్కిల్‌తో, యుపిఐఖాతాదారు (ప్రాథమిక వినియోగదారు), యుపిఐ ఐడి లేదా QR కోడ్‌ని ఉపయోగించి వారి కుటుంబం/విశ్వసనీయ వ్యక్తులను (ద్వితీయ వినియోగదారు) వారి సర్కిల్‌కు చేర్చవచ్చు, వారికి ఎక్కడి నుండైనా పేమెంట్లను సజావుగా ఆమోదించవచ్చు. పేమెంట్ అభ్యర్థనలను సమీక్షించడం, ద్వితీయ వినియోగదారు ఖర్చులను ట్రాక్ చేయడం, ప్రతి సర్కిల్ లోపల వివరణాత్మక పేమెంట్ రికార్డులకు సురక్షితమైన యాక్సెస్ పొందడం, అవసరమైన విధంగా వారి యుపిఐసర్కిల్ నుండి యాక్సెస్ తొలగించడం వంటి వాటితో సహా ప్రాథమిక వినియోగదారు వినియోగంపై పూర్తి నియంత్రణను కలిగి ఉంటారు. ఫీచర్ యొక్క మెరుగైన భద్రతా ప్రోటోకాల్స్, ఫోన్‌పే యాప్‌తో అంతరాయం లేని ఇంటిగ్రేషన్ ద్వితీయ వినియోగదారులందరికీ సురక్షితమైన, విశ్వసనీయమైన, సమ్మిళిత పేమెంట్ అనుభవాన్ని నిర్ధారిస్తుంది, అంతిమంగా ఫోన్‌పే వినియోగదారులు, వారి విశ్వసనీయ కనెక్షన్ల కోసం రోజువారీ లావాదేవీలను సులభతరం చేస్తుంది. ఫీచర్ లాంచ్‌పై ఫోన్‌పే కన్స్యూమర్ పేమెంట్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సోనికా చంద్ర మాట్లాడుతూ, యుపిఐ సర్కిల్ తక్కువ బ్యాంకులు ఉన్నవారికి, పర్యావరణ వ్యవస్థకు కొత్తగా వచ్చిన వారికి డిజిటల్ పేమెంట్ల సౌలభ్యం, సౌకర్యాన్ని విస్తరించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది వారి కళాశాల పిల్లలకు ఖర్చులను అందించే తల్లిదండ్రులు కావచ్చు, డిజిటల్ పేమెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండే వృద్ధ తల్లిదండ్రుల తరఫున పేమెంట్లకు అధికారం ఇవ్వవచ్చు లేదా ఇంటి పనులను అప్పగించవలసిన బిజీగా ఉన్న వ్యక్తులు కావచ్చు. యుపిఐ సర్కిల్‌ని ఫోన్‌పే యాప్‌లోకి విలీనం చేయడం డిజిటల్ పేమెంట్లను ప్రజాస్వామ్యం చేయడం, ఆర్థిక సేవలను అందరికీ అందుబాటులో ఉంచడం అనే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది. యుపిఐ స్టాక్ ఆఫర్‌కి ఈ వినూత్న జోడింపు భాగస్వామ్య ఖర్చులను సులభతరం చేస్తుంది, వినియోగదారులు వారి ఆర్థిక పరస్పర చర్యలను క్రమబద్ధీకరించే విశ్వసనీయ పేమెంట్ సర్కిల్‌లను సృష్టించడానికి వారికి అధికారం ఇస్తుంది. ఇది భారతదేశం అంతటా యుపిఐ స్వీకరణను మరింత వేగవంతం చేస్తుందని మేము విశ్వసిస్తున్నాము.

## ప్రతి గ్రామంలో వెలుగు (హర్ గావ్ రోషన్) కార్పొరేట్ సామాజిక బాధ్యత



**ప్రాజెక్ట్‌లో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్‌లోని 300కి పైగా గిరిజన గ్రామాలలో సిగ్నిఫై వెలుగులు నింపుతోంది**

**కతర్నియా ఘాట్ వన్యప్రాణుల విభాగంలో 5000కి పైగా ఎల్ఈడీ, సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసింది**


**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రతి గ్రామంలో వెలుగు (హర్ గావ్ రోషన్) కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రాజెక్ట్ కాంతి శక్తిని ఉపయోగించి మానవ-వన్యప్రాణుల సంఘర్షణ ప్రభావిత అటవీ ప్రాంతాలలో భద్రతను పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలను మెరుగుపర చడంపై దృష్టి సారించి, భారతదేశంలోని ఆకాంక్షాత్మక జిల్లాల్లో ఒకటిగా బహ్రైచ్ గుర్తింపుదక్కించుకుంది. శక్తి-సమర్థవంతమైన లైట్లను ఏర్పాటు చేయడంతో మానవ-వన్యప్రాణుల సంఘర్షణను తగ్గించింది. స్థానిక గ్రామస్తులు చీకటి పడిన తర్వాత స్వేచ్ఛగా, సురక్షితంగా తిరిగేందుకు వీలు కల్పించింది. జీవనోపాధి కార్యకలాపాలకు అవకాశాలను, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో చదువుకునే పిల్లలకు విద్యకు మెరుగైన అందుబాటును కూడా విస్తరించింది. స్థిరమైన లైటింగ్ పరిష్కారాలతో సముదాయాలను శక్తివంతం చేయడం ద్వారా, ఈ ప్రయత్నం ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేసింది. ఇక్కడ గ్రామీణ ఉత్తరప్రదేశ్ నడిబొడ్డున భద్రత, అవకాశం మరియు పురోగతి ఉజ్వలంగా ప్రకాశిస్తోంది. స్థానిక FINISH సొసైటీ భాగస్వామ్యంతో జారీ చేసిన ఈ ప్రాజెక్ట్ 300 అటవీ గ్రామాల విస్తారమైన నెట్‌వర్క్‌లో 5000 కన్నా ఎక్కువ అధిక-నాణ్యత ఎల్ఈడీ, సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసింది. ఇటీవల ప్రారంభించిన కార్యక్రమంలో బహ్రైచ్‌లోని కతర్నియా ఘాట్ వైల్డ్‌లైఫ్ డివిజన్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ బి.శివ్ శంకర్ పాల్గొన్నారు. ఇదే సందర్భంలో అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణపై నినాదాలతో కూడిన క్యాలెండర్‌ను కూడా ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. గ్రేటర్ ఇండియాలోని ప్రభుత్వ వ్యవహారాలు మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం- సిగ్నిఫై మార్కెటింగ్, స్ట్రాటజీ విభాగాధిపతి నిఖిల్ గుప్తా ఈ ప్రాజెక్ట్ గురించి తన ఆలోచనలను పంచుకుంటూ, "సిగ్నిఫైలో, జీవితాలను ఉద్ధరించేందుకు కాంతి పరివర్తన శక్తిని మేము విశ్వసిస్తాము. ఈ ప్రయత్నం ద్వారా, మేము కొన్ని మారుమూల గ్రామాలలో సురక్షితమైన, మరింత రక్షణాత్మక వాతావరణాల్ని సృష్టిస్తున్నాము. సామాజిక ప్రభావం కోసం లైటింగ్ టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో మా అంకితభావాన్ని ఈ ప్రయత్నం ప్రతిబింబిస్తుంది. ఈ స్థితిస్థాపక సమాజాల పునరుద్ధరణకు మద్దతు ఇవ్వడంలో అటవీ శాఖ, FINISH సొసైటీతో సహకరించడం మాకు గౌరవంగా ఉంది" అని వివరించారు.అటవీ శాఖ మరియు స్థానిక సంఘాల చురుకైన మద్దతుతో ఈ ప్రయత్నం సాకారమైంది. లైటింగ్ ద్వారా గ్రామీణ సాధికారత ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి వివిధ భాగస్వాములను ఒకచోట చేర్చింది.

## ఇక అక్కడ బంగారం వ్యాపారం చేయలేరు..! మే ఒకటి నుంచి నిషేధం అమలులోకి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆఫ్రికా దేశమైన ఘనా కీలక నిర్ణయం తీసుకున్నది. ఆ దేశంలో విదేశీయులు బంగారం వ్యాపారం చేయకుండా నిషేధం విధించింది. ఇకపై దేశంలో విదేశీలు తవ్విన బంగారాన్ని కొనుగోలు చేయడం లేదంటే.. విక్రయించడం చేయలేరు. ఈ కొత్త రూల్ మే ఒకటి నుంచి అమలులోకి రానున్నట్లు ఘనా గోల్డ్ బోర్డ్ సోమవారం ప్రకటించింది. ఇకపై ఎవరైనా బంగారం వ్యాపారం చేయాలనుకుంటే కొత్తగా ఏర్పడిన ఘనా గోల్డ్ బోర్డ్ నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో ప్రెషియస్ మినరల్స్ మార్కెటింగ్ కంపెనీ నుంచి లైసెన్స్ పొందడం ద్వారా బంగారం వ్యాపారం చేసిన కంపెనీల లైసెన్స్‌లు ఇకపై చెల్లవని స్పష్టం చేసింది.ఇక నుంచి తమ దేశంలో గోల్డ్‌బాడ్ మాత్రమే బంగారాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పింది. చట్టం ప్రకారం.. ఇప్పుడు ఘనా గోల్డ్‌బోర్డ్ మాత్రమే లైసెన్స్ పొందిన చిన్న తరహా మైనర్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేస్తుందని ప్రకటనలో తెలిపింది. బోర్డు బంగారం విలువను లెక్కగట్టి ఎగుమతి చేయనున్నది. గోల్డ్‌బాడ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వ్యాపారం చేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. గతంలో ఎగుమతి లైసెన్సులు కలిగిన స్థానిక, విదేశీ కంపెనీలు ఘనా గని కార్మికుల నుంచి బంగారాన్ని కొనుగోలు చేసి విదేశాలకు పంపేందుకు అవకాశం ఉండేది. కానీ, కొత్త రూల్స్ ప్రకారం అలా చేయడం కుదరు. పార్లమెంట్ మార్చి 29న ఘనా గోల్డ్ బోర్డ్ బిల్లును ఆమోదించింది.అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా ఏప్రిల్ 2న సంతకం చేయడంతో చట్టంగా మారింది. ఇది బంగారం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సహాయపడనున్నది. ఈ నిర్ణయంతో ఘనా విదేశీ మారక నిల్వలు పెరుగుతాయని గోల్డ్ బోర్డ్ ప్రతినిధి ప్రిన్స్ క్వామే మింకా పేర్కొన్నారు. బంగారం అక్రమ రవాణాను ఎదుర్కోవడంల సహాయపడుతుందన్నారు. కొత్త బోర్డు ఘనా బంగారం వ్యాపారం చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక మంత్రి డాక్టర్ కాస్టియల్ అటో ఫోర్సన్ తెలిపారు. బంగారం వెలికితీత, శుద్ధి చేయడం, విలువను పెంచడం, బంగారం విక్రయించడంలో బోర్డు పాత్ర ఉంటుందన్నారు. 'గెలామ్సే' పేరుతో పిలిచే అక్రమ మైనింగా ఘనాలో పెద్ద సమస్య.గత సంవత్సరం ఘనా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఇది ప్రముఖ పాత్ర పోషించింది. ఈ సమస్య కారణంగా గత ప్రభుత్వం చాలా వ్యతిరేకతతో పాటు విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక ఘనా ఘనా ప్రపంచంలో అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే. ఈ దేశాల జాబితాలో ఆరోస్థానంలో ఉంది. కానీ, ఇటీవల అక్రమ మైనింగ్ వేగంగా పెరిగింది. దాంతో నదులు, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలిగింది. ఆర్థిక పరిమితుల కారణంగా ఉపాధి కోసం ప్రజలు అక్రమ మైనింగ్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్ని ఆపేందుకు ప్రభుత్వం కొత్తగా ఘనా గోల్డ్ బోర్డ్‌ని తీసుకువచ్చింది.

## విశాఖపట్నంలో 99 పైసలకే 21 ఎకరాల భూమి..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు 21.16 ఎకరాల భూమిని కేవలం 99 పైసలకు కేటాయించింది. ఈ నిర్ణయం ద్వారా విశాఖ పట్నాన్ని ఒక ప్రధాన ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టీసీఎస్ రాకతో వేలాది ఉద్యోగాలు రానున్నా యి. విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్‌గా మార నుంది. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు సంబంధించి.. ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలో టీసీఎస్‌కు ఏకంగా 21.16 ఎకరాల భూమిని నామమాత్రపు ధర, అంటే కేవలం 99 పైసలకే కేటాయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కేబినెట్ భేటీలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్‌లో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టాటా మోటార్స్‌కు 99 పైసలకే భూమిని కేటాయించిన విధానాన్నే చంద్రబాబు సర్కార్ అనుసరించినట్లు తెలుస్తోంది. అప్పట్లో మోదీ తీసుకున్న నిర్ణయం గుజరాత్‌లో ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి దోహదపడింది. ఇప్పుడు ఏపీ సర్కార్ చర్య విశాఖపట్నాన్ని ఒక ప్రధాన ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని చాటుతోంది.టీసీఎస్ రాకతో విశాఖపట్నంలో ఐటీ విప్లవం మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా టీసీఎస్ దాదాపు రూ. 1,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, తద్వారా సుమారు 10,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. శాఖ మంత్రి నారా లోకేష్.. గత అక్టోబర్‌లో ముంబైలో టీసీఎస్ ఉన్నతాధికారులతో సమావేశమై విశాఖపట్నంలో కార్యకలాపాలు ప్రారంభించాలని ఆహ్వానించారు. దీనికి కొనసాగింపుగా ఈ కేటాయింపు జరిగింది. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో ఐటీ రంగంలో కనీసం 5 లక్షల ఉద్యోగాలను సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.టీసీఎస్ విశాఖపట్నంలో 90 రోజుల్లో అద్దె భవనం నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుంది. అయితే, అత్యాధునిక శాశ్వత ప్రాంగణం నిర్మాణం పూర్తి కావడానికి 2 నుంచి 3 సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. ఈ ప్రాంగణంలో 10,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా.ప్రభుత్వం ఇతర టెక్ కంపెనీలతో కూడా చర్చలు జరుపుతోంది. విశాఖపట్నాన్ని దేశంలోనే ఒక ప్రధాన టెక్నాలజీ డెస్టినేషన్‌గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. కేవలం 99 పైసలకే భూమిని కేటాయించడం ద్వారా, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంకేతాలు పంపుతోంది. అంటే.. పరిశ్రమలకు అనుకూలమైన విధానా లను అనుసరించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉందని తెలియజేయడానికి ఈ

## సిప్‌తో కాసుల పంట.. ఒకేసారి రూ. 90 లక్షలు వచ్చాయ్


**న్యూఢిల్లీ-నవభూమి:** డబ్బులు పెంచుకోవాలనే ఆలోచన ఎవరికి ఉండదు చెప్పండి? ముఖ్యంగా మీరు క్రమం తప్పకుండా ఒక చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెడుతూ పోతే, కాలక్రమేణా అది ఊహించని విధంగా పెద్ద మొత్తంగా మారే అవకాశం ఉంది. మ్యూచువల్ ఫండ్లలోనే ఇలా ఎక్కువగా జరుగు తుందని నిపుణులు చెబుతుంటారు. సరిగ్గా అలాంటి అద్భుతాన్నే క్వాంట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ నిరూపించింది. 2007లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి.. ఎవరైనా ప్రతి నెలా కేవలం రూ. 10,000 చొప్పున సిప్ (సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ద్వారా పెట్టుబడి పెట్టి ఉంటే, వారి పెట్టుబడి ఇప్పుడు ఏకంగా రూ. 90 లక్షలకు చేరుకుని ఉండేది. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, వాస్తవం. ఎలాగో తెలుసు కుందాం రండి.దీర్ఘకాలికంగా సంపదను సృష్టిం చాలనుకునే వారికి క్రమం తప్పని పెట్టుబడి ఒక అద్భుతం లాంటిది. చాలామంది పెట్టుబడ దారులు ఏదైనా మ్యూచువల్ ఫండ్ పథకాన్ని ఎంచుకునే ముందు దాని గత పనితీరును పరిశీలిస్తారు. ఇది భవిష్యత్తులో ఆ పథకం ఎలా రాణించగలదనే ఒక అంచనాను ఇస్తుంది. ఉదాహరణకు, గతంలో పెద్దగా రాణించని ఒక ఈక్విటీ పథకానికి భవిష్యత్తులో మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. క్వాంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ఒక సెక్టోరల్ ఫండ్. ఇది సెప్టెంబర్ 20, 2007న ప్రారంభమైంది. ప్రస్తుతం దీని నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ రూ.3,158 కోట్లు. నిఫ్టీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ TRI ఈ పథకం పనితీరుకు కొలమానంగా ఉంది. L&T, RIL, టాటా పవర్ వంటి ప్రముఖ కంపెనీల స్టాక్స్ ఇందులో ఉన్నాయి. ఈ ఫండ్‌ను సందీప్ టండన్, అంకిత్ పాండే, సమీర్ కాటేతో సహా పలువురు అనుభవజ్ఞులైన ఫండ్ మేనేజర్‌లు నిర్వహిస్తున్నారు.గత ఏడాది వ్యవధిలో చూస్తే నెలకు రూ. 10 వేల సిప్ చేస్తే స్వల్పంగా నష్టాలు వచ్చాయి. స్టాక్ మార్కెట్ ఈ సమయంలో ఒడుదొడుకుల్ని ఎదుర్కోవడం కారణం కావొచ్చు. ఇంకా మూడేళ్లలో చూస్తే 15 శాతానికిపైగా లాభాలు వచ్చాయి. ఇక్కడ రూ. 4.52 లక్షలు వచ్చాయి. ఐదేళ్లలో అయితే రూ. 10 వేల సిప్‌తో రూ. 11.78 లక్షలు వచ్చాయి. ఏడేళ్లలో ఇది రూ. 21 లక్షలకు పెరిగింది. ఇలాగే ప్రారంభం నుంచి అంటే 18 ఏళ్లలో రూ. 90లక్షలకుపైగా అందింది.ఈ గణాంకాలు దీర్ఘకాలిక పెట్టుబడి పవర్‌ను స్పష్టంగా చూపిస్తున్నాయి. 18 సంవత్సరాల కాలంలో మీ పెట్టుబడిపై రూ. 90 లక్షల భారీ మొత్తం వచ్చింది. ఇదే చక్రవడ్డీ చేసే అద్భుతం. ఇంకా ఇక్కడే క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే ఎలా ఉంటుందో నిరూపిస్తుంది.

## స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. 76వేలు దాటిన సెన్సెక్స్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలు.. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. తాజాగా ట్రంప్ సుంకాల అమలను మూడు నెలలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో మార్కెట్లలో సందడి కనిపించింది. దాదాపు మూడురోజుల తర్వాత మంగళవారం మార్కెట్లు మొదటి నుంచి చివరకు వరకు లాభాల్లో ట్రేడయ్యాయి. చాలారోజుల తర్వాత సెన్సెక్స్ మళ్లీ 76వేల మార్కుని దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,157.26 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది.మార్కెట్ మొదలైన ప్రారంభమైన కొద్దిసేపట్లోనే సెన్సెక్స్ దాదాపు 1600 వరకు పెరిగింది. ఇంట్రాడేలో 76,435.07 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,907.63 పాయింట్ల వరకు చేరింది. చివరకు 1,577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 500 పాయింట్లు పెరిగి 23,328.55 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి మూడు శాతం పెరిగాయి. రియల్టీ ఇండెక్స్ ఐదుశాతానికిపైగా పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ నిఫ్టీలో భారీగా లాభాలను ఆర్జించగా.. హెచ్‌యూఎల్, ఐటీసీ నష్టపోయాయి.

## అద్భుతమైన ప్లాన్.. 4 ఏళ్లు డబ్బులు కడితే.. రూ. కోటి మీదే..



**న్యూఢిల్లీ-నవభూమి:** కస్టమర్లను ఆకర్షించడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ) కొత్త కొత్త ప్లాన్లు అందుబాటులోకి తెస్తోంది. తాజాగా, నెలకు లక్షలు సంపాదించే వారికోసం 'జీవన్ శిరోమణి' పేరిట ఓ అద్భుతమైన ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌లో చేరే వారు రెండు రకాల లబ్ధి పొందొచ్చు. ప్లాన్‌లో పెట్టే మొత్తం ప్రీమియం ఇన్సురెన్స్‌గా.. ఇన్వెస్టిమెంట్‌గా కూడా మారుతుంది. నాలుగేళ్ల పాటు మీరు ప్రీమియం కడితే తక్కువలో తక్కువ కోటి రూపాయల లాభం పొందొచ్చు. తాము పెట్టే పెట్టుబడి సేఫ్‌గా ఉండటంతో పాటు అధిక మొత్తం రాబడి కోరుకునే వారు ఈ ప్లాన్‌లో చేరవచ్చు. ఈ ప్లాన్‌లో చేరి నెలకు 94,000 రూపాయల చొప్పున 4 ఏళ్ల పాటు ప్రీమియం కడితే.. మినిమం కోటి రూపాయలు వస్తుంది.

పాలసీ వివరాలు..నెలకు 94 వేల రూపాయల చొప్పున 4 సంవత్సరాలు ప్రీమియం కట్టాల్సి ఉంటుంది. తీసుకున్న పాలసీ గడువును బట్టి కోటి లేదా అంతకంటే ఎక్కువ మొత్తాలను రాబడిగా పొందొచ్చు. 18 సంవత్సరాలు ఉన్న వారు ఈ పాలసీలో చేరవచ్చు. ఇందులో మొత్తం నాలుగు రకాల టర్మ్ పాలసీలు ఉన్నాయి. 14,16,18,20 సంవత్సరాల పాలసీలు అందుబాటులో ఉన్నాయి. 14 ఏళ్ల పాలసీ తీసుకునే వాళ్ల వయసు 55 సంవత్సరాల వరకు ఉండొచ్చు. 16 ఏళ్ల పాలసీ తీసుకునే వారి వయసు 51 సంవత్సరాల వరకు ఉండొచ్చు. 18 ఏళ్ల పాలసీ తీసుకునే వారి వయసు 48 సంవత్సరాల వరకు ఉండొచ్చు. 20 ఏళ్ల పాలసీ తీసుకునే వారి వయసు 45 సంవత్సరాల వరకు ఉండొచ్చు. ప్రీమియంను నాలుగు పద్ధతుల్లో చెల్లించవచ్చు. నెల, 3 నెలలు, 6 నెలలు, సంవత్సరం..మన వెసలుబాటును బట్టి కట్టుకోవచ్చు.

మనీ బ్యాక్ ప్లాన్..ఈ పాలసీ మనీ బ్యాక్ ప్లాన్‌లాగా ఉపయోగపడుతుంది. ప్లాన్ మెచ్యూరిటీ కంటే ముందే కొంత మొత్తాన్ని మనీ బ్యాక్ పొందొచ్చు. మిగిలిన మొత్తం మెచ్యూరిటీ తర్వాత వస్తుంది. బోనస్‌తో కలిపి మిగిలిన మొత్తాన్ని ఇస్తారు.



## స్కూల్ ఫీజుల పెంపుపై ఢిల్లీ సీఎం ఆగ్రహం.. పాఠశాలల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామంటూ వార్నింగ్



**న్యూఢిల్లీ-నవభూమి:** పాఠశాలల్లో ఏకపక్షంగా ఫీజుల పెంపుపై ఢిల్లీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. స్కూల్ ఫీజులు పెంపును ఏ మాత్రం సహించేది లేదని సీఎం రేఖా గుప్తా హెచ్చరించారు. పాఠశాలల్లో ఫీజుల పెంపును నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. వారి ఆందోళన నేపథ్యంలో మోడల్ టౌన్ లోని క్వీన్ మేరీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను వేధింపులకు గురి చేసింది. అంతేకాదు పాఠశాల నుంచి బహిష్కరించింది. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సీఎం రేఖా గుప్తా తీవ్రంగా స్పందించారు. పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజులు పెంచడం, విద్యార్థులు, తల్లిదండ్రులను వేధించడం వంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. అలా చేస్తే పాఠశాల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. 'ఫీజుల పెంపు విషయంలో పాఠశాల యాజమాన్యాలు కొన్ని నియమ, నిబంధనలు పాటించాలి. అసాధారణంగా ఫీజులు పెంచరాదు. విద్యార్థులను వేధించకూడదు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు. ఫిర్యాదులు అందిన పాఠశాలలకు నోటీసులు పంపుతాం. ఆయా పాఠశాలల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తాం' అని సీఎం రేఖా గుప్తా తీవ్రంగా హెచ్చరించారు. పిల్లల హక్కులను కాపాడటానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏ విధమైన దోపిడీ, అన్యాయాలు, అక్రమాలను జీరో టాలరెన్స్ విధానంతో పరిష్కరిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి బిడ్డకు న్యాయం, గౌరవం, న్యాయమైన విద్య లభించాలని అన్నారు.

## ఆ బాలికకు అన్నీ తెలిసే చేసింది..: పోక్సో కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు




**న్యూఢిల్లీ-నవభూమి:** పోక్సో కేసు విషయంలో బాంబే హైకోర్టు సంచలన కామెంట్లు చేసింది. ముఖ్యంగా అత్యాచారానికి గురైన బాధితురాలికి అంతా తెలుసని, కావాలనే ఆమె బాలుడితో వెళ్లినట్లు తెలిపింది. ఆమె చేసే పని పట్ల ఆమెకు పూర్తి అవగాహన ఉందని వివరించింది. అయితే ఈ విషయం తెలిసినప్పటికీ ఆమె తల్లిదండ్రులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పు పట్టింది. అక్కడితే ఆగకుండా ఈ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి బెయిల్ మంజూరు చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. ముంబయికి చెందిన 15 ఏళ్ల బాలిక 2020వ సంవత్సరం ఆగస్టు నెలలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. అయితే అప్పటికే ఆమె ప్రేమ పేరుతో ఓ యువకుడితో మాట్లాడడం గమనించిన తల్లిదండ్రులు నవీ ముంబయిలోని అతడి ఇంటికి వెళ్లి చూశారు. అక్కడ ఆమె కనిపించకపోయే సరికి సదరు యువకుడికి ఫోన్ చేసి ఆరా తీశారు. తన వద్ద బాలిక లేదని చెప్పగా.. మరింతగా వెతికారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తండ్రికి ఫోన్ చేసి తాను ఆ యువకుడితోనే ఉన్నట్లు చెప్పింది. అయితే ప్రస్తుతం నవీ ముంబయిలోనే లేమని, ఉత్తర ప్రదేశ్‌లోని యువకుడి గ్రామంలో ఉన్నట్లు వివరించింది. దీంతో తల్లిదండ్రులు అక్కడితో విషయాన్ని వదిలేశారు. అయితే 10 నెలల తర్వాత మళ్లీ బాలిక తండ్రికి ఫోన్ చేసి తాను గర్భం దాల్చినట్లు వివరించింది. అలాగే సదరు యువకుడు తనను పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకోవడం లేదని పేర్కొంది. దీంతో బాలిక అభ్యర్థన మేరకు తల్లలిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. 2019 నుంచే బాలికకు అతడితో పరిచయం ఉందని.. అతడు ప్రేమిస్తున్నానంటూ వెంట పడగా తనకు కూడా నచ్చి ఓకే చెప్పినట్లు వివరించింది. అయితే తమ బంధం తల్లిదండ్రులకు నచ్చక పోవడంతో.. 2020లో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వివరించింది. అయితే అదే ఏడాది యువకుడు తనను శారీరకంగా లొంగదీసుకున్నాడని.. ఆ తర్వాత ఆయన స్వగ్రామానికి తీసుకెళ్లి అక్కడే ఉంచున్నట్లు బాలిక ఫిర్యాదులో వెల్లడించింది. ఈక్రమంలోనే తాను గర్భం దాల్చానని.. కానీ ఇప్పుడు యువకుడు తనను పెళ్లి చేసుకోవడం లేదని పోలీసులకు చెప్పింది. దీంతో పోలీసులు యువకుడిపై పోక్సో కేసు పెట్టి అతడిని అరెస్ట్ చేశారు. చాలా రోజులుగా జైల్లోనే ఉంటున్నాడు. అయితే తాజాగా యువకుడు బెయిల్ మంజూరు చేయాలంటూ బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈక్రమంలోనే నేడు న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే ఇదంతా జరిగిన సమయంలో బాలిక మైనర్ అని, ఆమె అంగీకారంతో అసలు ఏమాత్రం పని లేదంటూ ఆమె తరఫు న్యాయవాది వాదించారు. బెయిల్ మంజూరు చేయొద్దని కోర్టును కోరారు. ఇరువైపులా వాదనలు విన్న బాంబే హైకోర్టు.. బాలిక ఇష్టంతోనే యువకుడితో వెళ్లినట్లు ఆమె ఇచ్చిన వాంగ్మూలం చూస్తుంటేనే తెలుస్తుందని చెప్పింది. ఆమె ఏం చేస్తుందో ఆమెకు పూర్తి అవగాహన ఉందని పేర్కొంది. 10 నెలలు బాలిక అతడితోనే కలిసుందని.. 18 ఏళ్ల వయసులోపే అయినా బాలిక చర్యలు, నిర్ణయాలపై చాలా స్పష్టంగా కనిపిస్తుందని చెప్పింది. అయితే బాలిక గ్రామంలో ఉన్నట్లు సమాచారం ఇచ్చినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులను తప్పుపట్టింది. అలాగే ఈ కేసులో నిందితుడిగా ఉన్న యువకుడికి బెయిల్ మంజూరు చేసింది.

## సీఎంకు ఎదురుదెబ్బ.. లోకాయుక్త పోలీసుల విచారణ కొనసాగింపు



**బెంగళూరు-నవభూమి:** మైసూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ కేసు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ను వెంటాడుతోంది. ఈ కేసులో ఆయనకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. 'ముడా' కేసులో విచారణను కొనసాగించేందుకు లోకాయుక్త పోలీసులకు బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు మంగళవారంనాడు అనుమతించింది. కర్ణాటక లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన 'బి రిపోర్ట్'తో విభేదిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది. ముడా భూముల కేటాయింపులో సిద్ధరామయ్య ఎలాంటి తప్పు చేయలేదని కర్ణాటక లోకాయుక్త పోలీసులు ఇటీవల క్లీన్‌చిట్ ఇచ్చారు. అయితే దీనిని ఈడీ, హక్కుల కార్యకర్త స్నేహమయి కృష్ణ సవాలు చేశారు. మరింత లోతుగా దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. దీనిపై న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ విచారణ చేపట్టారు. లోకాయుక్త పోలీసులు పూర్తి దర్యాప్తు నివేదిక సమర్పించిన తర్వాతే 'బి రిపోర్ట్'పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేస్తూ, తదుపరి విచారణను మే 7న తేదీకి వాయిదా వేశారు. దీనికి ముందు, సిద్ధరామయ్య, మరో ముగ్గురిపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి మైసూరు డివిజన్ లోకాయుక్త పోలీసులు ప్రాథమిక నివేదకను సమర్పించారు. అయితే విచారణ కేవలం నలుగురు వ్యక్తులకే పరిమితం కాదని, ఇందులో ప్రమేయమున్న అందరికీ దర్యాప్తు జరపాలని, సమగ్ర నివేదిక సమర్పించాలని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

**సిద్ధరామయ్య ఫ్యామిలీకి క్లీన్‌చిట్**

ముడా కేసులో సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, ఇతరుల ప్రమేయం ఉందనడానికి ఎలాంటి సాక్ష్యాలు లేవని గత ఫిబ్రవరిలో లోకాయుక్త పోలీసులు తెలిపారు. ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, భూమి యజమాని దేవరాజు నిందితులుగా ఉన్నారు. అయితే, ఈ కేసులో కొన్ని కీలక కోణాల్లో విచారణ జరగలేదని ఈడీ, స్నేహమయి కృష్ణ వాదించారు.

## రాములోరి ఆలయానికి బెదిరింపు.. భారీగా భద్రత పెంచిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ-నవభూమి:** అయోధ్యలోని రామాలయానికి వచ్చిన బాంబు బెదిరింపు, దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనతో ఆలయ ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. భక్తులు, సందర్శకులు ఆందోళనలో పడిపోయారు. సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ బెదిరింపు తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి రాముడి ఆలయ ట్రస్ట్‌కు పంపిన లేఖ ద్వారా వెలుగులోకి వచ్చింది. సోమవారం రాత్రి, రామ జన్మభూమి ట్రస్ట్‌కు వచ్చిన ఈ బెదిరింపు మెయిల్, ఆలయ భద్రతను పెంచాలని సూచించింది.

## ట్రాప్ చేయబోయిన స్కామర్‌ను తెలివితో దెబ్బ కొట్టిన టీనేజర్..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈమధ్య కాలంలో డిజిటల్ స్కామ్‌లు ఎక్కువ అయ్యాయి. ప్రేమ, పెళ్లిళ్ల పేరులతో పాటు డిజిటల్ అరెస్టులు, ఫోన్ కాల్స్, మెసేజీల్లో లింకులు పంపుతూ.. అమాయక ప్రజల నుంచి డబ్బులు కొట్టేసేందుకు చాలానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో ఇరుక్కుని ఎంతో మంది మోసపోగా.. కొందరు కొందరు మాత్రం తెలివిగా తప్పించుకుంటున్నారు. ఇటీవలే ఓ యువకుడు స్కామర్‌కు భయపడుతున్నట్లు నటించి అతడి నుంచే డబ్బులు కొట్టేయగా.. అచ్చంగా ఇలాంటి ఘటనే జరిగింది మరో చోట. ముఖ్యంగా ఓ అమ్మాయి తనను మోసం చేసేందుకు వ్యక్తి ఫోన్ చేసినట్లు గుర్తించి.. అతడితో మాట్లాడుతూ ఓ ఆట ఆడుకుంది. అంకుల్ అంకుల్ అంటూ.. అతడు చెప్పినట్లుగా చేస్తూనే చుక్కలు చూపించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. నేను మీ నాన్న స్నేహితుడిని అని చెబుతూ.. సదరు యువతికి ఓ స్కామర్ ఫోన్ చేశాడు. మీ నాన్న మీ ఖాతాకు 12 వేలు పంపించమన్నారని అందుకే తాను ఫోన్ చేసినట్లు వివరించాడు. అయితే సదరు యువతి కూడా సరే అంకుల్ అని చెప్పగా.. రూ.10 వేలు వేశాను చూసుకో అన్నాడు. అయితే ముందుగా రూ.10 మాత్రమే పంపినట్లు ఫేక్ ట్రాన్సాక్షన్ మెసేజీని ఫోన్ ద్వారా పంపాడు. అయితే తన బ్యాంకు నుంచి కాకుండా వేరే ఫోన్ నెంబర్ నుంచి ఈ మెసేజీ రావడాన్ని యువతి గుర్తించింది. అది స్కామర్ పనే అని తెలుసుకుంది. అలా అని ఫోన్ కట్ చేయకుండా అతడు చెప్పిందంటూ వింటూనే.. చేస్తూ వీడియో రికార్డు చేసింది. ముఖ్యంగా స్కామర్ ముందు 10 రూపాయలు, ఆపై 10 వేల రూపాయలు పంపినట్లు మెసేజీలు పంపించాడు. మరో రెండు వేలు పంపిస్తున్నాని చెప్పి రూ.20 వేలు పంపినట్లుగా సందేశం పంపాడు. అయితే మొత్తం రూ.30 వేల ట్రాన్సాక్షన్ అయిందని.. కానీ మీ నాన్న మీ ఖాతాకు 12 వేలు మాత్రమే వేయాలని చెప్పారని గుర్తు చేశాడు. మిగతా 18 వేల రూపాయలు తనవి తనకు పంపమని కోరాడు. ఇదంతా వింటున్న యువతి ఓకే అంకుల్, ఓకే అంకుల్ అంటూ.. ఆయన ఫార్వాడ్ చేసిన మెసేజీనే కాపీ చేసి అందులో 20 వద్ద 18 నంబర్‌ను మార్చింది. దాన్ని అతడికి పంపింది. అంకుల్ డబ్బులు పంపించాను వచ్చాయా చూస్కోండని తెలిపింది.

అయితే తాను చేసిన మోసమే తనకు జరగ్గా.. స్కామర్ షాక్ అయ్యాడు. తనకంటే తెలివైన అమ్మాయని గుర్తించి వెంటనే ఫోన్ కట్ చేశాడు. ఆపై యువతి కడుపుబ్బా నవ్వుకుని తాను తీసిన వీడియోను సోషల్ మీడియాలో పెట్టింది. దీంతో క్షణాల్లోనే ఇది వైరల్ కాగా.. అమ్మాయి తెలివిని అంతా మెచ్చుకుంటున్నారు. మంచి పని చేశావు.. ఇలా తెలివిగా ఉంటేనే మోసాలు జరగవంటూ కామెంట్లు చేస్తున్నారు. కొందరు నెటిజెన్లు అయితే బ్యూటీ విత్ బ్రెయిన్ ఉన్న గర్ల్ అంటూ తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. ఇటీవలే ఓ యువకుడు కూడా ఇలాగే చేసి స్కామర్ నుంచి రూ.10 వేలు కొట్టాశాడని పలువురు కామెంట్లలో గుర్తు చేశారు.

## కుమార్తె నగ్న వీడియోలు బయటకు.. చేసింది కన్నతల్లే..



**న్యూఢిల్లీ-నవభూమి:** 36 ఏళ్ల వయసు కల్గిన ఓ మహిళ 24 ఏళ్ల యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఆమెకు ఇప్పటికే పెళ్లై భర్త, 14 ఏళ్ల కుమార్తె కూడా ఉండగా చాటుమాటుగా వ్యవహారం నడిపిస్తోంది. అయితే ఇటవీలే కూతురు ఆ విషయం తెలుసుకుంది. దీంతో తన గురించి బయట పెడుతుందేమోనని భయపడ్డ తల్లి.. ఆలోపే కూతురు పరువు తీయాలనుకుంది. అలా చేస్తే కుటుంబ సభ్యుల దృష్టంతా ఆమెపైనే ఉంటుందని భావించింది. అలా కుమార్తె స్నానం చేస్తుండగా, బట్టలు మార్చుకుం టుండగా వీడియోలు తీసి.. వాటిని సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేసింది. ఆపై స్నేహితులు, బంధువులు, గ్రామస్థులకు పంపించింది. ఆపై ఏం జరిగిందో తెలియాలంటే మీరీ కథ చదివేయాల్సిందే. మహారాష్ట్రలోని పుణేకు చెందిన 36 ఏళ్ల మహిళకు ఇప్పటికే పెళ్లి అయింది. భర్తతో పాటు 14 ఏళ్ల వయసు ఉన్న కుమార్తె కూడా ఉంది. అయితే అత్తామామలు, భర్తతో కలిసి జీవిస్తున్న ఆమె కూలీ పనులు చేస్తుండేది. రోజూ పనికి వెళ్లే చోట తనకంటే వయసులో 12 ఏళ్ల చిన్నవాడైన 24 సంవత్సరాల యువకుడు పరిచయం అయ్యాడు. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారి వివాహేతర సంబంధానికి దారి తీసింది. అయితే చాలా రోజులుగా మహిళ ఈ విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడుతూ.. యువకుడితో ఎంజాయ్ చేస్తోంది. చాటుమాటుగానే వ్యవహారం సాగిస్తోంది.

ఇదిలా ఉండగా ఇటీవలే ఇంట్లో ఎవరూ లేని సమయం చూసిన మహిళ.. ఇంటికే తన ప్రియుడిని రప్పించుకుంది. ఇద్దరూ కలిసి గదిలో ఉండగా.. 8వ తరగతి చదువుతున్న కూతురు ఇంటికి చేరింది. తల్లితో పాటు మరో వ్యక్తిని చూడకూడదని స్థితిలో చూసి షాక్ అయింది. మారుమాట్లడకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. కానీ కుమార్తె ఆ విషయాన్ని ఎవరికైనా చెబుతుందేమోనని భయపడ్డ తల్లి దారుణమైన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా తన ఇంట్లో వాళ్లకు తన గురించి తెలియకుముందే కుమార్తెను వారి ముందు చెడుగా చూపించాలనుకుంది. అందుకోసం కుమార్తె స్నానం చేస్తుండగా, బట్టలు మార్చుకుంటుండగా వీడియో తీసింది.

ఆపై ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తన స్నేహితులు, గ్రామస్థులు, బంధువలకు పంపింది. అయితే అనుకోకుండా ఈ వీడియో చూసిన బాలిక మేనత్త వెంటనే ఇంటికి వచ్చి ఆరా తీసింది. అసలేం జరిగిందని బాలికతో పాటు ఆమె తల్లిని ప్రశ్నించింది. బాలిక ఏం జరిగిందో తెలియదని చెప్పగా.. తల్లి మాత్రం నీళ్లు నమలడం ప్రారంభించింది. ఇంకాసేపుంటే తన కథంతా బయట పడుతుందని భావించి తల్లి ఇంటి నుంచి బయటకు వచ్చేసింది. ముఖ్యంగా ప్రియుడికి ఫోన్ చేసి అతడితో పరారైంది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలోనే విచారణ జరిపగా.. బాలిక తల్లే వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు గుర్తించారు.

ఆమె ఫోన్ నుంచే ఇదంతా చేసిందని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులతో పాటు బాలిక కూడా షాకైంది. ఇక అప్పటి నుంచి ఆమె గురించి పోలీసులు గాలిస్తూనే ఉన్నారు. మూడు నెలల క్రితం ఈ ఘటన జరగ్గా.. ఆమె తల్లి ఇంకా తప్పించుకుని తిరుగుతూనే ఉంది. ఇప్పటికే పోలీసులు సోలాపూర్, ధరశివ్, ఛత్రపతి సంభాజీనగర్, అహల్యానగర్ జిల్లాలతో పాటు దౌండ్ లోనూ గాలించారు. అయినా ఫలితం లేకపోయింది. కానీ రెండ్రోజుల క్రితమే ఆమె ఖడక్వాస్లా వద్ద ఉన్నట్లు సమాచారం రాగా.. పోలీసులు అక్కడకు చేరుకుని మహిళ సహా ఆమె ప్రియుడిని అరెస్ట్ చేశారు. వారి ఫోన్లను స్వాధీనం చేసుకుని ల్యాబ్ కు పంపించారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

## రాష్ట్రం మండిపోతుంటే మౌనమేల మమతా.. బెంగాల్ సీఎంపై యూపీ సీఎం ఫైర్



**పశ్చిమబెంగాల్-నవభూమి:** పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జిపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మండిపడ్డారు. వక్ఫ్ సవరణ చట్టానికి నిరసనగా రాష్ట్రంలో హింస చెలరేగుతుంటే.. మమత తనకు ఏమీ పట్టనట్టుగా ఉన్నారని ఆయన విమర్శించారు. వారం రోజులుగా ముర్షిదాబాద్ మంటల్లో మండిపోతుంటే.. సీఎం మౌనంగా ఉన్నారని అన్నారు. లౌకికవాదం పేరుతో రాష్ట్రంలో అల్లర్లను సృష్టించేవారికి ఆమె పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చోద్యం చూస్తున్నారని యూపీ సీఎం ఫైరయ్యారు. ఇలాంటి అరాచకాలను అదుపులో ఉంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంటుందని అన్నారు. నిరసనకారులను ఆమె శాంతిదూతలుగా భావిస్తారని.. కానీ హింసకు అలవాటుపడితే వారు ఆమె మాటలను కూడా లెక్క చేయరని హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పుకునే ప్రతిపక్ష కాంగ్రెస్, సమాజ్‌వాదీ నేతలు బెంగాల్లో ఇంత విధ్వంసం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి బెంగాల్‌కు భద్రతా దళాలను పంపిన కేంద్ర ప్రభుత్వానికి యోగి కృతజ్ఞతలు తెలిపారు.

## దారుణం.. దేశంలో ప్రతి ఐదుగురిలో ఒక్కరికి విటమిన్-డి లోపం..!

**న్యూఢిల్లీ-నవభూమి:** మనం శరీరాలపై సూర్యకాంతి కావాల్సినంత పడకపోతే విటమిన్-డి లోపం తలెత్తుతుంది. అందుకే ఇంటి గదులకు వెంటిలేషన్ సరిగా ఉండేలా చూసుకుంటారు. అయితే భారతదేశం లో సూర్యరశ్మి కి కొదువలేదు. దేశం నలుమూలలా సూర్యకాంతి ప్రసరిస్తుంది. అయినప్పటికీ తెలంగాణ తోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విటమిన్-డిలోపం తీవ్రంగా ఉన్నది. దేశంలోని పలు సంస్థలు తాజాగా వెల్లడించిన నివేదికల్లో ఈ విషయం స్పష్టమైంది. దేశంలోని ప్రతి ఐదుగురిలో ఒకరు విటమిన్-డి లోపంతో బాధపడుతున్నారని నివేదికలు తెలుపుతున్నాయి.

ముఖ్యంగా దేశంలోని చిన్నారులు, యుక్త వయస్కులు, గర్భిణిల్లో ఈ విటమిన్-డి సమస్య తీవ్రంగా ఉన్నదని నివేదికలు చెబుతున్నాయి. పురుషులతో పోల్చి చూస్తే అన్ని వయసుల్లోనూ మహిళలే ఎక్కువగా విటమిన్-డి సమస్యను ఎదుర్కొంటున్నారని, పట్టణాల్లోని మహిళలు ఎక్కువగా ఇళ్లకే పరిమితం కావడం మహిళల్లో సమస్యగా అధికంగా ఉండటానికి కారణమని తాజా నివేదికలు వెల్లడించాయి. ఇటీవల ఇండియన్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిసెర్చ్ .. 'రోడ్ మ్యాప్ టు అడ్రస్ విటమిన్-డి డెఫిషియన్సీ ఇన్ ఇండియా' పేరుతో ఒక నివేదికను రూపొందించి కేంద్ర ఆరోగ్య శాఖకు సమర్పించింది. విటమిన్-డి లోపం అనేది దేశంలో నిశ్శబ్దమైన అంటువ్యాధిలా వ్యాపిస్తోందని ఆ నివేదికలో పరిశోధకులు పేర్కొన్నారు. విటమిన్-డి లోపం కారణంగా 0 నుంచి 10 ఏళ్ల లోపు పిల్లల్లో 46 శాతం మంది రికెట్స్ వ్యాధితో బాధపడుతున్నారని నివేదిక స్పష్టం చేసింది. అదేవిధంగా పెద్దవారిలో 80 నుంచి 90 శాతం మంది ఎముకలు విరగడానికి, దీర్ఘకాలిక అంగవైకల్యానికి దారితీసే ఆస్టియోపోరోసిస్‌తో బాధపడుతున్నారని నివేదిక పేర్కొన్నది.

**కారణం ఏమిటి..?**

సాధారణంగా దేశంలో ఏడాది పొడవునా సూర్యరశ్మి లభిస్తుంది. అయితే పెరుగుతున్న కాలుష్య స్థాయిలు, పట్టణీకరణ, ఆధునిక జీవనశైలి మార్పులు శరీరంపై సూర్యరశ్మి పడే సమయాన్ని తగ్గిస్తున్నాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. సూర్యుడి నుంచి వచ్చే అల్ట్రా వయొలెట్-డి కిరణాలు విటమిన్-డి కి ప్రధాన వనరు. నగరాల్లో అధిక వాయు కాలుష్యం శరీరాలపై యూవీబీ కిరణాలు పడకుండా అడ్డపడుతోంది. తద్వారా విటమిన్-డి సంశ్లేషణను నిరోధిస్తుంది. దాంతో విటమిన్-డి లోపం తలెత్తుతోంది. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఎండలు తీవ్రంగా ఉండటం, ఎముకలు కొరికే చలి ఉక్కిరిబిక్కిరి చేయడం లాంటి కారణాలతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతారు. దాంతో వారిపై సూర్యకాంతి పడే సమయం తగ్గిపోతుంది. ఇది కూడా విటమిన్-డి లోపానికి కారణమవుతుంది. పట్టణీకరణ, వేగంగా జనాభా పెరుగుదల కారణంగా నివాసాలు ఇరుకైపోతున్నాయి. బహుళ అంతస్తుల భవనాల్లో వందల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. దాంతో వెంటిలేషన్ సమస్య తలెత్తి విటమిన్-డి లోపానికి దారితీస్తోంది. ఎక్కువమంది ఇళ్లు, కార్యాలయాల లోపలే గంటల సమయం గడపడం కూడా విటమిన్-డి లోపానికి కారణమవుతోంది.


49 కోట్ల మందిలో..తాజా అధ్యయనాల ప్రకారం దేశంలో ప్రస్తుతం 49 కోట్ల మంది విటమిన్-డి లోపంతో బాధపడుతున్నారు. ఆ 49 కోట్ల మందిలో 30 శాతం పిల్లలు, యుక్త వయస్కులే ఉన్నారు. ఇక పట్టణ మహిళల్లో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. పట్టణాల్లో 80 శాతం మంది మహిళలు విటమిన్-డి లోపంతో ఇబ్బంది పడుతున్నారు. విటమిన్-డి స్థాయిలు 30 ng/ml కంటే తక్కువగా ఉంటే దాన్ని విటమిన్-డి లోపంగా చెప్పవచ్చు. ప్రతిరోజు మనిషి శరీరంలోని 40 శాతంపై 20 నిమిషాలపాటు సూర్యరశ్మి పడితే కావాల్సినంత విటమిన్-డి లభిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.

## అమెరికా మరో సంచలనం.. గ్రీన్‌కార్డుదారులను పెళ్లి చేసుకున్నా పౌరసత్వం కష్టమే!




**వాషింగ్టన్- నవభూమి:** అమెరికన్‌ను లేదా గ్రీన్‌కార్డు పొందిన వ్యక్తిని పెళ్లి చేసుకుని అక్కడే స్థిరపడాలని కోరుకునే వారి కలలపై ట్రంప్ నీళు చల్లారు. వీరి ఆశలు అంత సులువుగా నెరవేరే అవకాశం ఏమాత్రం కనిపించడం లేదు. ముఖ్యంగా ఎప్పుడూ లేని విధంగా ఆంక్షలు విధించి.. వాటిని మరింత కఠినతరం చేశారు. దీంతో అమెరికన్, గ్రీన్ కార్డుదారులను పెళ్లి చేసుకుని యూఎస్ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న దశలోనే.. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా వారికి నిజంగానే పెళ్లి అయింది, పెళ్లి చేసుకోవాలని ఎందుకు అనుకున్నారు, ఎప్పుడు వారి బంధం బలపడింది, భాగస్వామి ఆహారపు అలవాట్లు, వీటికి సంబంధించిన పూర్తి వివరాలు గురించి అధికారులు తమను అడుగుతున్నారని న్యాయవాదులు వెల్లడిస్తున్నారు. అయితే ఇది త్వరలోనే అధికారిక విధానంగా మారే అవకాశం కూడా ఉందని అటార్నీ శర్మ వివరించారు. ఈక్రమంలోనే జీవిత భాగస్వామికి సంబంధించిన ఆహారం, నిద్ర అలవాట్లతో పాటు అలర్జీలు, ఇష్టాఇష్టాల గురించి పూర్తిగా తెలిసి ఉండాలన్నారు. అలాగే పెళ్లయిన జంట ఎక్కడ, ఎప్పుడు కలుసుకున్నారు, కలిసి ఎందుకు జీవించాలనుకుంటున్నారు, వారి మధ్య అనుబంధం ఎలా ఉంది వంటి అన్ని విషయాల గురించి ఇంటర్వ్యూలో ప్రశ్నించబోతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా వీరిద్దరి మధ్య బ్యాంకు లావాదేవీలు, జాయింట్ ఖాతాలను సైతం పరిశీలిస్తారని చెప్పారు. అయితే ఈ ఇంటర్వ్యూలకు యూఎస్ పౌరసత్వం ఉన్న వారిని అనుమతించనందున.. ధ్రువీకరణ పత్రాలే వారి వివాహ బంధాన్ని రుజువు చేస్తుందన్నారు. అంతేకాకుండా వీరిద్దరి మధ్య ఫోన్ కాల్స్, చాటింగ్, ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇద్దరి పెళ్లిలో కుటుంబ సభ్యుల ప్రమేయం, వీరిద్దరూ కలిసి తిరిగిన ప్రదేశాలు, పర్యటనలకు సంబంధించిన విషయాలను సైతం ఇమ్మిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తున్నట్లు అటార్నీ శర్మ స్పష్టం చేశారు. ఇవన్నీ నిజమని, వారిద్దరూ భార్యాభర్తలే అని తేలితేనే వారికి పౌరసత్వం ఇవ్వనున్నారని వెల్లడించారు. ఒకవేళ వారి వివాహం బోగస్ అని తెలిస్తే.. పెళ్లి చేసుకున్న వారిని అక్కడే వదిలేసి తిరిగి వారి దేశాలకు వెళ్లిపోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## పదవీవిరమణ పొందాక విదేశాల్లో పీహెచ్‌డీ.. 91 ఏళ్ల వయసులోనూ చదవుకుంటున్న ఈ తెలుగాయన కథ తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా ఎవరైనా సరే ఉద్యోగం వచ్చే వరకే చదువుతుంటారు. ఆ తర్వాత కూడా చదువుతున్నారంటే వారికి నచ్చిన ఉద్యోగం వేరేది అయి ఉండడమో, తాను చేస్తున్న ఉద్యోగంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశం మాత్రమే ఉంటుంది. అవేవీ లేకపోతే ఎవరూ మళ్లీ కాలేజీకి వెళ్లి చదవనే చదవరు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ మనం ఇప్పుడు చూడబోయే ఓ వ్యక్తి మాత్రం ముందు ఉద్యోగం చేసి, బాగా డబ్బులు సంపాదించి.. పిల్లలను కూడా సెటిల్ చేశాక చదువుకుంటున్నాడు. అవునండీ నిజం. పదవీ విరమణ పొందాక చదువుల బాట పట్టాడు. 91 ఏళ్ల వయసులో తాజాగా పీహెచ్‌డీ పట్టా పొందాడు. ఆయన ఎవరు, ఆ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 91 ఏళ్ల నూకల సత్యనారాయణ 1954లో డిగ్రీ పూర్తి చేశారు. అయితే అప్పుడు ఆయన చదివింది చాలా ఎక్కువ కాగా.. చమురు శుద్ధి రంగంలో మంచి ఉద్యం లభించింది. కేవలం మన దేశంలోనే కాకుండా ఈయన అనేక విదేశాల్లో ఉద్యోగ నిమిత్తం తిరిగారు. ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, బహ్రెయిన్, కువైట్, ఒమన్ దేశాల్లోని టాప్ కంపెనీల్లో.. ఆపరేషన్స్ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వంటి హోదాల్లో పని చేశారు. డబ్బులు కూడా బాగానే సంపాదించి భార్యా, పిల్లలను పువ్వుల్లో పెట్టి చూసుకున్నారు. అయితే 68 ఏళ్ల వయసులో ఈయన పదవీ విరమణ పొందారు. భార్యా, పిల్లల్ని సెటిల్ చేశారు. అప్పుడే ఆయనకు చదువుపై మక్కువ పుట్టింది.

ముఖ్యంగా తాను డిగ్రీ మాత్రమే చేయగా.. పీహెచ్‌డీ చేయాలని నిర్ణయిచుకున్నారు. ఈక్రమంలోనే "మానవ విలువలు-సంబంధాలు" అనే అంశంపై తత్వశాస్త్రంలో సూర్యనారాయణ పరిశోధనలు కొనసాగించారు. 77 ఏళ్ల వయసులో దీనిపై పరిశోధన ప్రారంభించగా.. 2015లో 81 ఏళ్ల వయసులో ముగిసింది. దీంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం పీహెచ్‌డీని ప్రదానం చేసింది. ఇక్కడ పీహెచ్‌డీ కొనసాగిస్తుండగా.. 2013లో వియత్నాం యూనివర్సిటీని కూడా సంప్రదించారు. "నిర్ణయవాదం-స్వేచ్ఛా సంకల్పం-తాత్విక సమీక్ష"పై అక్కడ పీహెచ్‌డీ చేశారు.

ముఖ్యంగా నమ్మకాలు, విభిన్న అభిప్రాయాలు, నైతిక బాధ్యతల భావనలపై తత్వవేత్తల మధ్య వాదప్రతివాదాలను బాగా పరిశీలించారు. వేదాంత దృక్పథాలు, వివిధ మత విశ్వాసాలు ఈ వాదాన్ని ఎలా పరిష్కరించాయో పరిశోధించారు. ఇలా 91 ఏళ్ల వయసులో సూర్యనారాయణ పీహెచ్‌డీ పూర్తి చేయగా... తాజాగా వియత్నం యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ లిటరేచర్ అన్ ఫిలాసఫీ పట్టాను అందజేసింది. ఇక ఈ విషయం తెలుసుకున్న ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. చదువు, జ్ఞానానికి వయసుతో ఏమాత్రం పని లేదని చెప్పుకొస్తున్నారు. నిజంగా ఈ వయసులో రెండు పీహెచ్‌డీలు పొందడం చాలా గ్రేట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ బుధవారం 16 । ఏప్రిల్ । 2025



## హైదరాబాద్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు..

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్నట్టు తెలుస్తుండగా, త్వరలో మూడో షెడ్యూల్ జరుపుకోనుంది. అందుకే మహేష్ బాబు తన వెకేషన్ పూర్తి చేసుకొని హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. రెడ్ కలర్ జాకెట్, లోపల బ్లూ టీ షర్ట్, బ్రౌన్ ప్యాంట్ లో మహేష్ బాబు విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వడంతో కెమెరాలు అన్ని ఆయన చుట్టే తిరిగాయి. ప్రతి ఒక్కరు మహేష్ బాబుని తమ కెమెరాలలో బంధించేందుకు పోటీ పడ్డారు. మహేష్ బాబు లేటెస్ట్ లుక్స్ అదిరిపోయాయని నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

ఇక రాజమౌళి కూడా ఇటీవల జపాన్ వెళ్లారు. ఆర్ఆర్ఆర్ మూవీ డాక్యుమెంటరీ వెర్షన్ జపాన్ లో విడుదల అయిన సందర్భంగా ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్నాడు. ఆయన కూడా హైదరాబాద్‌కి వచ్చినట్టు తెలుస్తుంది. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మూడో షెడ్యూల్‌ని వీలైనంత త్వరగా మొదలు పెట్టనున్నారు. అంతేకాకుండా త్వరలోనే మహేష్ బాబు, రాజమౌళి, పృథ్వీ రాజ్, ప్రియాంక చోప్రా కలిసి ఒక ప్రెస్ మీట్ ని ఏర్పాటు చేయబోతున్నారట. ఈ ప్రెస్ మీట్ లో ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ అన్ని ఇవ్వనున్నట్టు సమాచారం. సినిమా స్టోరీ లైన్ ఏంటనేది కూడా ఆ రోజు రివీల్ చేయబోతున్నట్టు తెలుస్తుంది.



## చిరంజీవి విశ్వంభర ఫస్ట్ సింగిల్‌కు సూపర్ క్రేజ్..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర . బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రమ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది.

ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

## ఆ సూపర్ పవర్ కావాలంటున్న తమన్నా

హీరోయిన్ తమన్నా నటిస్తున్న తాజా చిత్రం ఓదెల2. అశోక్ తేజ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు సంపత్ నంది కథ అందించారు. ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ రీసెంట్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ చీఫ్ గెస్టుగా హాజరై, సినిమా సూపర్ హిట్ అవాలని కోరుతూ చిత్ర యూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ ఈవెంట్ లో తమన్నా మాట్లాడుతూ ఇప్పటివరకు తాను ఎన్నో సినిమాలు చేశానని, ఎన్నో నిర్మాణ సంస్థలతో కలిసి పని చేశానని, ఎంతోమందితో వర్క్ చేసినప్పటికీ కొందరితోనే స్పెషల్ బాండింగ్ ఏర్పడుతుందని తెలిపింది. అలాంటి స్పెషల్ బాండింగ్ తనకు సంపత్ నందితో ఏర్పడిందని, ఆయనతో ఇప్పటికి నాలుగు సినిమాలు చేశానని, సంపత్ నందికి ఎప్పటికీ రుణపడి ఉంటానని తమన్నా పేర్కొంది. ఈ సినిమా తమ కోసం కాకపోయినా సంపత్ నంది, మధు కోసమైనా తప్పక హిట్ అవాలని ఆశిస్తున్నట్టు చెప్పిన తమన్నా ఈ ఈవెంట్ లో తనకు సూపర్ పవర్ వస్తే ఏం చేయాలనుకుంటుందో కూడా వెల్లడించింది. సినిమాలో లాగానే తనకు నిజంగా సూపర్ పవర్ వస్తే ఎంత కావాలంటే అంత తింటూ, బరువు పెరగకుండా ఉండే సూపర్ పవర్ కావాలని కోరుకుంటానని, మీక్కూడా ఈ సూపర్ పవర్ కావాలా అని యాంకర్ సుమని అడిగితే నాక్కూడా కావాలని సుమ చెప్పింది. దానికి తమన్నా మనందరికీ ఆ సూపర్ పవర్ కావాలని చెప్తూ సరదాగా ఆ సంభాషణను ముగించింది. ఇక ఓదెల2 విషయానికొస్తే ఈ సినిమాలో తమన్నా శివ శక్తిగా కనిపించనుండగా, వశిష్ట, హెబ్బా పటేల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం తమన్నా ఎంతో కష్టపడిందని, అఘోరీ పాత్రలో నటించినంత కాలం తన కాళ్లకు చెప్పులు కూడా వేసుకోలేదని చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఓదెల2 పై తమన్నా ఎన్నో ఆశలు పెట్టుకుంది.




## 'పెళ్లాం చెబితే వినాలి' ముచ్చట్లు.. శ్రీకాంత్‌కి డబ్బింగ్ చెప్పింది ఎవరో తెలుసా?

1992, మే 15న విడుదలైన 'పెళ్లాం చెబితే వినాలి' సినిమా ప్రేక్షకులతో జేజేలు కొట్టించుకుని బంపర్‌హిట్‌గా నిలిచింది. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాని జయభేరి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మురళీమోహన్ నిర్మించారు. అంతేకాకుండా ఈ సినిమాలో ఆయన ఓ ప్రత్యేక పాత్రలో నటించారు. ఇందులో పిసినారి పాత్రకు ముందుకు కోట శ్రీనివాసరావును అనుకోగా.. చివరికి కాస్ట్యూమ్ కృష్ణని తీసుకున్నారు. హరీశ్, మీనా జంటగా నటించారు.


తెలుగు ప్రేక్షకులకు కుటుంబ హాస్య కథా చిత్రాలంటే మక్కువ ఎక్కువే. అందుకే ఆ జోనర్‌లో ఏ సినిమా వచ్చి హిట్ చేస్తుంటారు. అలా 1992, మే 15న విడుదలైన 'పెళ్లాం చెబితే వినాలి' సినిమా ప్రేక్షకులతో జేజేలు కొట్టించుకుని బంపర్‌హిట్‌గా నిలిచింది. శ్రీ జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై విజయలక్ష్మి, పద్మజ వాణి లు నిర్మించిన ఈ సినిమాకు కోడి రామకృష్ణ దర్శకత్వం వహించారు. హరీశ్, మీనా, మురళీమోహన్, కాస్ట్యూమ్ కృష్ణ తదిరులు కీలక పాత్రల్లో నటించారు. తెలుగు సినిమాల విశేషాలను సోషల్‌మీడియా వేదికగా పంచుకుంటోన్న దర్శకుడు, నటుడు అయిన దేశీప్రసాద్.. తాజాగా ఈ సినిమా ముచ్చట్లను తన ఫేస్‌బుక్ పేజీలో షేర్ చేసుకున్నారు.అప్పటి ముచ్చట్లు ఆయన మాటల్లోనే… 'ఓ పక్కన సరదాసరదాగా షూటింగ్ జరుగుతుంటే ప్రొడక్షన్ బాయ్స్ ఎవరో అప్పుడే తెచ్చిచ్చిన వేడివేడి తాపేశ్వరం కాజాలని పెద్దపెద్ద ట్రేల్లో పెట్టుకుని అందరికీ తెచ్చిస్తుంటే ఆహా ఓహో అనుకుంటూ జ్యూస్ జుర్రుకుంటూ చొక్కాలు పాడుచేసుకుంటూ లాగించేస్తున్నాం. ఓ పక్కన కూర్చునివున్న హీరోయిన్ మీనా మాత్రం కాజాలవైపు చూస్తూ పక్కనున్న వాళ్ళమ్మగారి అనుమతికోసం చూస్తుంటే ఆమె వద్దన్నట్టుగా కళ్ళతో సైగ చేసి కొద్దిసేపటితర్వాత చిన్నగా నవ్వుతూ తీసుకోమన్నట్లు తలూపారు. ఒకేఒక్క కాజాతో సరిపెట్టుకున్నారు మీనా. హీరో హీరోయిన్ల మీద అసూయపడుతుంటారు గానీ పాపం వాళ్ళు చెయ్యాల్సిన త్యాగాలు అన్నీఇన్నీ కాదు. ఉదయాన్నే 4 గంటలకు నిద్రలేవటాలూ, వర్కౌట్స్ ,కడుపుకట్టుకోవటాలూ ..... చాలావుంటాయి. మురళీమోహన్‌గారి జయభేరి సంస్థ నిర్మించిన "పెళ్ళాం చెబితే వినాలి" సినిమా షూటింగ్ రామచంద్రాపురం కోటలో జరిగినప్పటి సరదాలవి. స్క్రిప్ట్ నచ్చింది చేస్తున్నా.. తప్పేముంది.. ట్రోలింగ్‌పై విజయ్ సేతుపతి రియాక్షన్ఆకోటలోనే "శంకరాభరణం, ఊరికిమొనగాడు" వంటి ఎన్నెన్నో సినిమాలు షూటింగ్‌లు జరుపుకొన్నాయి.

తమిళంలోవచ్చిన "పొండాట్టి సొన్నా కేట్టుక్కణుం" అనే సినిమా దానికి మాతృక అయినా ఎన్నో అందమైన మార్పుచేర్పులు చేశారు కోడిరామకృష్ణగారు. మాతృకలో మురళీమోహన్ గారి పాత్రే లేదసలు. ఆయన సినిమాలో ఉండాల్సిందే అని "మనఊరిపాండవులు" సినిమాలో కృష్ణంరాజుగారి పాత్ర ప్రేరణతో కొత్తపాత్ర క్రియేట్ చేశారు గురువుగారు. ప్రధాన పాత్ర అయిన "పిసినారి" కి ముందుగా అనుకొని సంప్రదించింది "కోటశ్రీనివాసరావు" గారిని. తరువాతి చర్చలలో ఓ పాయింట్ రైజ్ అయ్యింది. అంతకుముందెప్పుడో వచ్చిన"అహ నా పెళ్ళంట" సినిమాలో కోట గారు వేసిన పిసినారి పాత్రకు గొప్ప పేరు వొచ్చేసింది. ప్రేక్షకులు ఆ పాత్రతో పోల్చి చూసే ప్రమాదం ఉంటుందనే ఆలోచన అందరికీ రావటంవల్ల కోట గారి స్థానంలోకి కాస్ట్యూం కృష్ణ గారొచ్చేశారు.అప్పటికి సపోర్టింగ్ రోల్స్ వేస్తున్న శ్రీకాంత్ పాత్రకి ముందు అనుకున్నది రాజా రవీం ద్రగారిని. కానీ ఆయన అప్పటికి డైరెక్షన్ డిపార్ట్ మెంట్ వాళ్ళెవ్వరికీ పరిచయం లేకపోవటం వల్ల,అందరితో ఫ్రెండ్లీగావుండే శ్రీకాంత్ స్వభావం వల్ల శ్రీకాంత్‌కే డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ ఓట్లు ఎక్కువపడ్డాయి.శ్రీకాంత్ పాత్రకి "కుంచె రఘు " డబ్బింగ్ చెప్పాడు. కోవై సరళగారితో పట్టుపట్టిమరీ తెలుగులో మొదటిసారి డబ్బింగ్ చెప్పించాము. సెట్ అంతా ఎప్పుడూ నిండుగా నటీనటులతో కళకళలాడుతూ ఉండేది. అసలు హాస్య ప్రధాన చిత్రాల నిర్మాణంలోనే ఓ ప్రత్యేకత ఉంటుంది. షూటింగ్ చేస్తున్నప్పుడు,ఎడిటింగ్ చేస్తున్న ప్పుడు, డబ్బింగ్, రీరికార్డింగ్, మిక్సింగ్‌ల్లోనూ పనిచేసేవారందరూ నవ్వుతూనే పనిచేస్తారు. మురళీమోహన్‌బ్రదర్" కిషోర్" ప్లానింగ్, నిర్వహణ అద్భుతం. "జయభేరి" సంస్థ అంటే పారితోషికాలు పక్కా గ్యారెంటీ అని పేరుండేది.



## మెగా కపుల్ న్యూ ఇయర్ విషెస్

మెగా కోడలు, రామ్ చరణ్ భార్య, అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్మన్ ఉపాసన కామినేని సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎప్పటికప్పుడు అప్డేట్స్, తన వ్యక్తిగత అభిప్రాయాలను షేర్ చేస్తూ ఉండే ఉపాసన తాజాగా తన ఇన్‌స్టాలో చేసిన ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. దానికి కారణం ఉపాసన షేర్ చేసిన ఫోటోలో రామ్ చరణ్ కూడా ఉండటం. ఈ ఫోటోలో మెగా కపుల్ రామ్ చరణ్, ఉపాసన ఎంతో అందంగా కనిపిస్తున్నారు. రామ్ చరణ్ ఈ ఫోటోలో లేత గోధుమరంగు సూట్ లో ఎంతో హ్యాండ్‌సమ్ కనిపిస్తుండగా, ఉపాసన బ్లూ కలర్ ఎథ్నిక్ వేర్ లో మరింత అందంగా కనిపించింది.సోమవారం రాత్రి ఉపాసన తన ఇన్‌స్టాలో ఈ ఫోటోను షేర్ చేస్తూ ఈ పండుగ రోజు మీకు ఆనందం, శ్రేయస్సు, కొత్త ప్రారంభాలను తీసుకురావాలని మేం కోరుకుంటున్నాం. మరాఠీ, తమిళ్, అలాగే బెంగాల్ తదితర రాష్ట్రాల్లోని ప్రజలకు కొత్త ఏడాది మరియు సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ రాసుకొచ్చింది. ఉపాసన చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ పోస్ట్ చూసిన మెగా ఫ్యాన్స్ చరణ్ ఓ వైపు సినిమాలు చేస్తూ షూటింగుల్లో బిజీగా ఉంటూనే ఫ్యామిలీతో కలిసి మంచి టైమ్ ను స్పెండ్ చేస్తున్నాడని అతన్ని అభినందిస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్ గా రిలీజైన పెద్ది సినిమా ఫస్ట్ షాట్ కు ఆడియన్స్ అందరి నుంచి విశేష స్పందన వచ్చింది. పెద్ది సినిమా వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## వామికా గబ్బీ యమ బిజీ



వామికా గబ్బీ ఐదు భాషల్లో నటిస్తూ చక్కని పేరు తెచ్చుకుంది హిందీ,పంజాబీ,తమిళ్, తెలుగు,మలయాళం చిత్రాల్లో ఇప్పటికీ నటిస్తోంది. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇస్తూ, అదరగొట్టే పోజులతో యూత్‌కు చేరువవుతోంది. చైల్డ్ ఆర్టిస్టుగా జబ్ వియ్ మెట్ రంగ ప్రవేశం చేసిన,ఈ భామ ఇష్క్ బ్రాండ్,నిక్క జైల్‌దార్, గ్రహన్‌తో పాటు వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. జూబ్లీ,చార్లీ చోప్రా, ది మిస్టరీ ఆఫ్ సోలాంగ్ వ్యాలీ వెబ్ సిరీస్‌లో నటించి ఆకట్టుకుంది పంజాబీ కుటుంబంలో సెప్టెంబర్ 29 1993లో పుట్టింది. తండ్రి కవి రచయిత గోవర్దన్. ఆయన కలంపేరు గబ్బీ. అదే కూతురికి పెట్టాడు. ఆమె తల్లిపేరు రాజకుమారి. ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. చిన్నప్పటి నుంచే నటన పట్ల ఆసక్తి ఉన్న వామిక బాలనటిగా పరిచయమైంది. జబ్ ఉయ్ మెట్ సినిమాలో చిన్న పాత్రతో అడుగు పెట్టిన వామిక ఇక వెనుదిరిగి చూసుకోలేదు. ఇప్పటి వరకు ఏడు అవార్డులు అందుకుంది వామికా గబ్బీ.కానీ యో యో హనీ సింగ్, నామినేషన్ దక్కింది. ఆ తర్వాత ఆమె ఇష్క్ బ్రాందీ (2014), నిక్కా జైల్దార్ 2 (2017), పరహునా (2018), దిల్ దియాన్ గల్లాన్ (2019), నిక్కా జైల్దార్ 3 (2019) వంటి అనేక పంజాబీ చిత్రాలలో నటించింది.

## మామ పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. అక్కడ ఆస్పత్రిలో చికిత్స అనంతరం నెమ్మదిగా కోలుకుంటున్నాడు. హుటాహుటీన పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి– సురేఖ దంపతులు సింగపూర్ చేరుకుని మార్క్ ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. అతడి దగ్గర ఉండి సపర్యలు చేసారు. అటుపై మార్క్ శంకర్– అన్నా లెజినోవా సహా పవన్ కళ్యాణ్, చిరు కుటుంబం కూడా తిరిగి హైదరాబాద్ కి చేరుకున్నారు. తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ .. తన మామ కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ఆయనను ఇంటికి వెళ్లి కలిశారని తెలుస్తోంది. హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసంలో కుటుంబ సభ్యులను అల్లు అర్జున్ – స్నేహ రెడ్డి దంపతులు కలిసారు. వారి కుటుంబాన్ని నేరుగా కలిసి పరామర్శించారు. గంట పైగానే అక్కడ గడిపారని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ – అల్లు అర్జున్ మధ్య గ్యాప్ పెరిగిందనే వార్తల నడుమ ఇది ప్రత్యేక వార్త. గతంలో సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్టు అయినప్పుడు మేన మామ పవన్ కళ్యాణ్ వెంటనే ఫోన్ లో అల్లుని పరామర్శించారని కథనాలొచ్చాయి. ఇప్పుడు అల్లు అర్జున్ నేరుగా మావయ్య పవన్ కళ్యాణ్ ని కలిసి కుమారుడు ఆరోగ్యం గురించి పరామర్శించారు. అయితే వీరి భేటీకి సంబంధించిన ఫోటోలు కానీ, వీడియోలు కానీ ఇంతవరకూ బయటకు రాలేదు.



## మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ నాకెందుకు ఇచ్చారు..? నూర్ అహ్మద్ అద్భుతంగా బౌలింగ్ చేశాడన్న సీఎస్‌కే కెప్టెన్



**న్యూఢిల్లీ–నవభూమి:** లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని అద్భుతంగా బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నాడు. 11 బంతుల్లో 27 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపించాడు. ఆరో వికెట్‌కు శివం దూబేతో కలిసి 50 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశాడు. మ్యాచ్‌తర్వాత ధోనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కి ఎంపికయ్యాడు. తనకు అవార్డును ప్రకటించడంపై 'తల' షాక్ అయ్యాడు. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో ధోని 236.36 స్ట్రయిక్‌రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ సహాయంతో 27 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రకటించిన సమయంలో ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. తనను అవార్డుకు ఎందుకు ఎంపిక చేశారని ప్రశ్నించాడు. చెన్నై జట్టుకు చెందిన స్పిన్నర్ నూర్ అహ్మద్‌ని ఈ సందర్భంగా ధోని ప్రశంసించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు నూర్ అర్హుడని తెలిపారు. మ్యాచ్ ముగిసిన తర్వాత.. ధోనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎందుకు ఇస్తున్నారో తెలియదని.. ఆశ్చర్యంగా ఉందని తెలిపాడు. నూర్ చాలా బాగా బౌలింగ్ చేశాడని తాను అనుకుంటున్నానని చెప్పాడు. కొత్త బంతితోనూ చాలా బాగా బౌలింగ్ చేశారని పేర్కొన్నాడు. నిజానికి యువ ఆఫ్ఘన్‌స్పిన్నర్ నాలుగు ఓవర్లు వేసి కేవలం 13 పరుగులు ఇచ్చాడు. వికెట్లు మాత్రం దక్కలేదు. 3.25 ఎకానమీతో బౌలింగ్ చేశాడు. 2019 తర్వాత తొలిసారిగా ధోని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. 2206 రోజుల తర్వాత ఐపీఎల్‌లో సోమవారం మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్‌ని గెలుచుకున్నాడు. ఐపీఎల్‌లో 18వ సారి ధోని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నాడు. చివరిగా 2019లో రాజస్థాన్‌తో మ్యాచ్‌లో అవార్డును అందుకున్నాడు. ఆ మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు.

## వినోద్ కాంబ్లికి ప్రతి నెలా 30 వేలు.. సాయం చేసిన సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ–నవభూమి:** టీమిండియా మాజీ బ్యాటర్ వినోద్ కాంబ్లీ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ మధ్యనే అతను ముంబైలోని ఆకృతి ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వినోద్ కాంబ్లీ ఇండియా తరపున 104 వన్డేలు, 17 టెస్టులు ఆడాడు. ఇటీవల తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అతన్ని ఆదుకునేందుకు కొందరు క్రికెటర్లు ముందుకు వచ్చారు. ఆస్పత్రిలో చేరిన సమయంలో క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అతని బిల్లులు కట్టాడు. అతని ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన సునీల్ గవాస్కర్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.మూత్రకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వినోద్ కాంబ్లీకి ఆర్థిక సాయం చేసేందుకు గవాస్కర్‌కు చెందిన సంస్థ నిర్ణయించింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో కాంబ్లీని హెల్ప్ చేసేందుకు గవాస్కర్ ప్రామిస్ చేశాడు. దాని ప్రకారం గవాస్కర్‌కు చెందిన చాంప్స్ ఫౌండేషన్ .. కాంబ్లీకి ప్రతి నెల 30 వేలు ఇవ్వనున్నది. దీనికి తోడు ప్రతి ఏడాది 30వేలు వైద్య చికిత్స కోసం వెచ్చించనున్నారు. ఇటీవల వాంఖడే స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రంలో కాంబ్లీని గవాస్కర్ కలిసిన విషయం తెలిసిందే.

## శ్రేయాస్ అయ్యర్‌కు.. ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు



**ముంబై–నవభూమి:** మార్చి 2025 ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును ఇండియన్ స్టయిలిష్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్(గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్ర నుంచి పోటీ వచ్చినా.. ఆ రేసులో అయ్యర్ టాప్‌లో నిలిచాడు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియన్ బ్యాటర్ అత్యధికంగా 243 రన్స్ స్కోర్ చేశాడు. భారత జట్టు గెలుపుతో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే వరుసగా ఇద్దరు ఇండియన్లకు ఈ అవార్డు దక్కింది. ఫిబ్రవరి నెలలో శుభమన్ గిల్ .. ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు వశం చేసుకున్నాడు.మిడల్ ఆర్డర్‌లో అయ్యర్ ఇటీవల కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అద్భుతమైన స్ట్రోక్ ప్లే ప్రదర్శించాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. జట్టు ట్రోఫీ గెలవడంతో కీలకంగా వ్యవహించాడు. మార్చి నెలకు ఐసీసీ అవార్డు దక్కడం సంతోషంగా ఉందని అయ్యర్ తెలిపాడు. ఈ గౌరవం తనకు ఎంతో ప్రత్యేకమైందన్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన నెలలోనే ఆ అవార్డు రావడంతో నిజంగా ఆ జ్ఞాపకాలను మరిచిపోలేమన్నారు.

మార్చిలో ఆడిన మూడు వన్డేల్లో అతను 57 సగటుతో 172 రన్స్ చేశాడు. గ్రూపు ఏ మ్యాచ్‌లో కివీస్‌పై 79 రన్స్, ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 45 రన్స్, ఇక ఫైనల్లో 48 రన్స్ చేశాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**